
‘స్వచ్ఛమైన రక్షిత జలాలను అందిస్తేనే గోండు, చెంచు, ఆదివాసీ గిరిజనులు ఆరోగ్యంగా ఉంటారు.’

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+4+16 వెల: ₹ 5.00

సంపుటి: 10 సంచిక: 133

గురువారం 3-8-2017



ఈఎంఐ ఈజీ!

రెపో రేటు పావు శాతం తగ్గించిన ఆర్బీఐ. బ్యాంకు రుణాలపై తగ్గనున్న వడ్డీ -12లో



రెండేళ్ల గరిష్టానికి రూపాయి

డాలర్‌తో పోలిస్తే 63.70 వద్ద ముగింపు. ఒకే రోజున 37 పైసలు అప్ -13లో

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

మాది వజ్ర సంకల్పం

ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ముందుకెళ్తాం: కేసీఆర్

- కాంగ్రెస్‌ది శిఖండి పాత్ర.. విలన్ నంబర్ వన్
- అభివృద్ధిని అడ్డుకునేందుకే కేసులేస్తున్నారు
- ప్రతి పథకానికీ.. కార్యక్రమానికీ కేసులా?
- ఇప్పటికే 196 కేసులు.. కేసులేస్తే ఓట్లు పడతాయా? వీళ్లు అసలు తెలంగాణ బిడ్డలేనా?
- లక్షలాది మంది ఉసురు పోసుకుంటున్నారు..
- ఇంతకాలం సీఎం హోదాలో గంభీరంగా ఉన్నా
- ఇక ఊరుకునేది లేదు.. కాంగ్రెస్ వైఖరిని ఎండగడతా
- మళ్లీ పాత కేసీఆర్‌ను చూస్తారని వ్యాఖ్య



సాక్షి, హైదరాబాద్

అధికారంలోకి వచ్చాక టీఆర్ఎస్ చేపట్టిన ప్రజాసంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి తమకు పుట్టగతులుండవనే భయంతో కాంగ్రెస్ కేసుల పురాణం మొదలు పెట్టిందని ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్‌రావు మండిపడ్డారు. తెలంగాణ ప్రజల పాలిట కాంగ్రెస్ పిశాచిలా, భూతంలా తయారైందని నిప్పులు చెరిగారు. కొత్త రాష్ట్రాన్ని గొంతు నులిమేసేందుకు విషపూరిత వైఖరిని అవలంబిస్తోందని, తెలంగాణకు అప్పుడూ ఇప్పుడూ విలన్ నంబర్ వన్ కాంగ్రెస్సేనని దుయ్యబట్టారు. కేసుల రూపంలో రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు ఆ పార్టీ శిఖండి పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేయాలని ఎన్ని ప్రయత్నాలు చేసినా తెలంగాణను అభ్యుదయ రాష్ట్రంగా మార్చే దృష్టి నుంచి తమను మరల్చలేరని.. ఉక్కు, వజ్ర సంకల్పంతో తమ ప్రభుత్వం ముందుకెళ్తుందని స్పష్టంచేశారు. ఎన్ని కేసులు పెట్టినా సమర్థంగా ఎదుర్కొంటామని స్పష్టంచేశారు. బుధవారం ప్రగతిభవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోవడం వల్లే కాంగ్రెస్ నేతలు ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్నీ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇప్పటివరకు ప్రాజెక్టులతోపాటు వివిధ కార్యక్రమాలపై 196 కేసులు వేశారని చెప్పారు. ఒక జాతీయ పార్టీ ఇంత దివాలాకోరు రాజకీయం చేయటమేంటని ప్రశ్నించారు. ‘సాగునీరు, తాగునీరు, కరెంటు, అర్ధాకలితో అలమటించే కాంట్రాక్టు కార్మికుల పొట్ట నింపే కార్యక్రమాలను సైతం చిల్లర మల్లర రాజకీయాలకు వాడుకుంటారా? పనికిమాలిన రాజకీయ లబ్ధికి వాడుకుంటారా? ఇంత నీచాతినీచంగా దిగజారిందా మీ పార్టీ..’ అని ప్రశ్నించారు. ఉద్యోగాల నోటిఫికేషన్లు, ఫలితాలు, సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాలు.. వేటినీ వదలకుండా ప్రభుత్వం ఆర్డర్ ఇచ్చిందంటే.. తెల్లారే పిల్ వేయాలనే దుర్మార్గ సంస్కృతిని అనుసరిస్తోందన్నారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సైతం వ్యతిరేకిస్తూ పిల్ వేసి వారి ఉసురుపోసుకునే రాజకీయం చేసిందని మండిపడ్డారు. ఇంతకాలం సీఎం హోదాలో ఉన్నందున గంభీరంగా వ్యవహరించానని, ఇకపై ఊరుకునేది లేదని.. త్వరలోనే రాష్ట్రమంతటా తిరిగి కాంగ్రెస్ వైఖరేమిటో ప్రజల మధ్యలో చౌరస్తాలో ఎండగడతానని, మళ్లీ పాత కేసీఆర్‌ను చూస్తారని అన్నారు. ప్రజలే వారికి సరైన సమాధానం చెప్పాలని పేర్కొన్నారు. సీఎం ఏమన్నారో ఆయన మాటల్లోనే..

రెగ్యులరైజేషన్ కాదు.. అబ్జార్‌ప్షన్

వాస్తవానికి మేం కాంట్రాక్టు విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయలేదు. సంస్థలో విలీనం చేసుకున్నం. రాత్రనక, పగలనక కష్టపడే

మిగతా 2వ పేజీలో ▶

ప్రాజెక్టులతో నీళ్లిస్తమంటే..

జూన్‌కల్లా కాళేశ్వరం నుంచి నీళ్లిస్తమంటే కాంగ్రెసోళ్ల గుండెలు అవిసిపోతున్నాయి. కాళ్ల కింద భూమి కదులుతోంది. అందుకే 119 కేసులు వేసింఁడ్రు. మీ మొహానికి ఎప్పుడైనా ఎకరానికి రూ.6లక్షలు, 9లక్షలు, 12లక్షలు పరిహారం ఇచ్చిండ్రా. నిర్వాసితుల ఇళ్లకు రూ.5.04లక్షలు ఇచ్చిండ్రా. ఏదో 75 వేలు ఇచ్చి, ఇందిరా ఆవాస్ యోజన కింద ఇల్లు ఇచ్చి చేతులు దులుపుకునేటోళ్లు.

ఎన్నికలకు టైముంది..

అంత అసహనం ఎందుకు? చౌక్కా చించుకోవడం ఎందుకు? చాలా టైం ఉంది కదా? ఎప్పుడో 2019 ఏప్రిల్‌లో ఎన్నికలు? అంత మిడిసిపాటు, అంత కథ ఎందుకు? మేం తప్పు చేస్తే ప్రజలు మమ్మల్ని శిక్షిస్తారు. సిగ్గులేకుండ అన్ని పార్టీలను, సమైక్య వాద పార్టీలను కూడా కలుపుకుని అచ్చంపేటలో మహాకూటమి పెట్టిండ్రు.. ఏమయింది. 20కి 20 కౌన్సిలర్లు టీఆర్ఎస్సే గెలిచింది. సిద్ధాంతాల్లేవు, సిగ్గుల్లేవు. పాలేరులో కూడా అట్టనే చేసిండ్రు.

మంచి చేయాలనుకున్నాం

ఇప్పుడు రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ఎంత పెరిగినా కరెంటోళ్లు కష్టపడి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నరు. అందుకే వాళ్లకు మంచి చేయాలనుకున్నం. కానీ, కాంగ్రెసోళ్లు అడ్డుకుంటున్నరు. అయినా, మా బిడ్డల్లాగా కాపాడుకుంటం. మీరు మనసు చిన్నబుచ్చుకోకండి. ఇట్ల చేస్తే కాంగ్రెసోళ్లు గెలవరు. గెలుపుకి సమీపంలోకి కూడా రారు. ఉన్నసీట్లు కూడా పోతయి.

అనుకోకుండా జరిగింది

దళితులను కొట్టమని ఏ ప్రభుత్వమైనా చెప్తదా? కేసీఆర్ ప్రభుత్వం అసలు చెప్తదా? అక్కడ దాష్టీకం.. తొమ్మిదో పదో లారీలు తగలబెట్టిండ్రు. మా ఇష్టమొచ్చినట్టు చేస్తమన్నా చూస్తూ ఊరుకోవాల్నా? దళితులమని వాళ్లకేమైనా బోర్డులుంటయా? అనుకోకుండా జరిగిన సంఘటన అది. 10 మంది నిందితుల్లో ముగ్గురో నలుగురో దళితులున్నరు. దళిత వాడ మీద పడి దాడి చేస్తే అనుకోవాలి. అయినా జరగకుండా ఉండాల్సింది.

కర్ణాటక మంత్రి ఆస్తులపై ఐటీ దాడులు



- డీకే శివకుమార్ నివాసాల్లో రూ. 10 కోట్ల నగదు, భారీగా ఆభరణాలు స్వాధీనం
- రాజకీయ కుట్రేనని కాంగ్రెస్ ఆరోపణ

- ఫ్యామిలీ IVలో

ఔట్‌సోర్సింగ్ సిబ్బంది విలీనంపై స్టే

హైకోర్టులో విద్యుత్ సంస్థలకు చుక్కెదురు

- తదుపరి ఉత్తర్వులిచ్చే వరకు విలీన ప్రక్రియ వద్దు
- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగానే కొనసాగించుకోవచ్చు
- వారికి ఏకమొత్తంగా వేతనాలు చెల్లించండి
- ఈ దశలో సిబ్బందిని రోడ్డున పడేయలేమన్న ధర్మాసనం
- కౌంటర్ దాఖలు చేయాలని విద్యుత్ సంస్థలకు ఆదేశం
- విచారణ నాలుగు వారాలకు వాయిదా



సాక్షి, హైదరాబాద్


ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల విలీనం విషయంలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలకు హైకోర్టులో చుక్కెదురైంది. ఔట్‌సోర్సింగ్ సిబ్బంది విలీనంపై కోర్టు స్టే విధించింది. తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంత వరకు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను విలీనం చేసుకోవద్దని విద్యుత్ సంస్థలను ఆదేశించింది. వారిని ఇప్పటివరకు కొనసాగించిన విధంగానే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగా కొనసాగించాలని స్పష్టం చేసింది. అయితే కాంట్రాక్ట్ ఏజెన్సీలతో సంబంధం లేకుండా వారికి ఏకమొత్తంగా (కన్సాలిడేటెడ్) వేతనాలను చెల్లించాలని స్పష్టంచేసింది. ఈ మొత్తం వ్యవహారంలో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని విద్యుత్ సంస్థలను ఆదేశించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ మేరకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జె.ఉమాదేవిలతో కూడిన ధర్మాసనం బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పూర్తిస్థాయిలో విచారణ జరపకుండా విలీనమైన ఉద్యోగులందరినీ రోడ్డుపాల్జేసి, వారి పొట్టకొట్టలేమని ధర్మాసనం ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది. తమ సంస్థల్లో పనిచేస్తున్న సుమారు 21 వేల మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను విలీనం చేసుకోవాలన్న విద్యుత్ సంస్థల నిర్ణయాన్ని సవాలు చేస్తూ హైదరాబాద్‌కు చెందిన శ్రావణ్‌కుమార్ అనే నిరుద్యోగి హైకోర్టులో

మిగతా 3వ పేజీలో ▶

అన్నీ తప్పుడు ఆరోపణలు

అఫిలియేషన్లలో అవినీతి లేదు: ఇంటర్ బోర్డు

- ఆన్‌లైన్ ద్వారానే గుర్తింపునకు ఏర్పాట్లు
- బోర్డు కార్యాలయానికి వచ్చి ఎవరినీ కలవాల్సిన అవసరం లేదు
- 29 కార్పొరేట్ కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఇవ్వలేదు.. అవన్నీ నారాయణ, శ్రీచైతన్య సంస్థల కాలేజీలే
- వాటికి రూ. 1.62 కోట్ల జరిమానా విధించాం.. అది చెల్లిస్తేనే అఫిలియేషన్
- ఆ కాలేజీల్లోని విద్యార్థులను ప్రభుత్వ కళాశాలల నుంచి పరీక్షలు రాయిస్తాం



సాక్షి, హైదరాబాద్: జూనియర్ కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఇచ్చే విషయంలో వస్తున్న అవినీతి ఆరోపణలు నిరాధారమని ఇంటర్మీడియెట్ బోర్డు కార్యదర్శి అశోక్ వెల్లడించారు. కాలేజీ యాజమాన్యాలు ఇంటర్మీడియెట్ బోర్డుకు రావాల్సిన అవసరమే లేకుండా ఆన్‌లైన్ ద్వారానే అఫిలియేషన్ల కోసం దరఖాస్తు చేసుకొని అనుబంధ గుర్తింపు పొందేలా ఏర్పాట్లు చేశామన్నారు. బోర్డు కార్యాలయానికి వచ్చి ఎవరినీ కలవాల్సిన అవసరం లేదన్నారు. ఇంటర్మీడియెట్ బోర్డు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో 1,600 వరకు ఉన్న ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో ఇప్పటివరకు 1,205 కాలేజీలకు అనుబంధ గుర్తింపు ఇచ్చామని తెలిపారు. మిగతా కాలేజీలకు ఈ నెల 10వ తేదీ వరకు గడువు ఇచ్చామని, నిర్ణీత వ్యవధిలో లోపాలను సరిదిద్దుకుంటామని హామీ ఇస్తే అనుబంధ గుర్తింపు ఇస్తామన్నారు. 10లోగా అలా హామీ ఇవ్వని కాలేజీలపై కఠిన చర్యలు చేపడతామన్నారు. ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్న వాటికి, రేకుల షెడ్లల్లో నడుస్తున్న 85 కాలేజీలకు మాత్రమే షరతులతో కూడిన అనుబంధ గుర్తింపు ఇవ్వాలని

మిగతా 3వ పేజీలో ▶

మధుమేహం అంటువ్యాధా?



- కొన్ని రకాల ప్రొటీన్ల ద్వారా సంక్రమించవచ్చని టెక్సాస్ వర్సిటీ శాస్త్రవేత్తల ప్రాథమిక నిర్ధారణ

- వివరాలు 6లో

మహిళలతో భర్తీకి ఓకే

- గురుకుల పోస్టుల భర్తీకి హైకోర్టు గ్రీన్ సిగ్నల్.. స్టే రద్దు
- తుది తీర్పునకు లోబడే నియామకాలు చేపట్టాలని ఆదేశం

రాష్ట్రంలోని బాలికల గురుకుల విద్యా సంస్థల్లో బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులన్నీ మహిళా అభ్యర్థులతో భర్తీ చేసేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు భర్తీ ప్రక్రియపై స్టే ఎత్తివేసింది. నియామకాలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని తెలిపింది.

-వివరాలు 2లో



సర్సరే.. పెళ్లి మేమే చేస్తాం!
కట్నం డబ్బుల్లో జీఎస్టీ కట్ చేసుకొని..

‘గన్’ కథా చిత్రమ్..!



కథ.. స్క్రీన్‌ప్లే.. దర్శకత్వం.. విక్రమ్‌గౌడ్ • తనపై కాల్పులకు తానే పథక రచన చేసిన వైనం

- అనంతపురం ముఠాకు రూ.50 లక్షలకు కాంట్రాక్ట్
- కేసులో నిందితులుగా మొత్తం పదకొండు మంది
- ఐదుగురిని అరెస్టు చేసిన హైదరాబాద్ పోలీసులు
- డిశ్చార్జ్ అయ్యాక విక్రమ్ అరెస్టు: సీపీ మహేందర్‌రెడ్డి

.. కాల్పుల పథక రచన వెనుక విక్రమ్‌గౌడ్ ఉద్దేశాలివేనన్న పోలీసులు

- సాధారణ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయనున్న నేపథ్యంలో పార్టీ టికెట్, తన నియోజకవర్గ ప్రజల్లో సానుభూతి పొందడం..
- తన శత్రువులపై పోలీసుల దృష్టి పడేలా చేయడం, అప్పులవాళ్లు తన జోలికి రాకుండా చేయడం..
- ఒడిశాలో మైనింగ్ రంగానికి సంబంధించి సాంబశివరావు దగ్గర తాను పెట్టుబడిగా పెట్టిన సొమ్ము తిరిగి తెప్పించుకోవడం..
- కొంతకాలంగా దూరంగా ఉంటున్న కుటుంబంతో పాటు స్నేహితుల నుంచీ సానుభూతి పొందటం..
- గతంలో రద్దయిన ఆయుధ లైసెన్స్ తిరిగి పొందటంతో పాటు పోలీసులే గన్‌మన్లను ఏర్పాటు చేసేలా చేయడం..

సాక్షి, హైదరాబాద్

మాజీ మంత్రి ముఖేశ్‌గౌడ్ కుమారుడు విక్రమ్‌గౌడ్ తనపై తాను కాల్పులు జరిపించుకోవడం వెనుక ఉన్న ప్రధాన కారణాలను పోలీసులు గుర్తించారు. పథక రచన, కాల్పులకు కాంట్రాక్ట్ ఇవ్వడం, ప్లాన్ అమలు చేయడం, ఆయుధాన్ని దాచి పెట్టడం, నిందితులకు షెల్టర్ ఇవ్వడం.. ఇలా ప్రతి అంశాన్నీ విక్రమ్ స్వయంగా పర్యవేక్షించాడని నగర పోలీసు కమిషనర్ ఎం.మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కేసులో విక్రమ్‌తో పాటు పదకొండు మందిని నిందితులుగా గుర్తించగా.. ఐదుగురిని అరెస్టు చేశామని, విక్రమ్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన వెంటనే అరెస్టు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. టాస్క్‌ఫోర్స్, వెస్ట్‌జోన్ డీసీపీలు బి.లింబారెడ్డి, ఎ.వెంకటేశ్వరరావుతో కలసి బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొత్వాల్ పూర్తి వివరాలు వెల్లడించారు.

సినిమాల్లో అవకాశం కోసం వస్తే..

ఇష్క్, గుండె జారి గల్లంతయ్యిందే చిత్రాలు నిర్మించిన విక్రమ్‌కు ‘క్లాప్ షాట్’పేరుతో ఓ కార్యాలయం ఉంది. ఇందులో పనిచేస్తున్న కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన ప్రసాద్ అనే వ్యక్తి ద్వారా పులివెందుల ప్రాంతానికి చెందిన ఎ.గోవింద్‌రెడ్డి విక్రమ్‌కు పరిచయమయ్యాడు. తనకు నటనంటే ఆసక్తి ఉందని, నటించే అవకాశం ఇవ్వాలని కోరగా.. భవిష్యత్తులో అవకాశం ఇస్తానని విక్రమ్ చెప్పాడు. విక్రమ్ తనపై కాల్పులకు ఏప్రిల్‌లోనే పథకం వేశాడు. దీన్ని అమలులో పెట్టడానికి ప్రసాద్ ద్వారా గోవింద్‌ను సిటీకి

మిగతా 3వ పేజీలో ▶

మహిళలతో భర్తీకి హైకోర్టు గ్రీన్ సిగ్నల్

- గురుకుల పోస్టులపై స్టే ఉత్తర్వుల రద్దు
- తుది తీర్పునకు లోబడే నియమకాలు చేపట్టాలని ఆదేశం



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని బాలికల గురుకుల విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులన్నీ మహిళా అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఉమ్మడి హైకోర్టు అనుమతినిచ్చింది. అయితే నియామకాలు తాము వెలువరించే తుది తీర్పునకు లోబడి ఉండాలని షరతు విధించింది. ఒకరిద్దరి కోసం మొత్తం నియా మక ప్రక్రియను నిలిపివేయలేమని స్పష్టం చేసింది. గతేడాది జూన్ 4న జారీ అయిన జీవో 1,274 మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ బాలికల గురుకులాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను పూర్తిగా మహిళలతోనే భర్తీ చేయాలని సర్కార్ నిర్ణయించింది. వరంగల్ జిల్లా నాగారం గ్రామానికి చెందిన ఎ.సత్యనారాయణ, మరో వ్యక్తి ఆ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వేసిన వ్యాజ్యాన్ని విచారించిన సింగిల్ జడ్జి గత నెల 19న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చేపట్టిన నియామక ప్రక్రియ అమలు కాకుండా స్టే విధించారు. ఈ ఆదేశాలపై ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి చేసిన అప్పీల్‌ను బుధవారం హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి, జస్టిస్ జి.శ్యాంప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం విచారించి స్టే ఉత్తర్వులను రద్దు చేసింది. గురుకుల మహిళా డిగ్రీ కాలేజీల్లో లెక్చరర్లు, ఇతర పోస్టుల భర్తీపై రెండ్రోజుల క్రితం జారీ చేసిన మధ్యంతర ఆదేశాలే ఈ కేసులోనూ వర్తిస్తాయని ధర్మాసనం వెల్లడించింది. అప్పీల్ పిటిషన్‌పై వాదించేందుకు వ్యవధి కావాలని, అంతవరకు సింగిల్ జడ్జి స్టే ఆదేశాల్ని కొనసాగించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది సరసాని సత్యంరెడ్డి అభ్యర్థనను ధర్మాసనం తోసిపుచ్చింది. బాలికల, మహిళల విద్యా సంస్థల్లోని అన్ని పోస్టుల్ని మహిళా అభ్యర్థులతోనే భర్తీ చేయాలని జీవో జారీ చేసిన ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా గురుకుల విద్యాసంస్థలు తమ బైలాస్‌ను మార్పు చేసుకోలేదన్నది పిటిషనర్ వాదన. కాగా విచారణ 9వ తేదీకి వాయిదా పడింది.

త్వరలో రీ షెడ్యూలు: హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో గురుకుల టీచర్, లెక్చరర్ పోస్టుల భర్తీకి నిర్వహించాల్సిన మెయిన్ పరీక్షల రివైజ్డ్ షెడ్యూలును త్వరలో విడుదల చేయనున్నట్లు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి వాణిప్రసాద్ తెలిపారు.

ప్రతి హైస్కూల్‌కు రూ. 50 వేలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నిర్వహణ, ఇతర అవసరాల కోసం ఒక్కో పాఠశాలకు రూ. 50 వేల చొప్పున నిధులు ఇచ్చేందుకు మానవ వనరుల అభివృద్ధి శాఖ అనుమతిచ్చింది. రాష్ట్రంలోని 5,639 ఉన్నత పాఠశాలల కోసం రూ. 28.19 కోట్లు నిధులను రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ (ఆర్ఎంఎస్ఏ) కింద కేటాయించింది. ఈ నిధుల్లో రూ. 20 వేలను పాఠశాలల్లో మరమ్మతులు, ల్యాబ్ పరికరాల కొనుగోలు, కంప్యూటర్ ల్యాబ్‌లకు, రూ. 5 వేలను పుస్తకాలు, పీరియాడికల్స్, వార్తా పత్రికలు, స్పోర్ట్స్ పరికరాల కొనుగోలుకు, రూ. 25 వేలను తాగునీరు, విద్యుత్ చార్జీలు, ఇంటర్‌నెట్, డిజిటల్ తరగతుల నిర్వహణకు వినియోగించాలని సూచించింది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులను జారీచేసింది. ఈ నిధుల్లో రూ. 500 వరకే డబ్బును నేరుగా ఖర్చు చేయాలని, అంతకుమించి వినియోగించాల్సి వస్తే చెక్ రూపంలో, ఎలక్ట్రానిక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా వినియోగించాలని తెలిపింది.

8 నుంచి ఐసెట్ చివరి దశ ప్రవేశాల కౌన్సెలింగ్

సాక్షి, హైదరాబాద్: ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈనెల 8వ తేదీ నుంచి ఐసెట్ చివరి దశ ప్రవేశాల కౌన్సెలింగ్‌ను నిర్వహించనున్నట్లు ప్రవేశాల కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈనెల 8వ తేదీన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహిస్తామని, 8, 9 తేదీల్లో విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని పేర్కొంది. ఆప్షన్లు ఇచ్చుకున్న వారికి 11వ తేదీన సీట్లను కేటాయిస్తామని వెల్లడించింది. మొదటి దశ కౌన్సెలింగ్‌లో సీటు పొంది ఫీజు చెల్లించని వారు, కాలేజీల్లో రిపోర్టు చేయని వారు ఇపుడు ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని, మొదటి దశలో సీటు లభించని వారు, సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరైనా, వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోనివారు ఇపుడు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని వివరించింది. మొదటి దశలో సీటు సాధించి కాలేజీల్లో చేరిన వారు మెరుగైన కాలేజీలో సీటు కోసం ఇపుడు ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని, గతంలో వెరిఫికేషన్‌కు హాజరుకాని వారు ఇప్పుడు వెరిఫికేషన్ చేయించుకొని వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని తెలిపింది.

5వ తేదీలోగా 'పాలిటెక్నిక్' కాలేజీల్లో చేరాలి

సాక్షి, హైదరాబాద్: వ్యవసాయ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి సీట్ల కేటాయింపు రెండో జాబితాను వెబ్‌సైట్లో పొందుపరిచామని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఎస్.సుధీర్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 5వ తేదీలోగా ఆయా వ్యవసాయ పాలిటెక్నిక్ కాలేజీల్లో చేరాలని, లేకుంటే సీట్లు రద్దవుతాయని తెలిపారు.

మాది వజ్ర సంకల్పం

▶ మొదటి పేజీ తరువాయి

విద్యుత్ సిబ్బందిని గురించి కోర్టు కూడా పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. నిజంగా కోర్టు మానవతా దృక్పథంతో వ్యవహరించింది. కోర్టు స్ఫూర్తిని అభినందిస్తున్నా. వారికి గౌరవమైన వేతనం ఇవ్వమని చెప్పింది. దోపిడీ వ్యవస్థ కాంట్రాక్టర్లు వేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఇప్పటివరకు సంస్థ వీరికి నేరుగా జీతాలు చెల్లించలేదు. కాంట్రాక్టర్లు 15 శాతం కమీషన్ తీసుకొని.. నిర్బంధంగా ఉద్యోగుల జీతాల్లోనూ కోత పెట్టి దోపిడీకి గురి చేశారు. ఇప్పుడు ఆర్టిజాన్ పేరుతో విద్యుత్ సంస్థలే వీరికి జీతాలు చెల్లిస్తాయి. విద్యుత్ సంస్థల్లో రాత్రింబవళ్లు కష్టపడి కాంట్రాక్టర్ల దోపిడీ కింద నలిగిపోతున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను సంస్థలోకి తీసుకునేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందనే విషయాన్ని న్యాయస్థానం గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నా. స్కిల్డ్ విద్యుత్ సిబ్బందికి రూ.21,784 ఇవ్వాలని బోర్డు ప్రతిపాదిస్తే.. హైకోర్టు రూ.22 వేలు ఇవ్వాలని సూచించింది. ఇలాగే అన్ని కేటగిరీలకు హైకోర్టు చేసిన సూచనలను గౌరవించి.. అంతకంటే ఒక రూ.వెయ్యి ఎక్కువే చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ వేతనాల పెంపుతో విద్యుత్ సంస్థలపై రూ.28.70 కోట్ల అదనపు భారం పడుతుంది. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయటం కుదరదని గతంలో ఒక కేసులో సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. అందుకే రెగ్యులరైజేషన్ విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి ప్రభుత్వం ప్రత్యామ్నాయ విధానాలను అనుసరిస్తుంది. కాంట్రాక్టు ఉద్యోగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సమాన పనికి సమాన వేతనం ఇచ్చి గౌరవిస్తాం. అన్ని శాఖల్లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగుల వివరాలు సేకరించి కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

వాళ్లకు ఏ శిక్ష వేయాలో ప్రజలు ఆలోచించాలి

కాంగ్రెస్ చేస్తున్న ఈ దివాలాకోరు రాజకీయాల వల్ల రాష్ట్రంలో లక్ష కుటుంబాల వరకు ఇబ్బందులు పడుతున్నాయి. కాంట్రాక్టు లెక్చరర్లు అయితే ఏకంగా గాంధీభవన్ ముందే ధర్నాలు చేశారు. అయినా బుద్ధి మార్చుకోకుండా కుత్సిత బుద్ధితో వ్యవహరిస్తున్నరు. మేం లక్ష కుటుంబాలకు మంచి చేస్తే రాజకీయ నష్టం జరుగుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. హోంగార్డులను కూడా త్వరలోనే జనహితకు పిలిపించి మాట్లాడి వారి సమస్యను పరిష్కరిస్తా. కాంగ్రెస్ వాళ్లకు ఏం శిక్ష వేయాలో ఆ లక్ష కుటుంబాలు ఆలోచించాలి. కాంట్రాక్టు ఉద్యోగుల కడుపు నింపుతం. రెగ్యులరైజ్ చేస్తే కోర్టులు ఒప్పుకోవడం లేదు కాబట్టి ఏం చేయాలన్నది ఆలోచిస్తున్నం. అన్ని శాఖలను సమీక్షించి ఏ శాఖలో ఎంతమంది కాంట్రాక్టు ఉద్యోగులున్నరో లెక్కగట్టి వారికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలిస్తాం. విద్యుత్ ఉద్యోగుల విషయంలో కోర్టు తుది తీర్పు తర్వాత ప్రత్యామ్నాయాలు ఆలోచిస్తాం. సింగరేణి డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో ప్రధాన వాటాదారుగా ఉన్న కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నాం. చట్టాలను పరిశీలిస్తున్నం.

న్యాయమూర్తులు కూడా చీవాట్లు పెట్టారు..

కష్టపడి 15, 16 ఏళ్ల అనేక అవమానాలు, అవహేళనలు, ఛీత్కారాలను భరించి దేశ రాజకీయ వ్యవస్థను మెప్పించి తెలంగాణ సాధించుకున్నం. అందుకే ప్రజలు టీఆర్ఎస్‌కు పట్టం కట్టారు. ఆశాభంగానికి గురైన కాంగ్రెస్ నేతలకు టీఆర్ఎస్ చేపడుతున్న పటిష్ట కార్యక్రమాలు, ప్రజాప్రయోజన కార్యక్రమాలు నచ్చడం లేదు. అర్ధాకలితో అల్లాడుతున్న కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల మా సానుకూల వైఖరిపై వారికి కన్నుకుట్టి, పుట్టగతులు లేకుండా పోతాయనే దుగ్ధతో కేసులు వేస్తున్నారు. ఇప్పటివరకు మొత్తం 196 కేసులు వేశారు. ఒక్క సాగునీటి రంగంపైనే 164 కేసులు వేశారు. ప్రభుత్వం ఉత్తర్వులు తీయాలె.. కాంగ్రెస్ పార్టీ కేసులు వేయాలె.. అనే రీతిలో సాగుతోంది. కాంగ్రెస్‌ది దివాలాకోరు రాజకీయ విధానం. సానుకూల వైఖరి లేకుండా కేవలం చిల్లర మల్లర రాజకీయాల కోసం నీచాతినీచంగా వ్యవహరిస్తున్నారు. ఉద్యోగాలిస్తే కేసులు, సింగరేణి డిపెండెంట్ల మీద కేసులు, మిషన్ భగీరథ మీద కేసులు, హైదరాబాద్ అభివృద్ధి మీద కేసులు.. ఇలా అన్నీ కాంగ్రెస్ వాళ్లే వేస్తున్నారు. 20 రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టుపై ఆరు కేసులు వేశారు. అన్నీ వీగిపోయాయి. సుప్రీంకోర్టు కూడా కొట్టేసింది. న్యాయమూర్తులు కూడా చీవాట్లు పెట్టారు. బహిరంగంగా కామెంట్లు చేశారు. దీంతో ఏమీ చేయలేక గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లారు. ప్రాజెక్టులపై కేసులేస్తే ఓట్లు పడుతాయా..? వీళ్లు తెలంగాణ బిడ్డలేనా? కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి నీళ్లు కావాలంటే ఎంత ఆరాటం కావాలె. వాస్తవానికి హోంగార్డులను కూడా రెగ్యులరైజ్ చేయాలనుకున్నం. కానీ, కాంగ్రెస్ వాళ్లు సింగరేణి డిపెండెంట్లపై కోర్టుకెళ్లంగనే మేం ఆలోచనలో పడ్డం.

ముందు నుంచీ విలన్ పాత్రే..

యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్లపై కూడా కేసులు వేసేంత గొప్ప దివాలాకోరు రాజకీయ పార్టీ మీది. విషపూరితంగా పనిచేస్తున్న విలన్ కాంగ్రెస్ పార్టీ అని నేను జలదృశ్యం మొదటి సమావేశంలోనే చెప్పిన. మొదట్నుంచీ కాంగ్రెస్సే తెలంగాణకు నష్టం చేసింది. ఫజల్ అలీ సిఫారసులకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు చేసింది, 1969లో 400 మందిని చంపి తెలంగాణ ప్రజల తీర్పును కాలదొక్కింది, ముల్కీరూల్స్‌ను రద్దు చేసింది కాంగ్రెస్సే కదా? 2004లోనే తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి ఆ తర్వాత బతుకుదెరువు లేకనే ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది తప్ప ఇక్కడి ప్రజలపై ప్రేమతో కాదు. ఇప్పుడు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ శిఖండి పాత్ర పోషిస్తోంది.



బుధవారం ప్రగతి భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్. చిత్రంలో ఎర్రబెల్లి, జగదీశ్ రెడ్డి, తుమ్మల తదితరులు

ఇసుకపై పదేళ్లలో 50 కోట్ల ఆదాయం తేలేదు

అంత అసహనం ఎందుకు? చొక్కా చించుకోవడం ఎందుకు? చాలా టైం ఉంది కదా? ఎప్పుడో 2019 ఏప్రిల్‌లో ఎన్నికలు? అంత మిడిసిపాటు, అంత కథ ఎందుకు? మేం తప్పు చేస్తే ప్రజలు మమ్మల్ని శిక్షిస్తారు. సిగ్గు లేకుండా అన్ని పార్టీలను, సమైక్యవాద పార్టీలను కూడా కలుపుకుని అచ్చంపేటలో మహాకూటమి పెట్టింద్రు. ఏమయింది. 20కి 20 కౌన్సిలర్లు టీఆర్ఎస్సే గెలిచింది. సిద్ధాంతాల్లేవు, సిగ్గుల్లేవు. పాలేరులో కూడా అట్లనే చేసింద్రు. మా తుమ్మల నాగేశ్వరరావు 40 వేల పైచిలుకు మెజార్టీతో గెలిచిండు. ప్రజలు ఇంత చేస్తున్నా మీకు అర్థం కావట్లేదా? మాట్లాడేటప్పుడు సిగ్గుండాలె. పదేళ్లలో ఇసుకపై రూ.50 కోట్లు ఆదాయం తేలే. మాడేళ్లల్లో రూ.వెయ్యి కోట్లు తెచ్చిన మా గురించి మాట్లాడతరా? ఇసుకపై రూ.1000 కోట్ల ఆదాయం తేవచ్చని మీ జీవితంలో ఊహించింద్రా? కుక్కలు నక్కలు తిన్నట్టు తిన్నరు. అడ్డం, పొడుగు మాట్లాడుతున్నారు. ప్రాజెక్టుల కోసం జేసీబీలు తవ్వుతుంటే వాళ్లకి గుండెలు తవ్వినట్టుంది. అందుకే ఉన్మాదుల్లా ప్రవర్తిస్తున్నరు.

నేరెళ్ల ఘటన అనుకోకుండా జరిగింది

దళితులను కొట్టమని ఏ ప్రభుత్వమైనా చెప్తదా? కేసీఆర్ ప్రభుత్వం అసలు చెప్తదా? అక్కడ దాష్టీకం. తొమ్మిదో పదో లారీలు తగలబెట్టింద్రు. మా ఇష్టమొచ్చినట్టు చేస్తమన్నా చూస్తూ ఊరుకోవాల్నా? దళితులమని వాళ్లకేమైనా బోర్డులుంటయా? అనుకోకుండా జరిగిన సంఘటన అది. 10 మంది నిందితుల్లో ముగ్గురో నలుగురో దళితులున్నరు. దళితవాడపై పడి దాడి చేస్తే అనుకోవాలి. అయినా జరగకుండా ఉండాల్సింది. మీరాకుమార్ అయితే ఏందీ.. గీరాకుమార్ అయితే ఏందీ? అమెకు ఇప్పుడంతా బొగ్గు తెలంగాణనే కనబడ్డది. ఆమెకు ఓట్లు పడితే బంగారు తెలంగాణ కనిపించేది.

జైరాం ఎన్నడన్నా సర్పంచ్‌గా గెలిచిండా?

పోలీసు వాహనాల కొనుగోలుపై జైరాం రమేశ్ చేసిన ఆరోపణలు ఇంత ఈడియాటిక్‌గా ఉంటాయా? ఒక్క డాక్యుమెంట్, ఒక్క సాక్ష్యం చూపెట్టింద్రా? జైరాంరమేశ్ జీవితంలో ఎప్పుడయినా సర్పంచ్‌గా గెలిచిండా? ఆధారాలు లేకుంటే అబిడ్స్‌లో ముక్కు నేలకు రాస్తావా?

డ్రగ్స్‌పై దిగ్విజయ్ కూతలు

డ్రగ్స్‌పై దిగ్విజయ్ సింగ్ జ్ఞానం, అర్థం, పర్థం లేకుండా మాట్లాడుతున్నరు. అసలేం జరిగిందో తెలుసుకోవాలి. కల్తీ విత్తనాల మీద దృష్టి పెట్టాలని చెపితే పోలీసులు జరిపిన విచారణలో కల్తీ కారంపొడులు కూడా బయటపడినయ్. అట్లనే ముందుకెళ్తే ఈ డ్రగ్స్ బయటపడ్డయ్. వాస్తవానికి ఎన్‌సీబీ జాబితాలో మన రాష్ట్రం లేదు. హైదరాబాద్ లేదు. పంజాబ్, యూపీ, రాజస్థాన్‌లతో పోల్చుకుంటే మన దగ్గర చాలా తక్కువ. అయినా, ఈ పబ్బులు, గబ్బులు తెచ్చింది కూడా కాంగ్రెస్సే. డ్రగ్స్ వ్యవహారాన్ని మొగ్గ దశలోనే తుంచాలని చెప్పా. అయినా ప్రభుత్వానికి సంబంధముందని దిగ్విజయ్ మాట్లాడిండు. ఆయనకేమైనా సంబంధం ఉండి బయటపడుతుందని భయపడి మాట్లాడిండేమో? ఎవరో బాహుబలి కోసం ఎదురుచూస్తున్నమని చెప్పినప్పుడే మీకు చేత కాదని ఒప్పుకున్నట్టు అయింది.

జూన్‌కల్లా కాళేశ్వరం నుంచి నీళ్లిస్తమంటే కాంగ్రెసోళ్ల గుండెలు అవిసిపోతున్నాయి. కాళ్ల కింద భూమి కదులుతోంది. అందుకే 119 కేసులు వేసింద్రు. మీ మొహానికి ఎప్పుడైనా ఎకరానికి రూ.6 లక్షలు, 9 లక్షలు, 12 లక్షలు పరిహారం ఇచ్చింద్రా? నిర్వాసితుల ఇళ్లకు రూ.5.04 లక్షలు ఇచ్చింద్రా? ఏదో 75 వేలు ఇచ్చి, ఇందిరా ఆవాస్ యోజన కింద ఇల్లు ఇచ్చి చేతులు దులుపుకునేటోళ్లు వాళ్లు. జీవో నం.123 మీద కూడా కేసు వేసింద్రు. చట్టం చేసి రాష్ట్రపతి ఆమోదం పొందినా మళ్లీ కేసు వేసింద్రు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద

మీ మొహానికి ఎప్పడన్న అంత పరిహారం ఇచ్చింద్రా?

కొండపోచమ్మ సాగర్ ఉంది. దానికి 4,400 ఎకరాల భూమి అవసరం. అయితే ఈ సాగర్ నిర్మిస్తే మునిగిపోయే గ్రామాలు నా గజ్వేల్ నియోజకవర్గంలోకే వస్తాయి. నేను వాళ్లను పిలిపించి మాట్లాడితే నాపై గౌరవంతో వాళ్లు ఒప్పుకొని 4,200 ఎకరాలు ఇచ్చింద్రు. ఇంకో 200 ఎకరాలు కాంగ్రెసోళ్లవే ఉన్నవి. వాళ్ల కార్యకర్తలు, ఆఫీసు బేరర్లు, ఎంపీపీలే ఉన్నరు. వాళ్లను అడ్డంపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నరు. మీదీ ఓ రాజకీయ పార్టీనేనా? ఇంత దివాలా తీసింద్రా? ఇంత భ్రష్టు పట్టింద్రా?

కాంట్రాక్టు ఉద్యోగులు చిన్న బుచ్చుకోవద్దు



ఇప్పుడు రాష్ట్రంలో 9,326 మెగావాట్ల విద్యుత్ వినియోగం ఉంది. రాష్ట్రం ఏర్పాటైనప్పుడు 6 వేల మెగావాట్ల డిమాండ్ ఉండేది. డిమాండ్ ఎంత పెరిగినా కరెంటోళ్లు కష్టపడి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేస్తున్నరు. అందుకే వాళ్లకు మంచి చేయాలనుకున్నం. కానీ కాంగ్రెసోళ్లు అడ్డుకుంటున్నరు. అయినా మా బిడ్డల్లాగా కాపాడుకుంటం. మీరు మనసు చిన్నబుచ్చుకోకండి. ఇట్ల చేస్తే గెలవరు మీరు. గెలుపుకి సమీపంలోకి కూడా రారు. ఉన్న సీట్లు కూడా పోతయి. దీన్ని రాజకీయం అనరు. కిరికిరి అంటరు. మీరు ఏం చేసినా, మా పని ఆపలేరు. కొంత ఆలస్యం కలిగించగలరు తప్ప. మీరున్నప్పుడు ఏం జరిగిందో, టీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజలకు స్పష్టంగా అర్థమయింది. ఇప్పటికైనా నిర్మాణాత్మక వైఖరితో వెళ్లండి.

కరెంటు వద్దని ధర్నాలు చేస్తున్నరు...



తెలంగాణకు గత 30 ఏళ్లుగా కరెంటు ఘోష ఏంటో తెలుసు. కరెంటు ఇయ్యక పోతే ధర్నాలు చేసినం. ఇప్పుడు 24 గంటలు కరెంటు వద్దని కూడా ధర్నాలు చేయడం చూస్తున్నం. అద్భుతం జరుగుతుంటే కళ్లు బైర్లు కమ్మి, ఏం చేయాలో అర్థం కాక చావు తెలివితో వ్యవహరిస్తున్నరు. దేశంలో ఇలాంటి అసహన వైఖరి ఎక్కడా లేదు. రాష్ట్రాన్ని అభ్యుదయ మార్గంలో తీసుకెళ్తే మా ప్రయత్నాన్ని ఆపలేరు. ఇవి రాజకీయాలు కావు. ఒక్క ఎన్నిక గెలిచింద్రా? మీ శాసనసభ్యుడు చనిపోయిన దగ్గర్నే మీరు గెలవలేదు. అందుకే పిచ్చివాళ్లయ్యారు. ఉన్మాదులుగా వ్యవహరిస్తున్నారు.

సీట్లు పెరగకున్నా నష్టం లేదు

ఉన్న సీట్లతోనే సంతృప్తిగా ఉన్నాం: సీఎం కేసీఆర్



సాక్షి, హైదరాబాద్

అసెంబ్లీ నియోజకవర్గాలు పెంచినా, పెంచకున్నా రాజకీయంగా తమకు లాభనష్టాలేమీ ఉండబోవని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ''ఉన్న సీట్లతోనే సంతృప్తిగా ఉన్నాం. మాకిప్పటికే 90 మంది ఎమ్మెల్యేలున్నారు. మిగతా 29 సీట్లలో ఏడు ఎంఐఎంకు ఇచ్చినా మిగతా 22 సీట్లకు మేమే అభ్యర్థులను వెతుక్కోవాల్సి ఉంటది. టీఆర్ఎస్‌కు ఢోకా లేదు. రాజకీయంగా సుస్థిరంగా ఉంది. చిన్న రాష్ట్రాల్లో తక్కువ అసెంబ్లీ సీట్లుంటే రాజకీయ అస్థిరత ఉంటుందనే విభజన చట్టంలో ఈ విషయాన్ని పొందుపరిచారు. కానీ రాజ్యాంగ సవరణతో సంబంధం లేకుండా అని వాడాల్సిన చోట రాజ్యాంగ సవరణతో అని ముడిపెట్టారు. ఇందుకు జైరాం రమేశ్ అజ్ఞానమే కారణం. ఇటీవల ప్రధానిని కలిసినప్పుడు పునర్విభజన అంశం చర్చకు వచ్చినప్పుడు నేనేమనుకుంటున్నానని ఆయన అడిగారు. రాజకీయంగా మాకు లాభనష్టాలేమీ లేవు గానీ విభజన చట్టంలో ఉందని గుర్తుచేశా. పునర్విభజన ఇప్పట్లో జరగదని ఆయన మాటలను బట్టి అర్థమైంది'' అని వివరించారు. వివిధ అంశాలపై సీఎం ఏమన్నారంటే..

రిజర్వేషన్లపై ఏదోటి తేల్చాలని కోరా..

బీసీ–ఈ, ఎస్టీ రిజర్వేషన్ల పెంపుకు ప్రధాని సానుకూలత వ్యక్తం చేశారు. ఇటీవల ఆయన్ను కలిసినప్పుడు.. దీనిపై అసెంబ్లీ చట్టం చేసి పంపిందని ప్రస్తావించాను. ఆర్థికంగా వెనుకబాటుతనం ఉండకూడదని, ముస్లింల్లో వెనుకబాటును పారదోలాలని ప్రధాని సైతం ప్రకటించారు. రిజర్వేషన్లపై ఏదోటి తేల్చాలని ప్రధానిని కోరా. వచ్చే పర్యటనలో ఇదే విషయంతో వస్తానని కూడా చెప్పా. తెలంగాణలో వచ్చే ఏడాది నుంచి అమలు చేసే రైతులకు పెట్టుబడి సాయం అందించే పథకాన్ని ప్రధానికి వివరించా. దేశమంతా అమలు చేయమని చెప్పా. ప్రధాని కూడా మెచ్చుకున్నారు. దీనిపై ప్రత్యేకంగా నోట్ తయారు చేసి పంపించమన్నారు. ఈసారి పర్యటనకు వెళ్లినప్పుడు ఆ నోట్‌ను ఇవ్వాల్సి ఉంది.

గూర్ఖాల్యాండ్‌పై ఆచితూచి

గూర్ఖాల్యాండ్ కొంతప్రాంతం అంతర్జాతీయ వ్యవహారాలతో ముడిపడి ఉన్నందున, పక్కనే ఉన్న చైనాతోనూ ఘర్షణ పూరిత వాతావరణమున్నందున అక్కడి పరిస్థితులపై వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయం చెప్పలేను. చెప్పాల్సిన సందర్భం వస్తే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

కమ్యూనిస్టు పార్టీలపై విసుర్లు..

రాష్ట్రంలో అసలు లెఫ్ట్ పార్టీలున్నాయా? ఆ పార్టీలు గతించిపోయిన పార్టీలు. వరంగల్‌లో ఎన్నికలప్పుడు 350 ప్రజాసంఘాలతో మహా కూటమిగా పోటీ చేస్తే ఏమైంది.. 350 ఓట్లు కూడా రాలేదు. దూరదృష్టితోనే సింగూరు నీటి నిల్వ

మద్దతు పలికినంత మాత్రాన బీజేపీతో పొత్తేమీ లేదు..

రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్‌డీఏ అభ్యర్థులకు మద్దతు పలికినంత మాత్రాన బీజేపీతో టీఆర్ఎస్‌కు పొత్తేమీ లేదు. అంశాల వారీగానే మద్దతు ఉంటుంది. రాష్ట్రపతి అభ్యర్థి ఎంపికకు ముందే ప్రధాని ఫోన్ చేసి తమ మద్దతు కోరారు. తెలుగు రాష్ట్రాల నుంచి కేంద్రస్థాయికి ఎదిగిన వెంకయ్యనాయుడుకు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా మద్దతివ్వాల్సిందే. నేను జీవితాంతం లౌకికవాదిగానే ఉంటా. మా పార్టీ అదే వైఖరి అనుసరిస్తుంది.

దూరదృష్టితోనే సింగూరు నీటిని వ్యవసాయ అవసరాలకు విడుదల చేయకుండా బంద్ చేశాం. ఇప్పుడు రాష్ట్రంలో కడెం మొదలు నాగార్జునసాగర్ వరకు నీటి నిల్వలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. మరో రెండు నెలలు వర్షాల సీజన్ ఉంది. వానలు పడుతాయనే ఆశలున్నాయి. కానీ పడకుంటే హైదరాబాద్‌కు సైతం తాగునీటికి ఇబ్బంది వస్తుంది. అందుకే ముందుజాగ్రత్తగా సింగూరులో 15 టీఎంసీలున్నా.. విడుదల చేయటం లేదు.

కొత్త సచివాలయం కడుతం...

బైసన్ పోలో గ్రౌండ్ ఇస్తామని ప్రధాని మాటిచ్చారు. ఆ భూమిని కేవలం సచివాలయం కోసమే అడగలేదు. శాసనసభ, తెలంగాణ కళాభవన్ అక్కడే నిర్మిస్తాం. అసెంబ్లీ శిథిలావస్థకు చేరుతోంది. ఒక సంగీత విభావరి నిర్వహించాలంటే రవీంద్రభారతి చాలదు. మూడు నాలుగు వేల మంది కూర్చునే హాల్ లేదు మనకు. రాజీవ్ రహదారి, ఎక్స్‌ప్రెస్ వే లాంటి రోడ్డు వేయాలి. అందుకే మొత్తం 52 ఎకరాలు అడిగినం. అక్కడ కూడా కేసు వేశారు. గచ్చిబౌలి స్టేడియంలో పెళ్లిళ్లు జరుగుతున్నాయి. స్పోర్ట్స్ స్కూల్‌లోనూ ఆటల్లేవు. ఉప్పల్ స్టేడియం ఖాళీగా ఉంటోంది. సిటీలో 500 ఎకరాల విస్తీర్ణంలో క్రీడా మైదానాలున్నాయి. జింఖానా గ్రౌండ్స్‌ను మేమేమన్నా తీసుకున్నమా? మేడ్చల్ జాతీయ రహదారులను విస్తరించాలి. ప్యారడైజ్ నుంచి ఔటర్ రింగ్ రోడ్ దాకా పీవీ


మినీ FOCUS

ఏడాదిలో రామగుండం ఎరువు



తెలంగాణ రైతాంగానికి 'అన్నపూర్ణ' పేరుతో ఎరువులను అందించి మూతపడిన రామగుండం కర్మాగారం (రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సీఎల్) మరో ఏడాదిలో తెరుచుకోనుంది. మూడు ప్రభుత్వ రంగ సంస్థలు ఇందులో భాగస్వాములుగా ఉండగా తెలంగాణ ప్రభుత్వం 11 శాతం వాటా తీసుకుంది. పెట్టుబడిగా ఇప్పటికే రూ.73 కోట్లు సైతం చెల్లించింది. ఇక్కడ తయారయ్యే యూరియా, అమ్మోనియా అందుబాటులోకి వస్తే తెలంగాణలో ఎరువుల కొరత తీరనుంది. - సాక్షి, పెద్దపల్లి

అక్కడ అంతర్యుద్ధం.. ఇక్కడి ఉపాధిపై దెబ్బ!



ఖండాంతర ఖ్యాతినార్జించిన యాదాద్రి భువనగిరి జిల్లా రఘునాథపురంలో తయారయ్యే పవర్‌లూమ్ ఉత్పత్తులపై మారుతున్న అంతర్జాతీయ పరిస్థితులు ప్రభావం చూపుతున్నాయి. రఘునాథపురంలో తయారయ్యే వస్త్రాలు 15ఆఫ్రికా దేశాలతోపాటు దుబాయ్, ఖతార్, యెమన్, సౌదీ అరేబియా, ఓమన్ దేశాలకు సైతం ఎగుమతి అవుతుంటాయి. అయితే అక్కడ నెలకొన్న ప్రతికూల పరిస్థితుల కారణంగా ఎగుమతులు మందగించి వ్యాపారం దెబ్బతింటోంది. - సాక్షి, యాదాద్రి భువనగిరి

పూర్తి కథనాలు.. టాబ్లాయిడ్‌లో..

రైతు పెట్టుబడి పథకంపై డాక్యుమెంటరీ ఫిల్మ్

- ముఖ్యమంత్రితోనూ షాట్లు తీసేందుకు ప్రణాళిక
- ఇప్పటికే స్క్రిప్టు సిద్ధం చేసిన వ్యవసాయ శాఖ

సాక్షి, హైదరాబాద్: వచ్చే ఏడాది నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న రైతు పెట్టుబడి పథకానికి సంబంధించి డాక్యుమెంటరీ ఫిల్మ్‌ను రూపొందించాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. అందుకు స్క్రిప్ట్‌ను కూడా సిద్ధం చేసింది. ఖరీఫ్, రబీలలో ప్రతీ రైతుకు పెట్టుబడి పథకం కింద రూ.8 వేల చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. దానికి విస్తృతమైన ప్రచారం కల్పించాలని వ్యవసాయశాఖ భావిస్తోంది. దీనివల్ల రైతులకు ఒనగూరే ప్రయోజనాలను డాక్యుమెంటరీ ద్వారా తెలియజేస్తారు. ఈ డాక్యుమెంటరీలో సీఎం కేసీఆర్‌పైనా కొన్ని షాట్లు తీసేందుకు ప్రణాళిక రచిస్తున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. సీఎం ప్రసంగం కూడా అందులో ఉండే అవకాశముంది. మరోవైపు వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రసంగాన్ని కూడా డాక్యుమెంటరీలో పొందుపరిచే అవకాశముందని తెలిసింది.

✦ అవన్నీ నకిలీ నోటీసులు

పోలీసులకు ఫిర్యాదు చేయండి: ఆదాయపు పన్ను శాఖ

సాక్షి, హైదరాబాద్: తమ పేరుతో పన్ను చెల్లింపుదారులకు వస్తున్న నోటీసులపై అప్రమత్తంగా ఉండాలని ఆదాయపు పన్ను శాఖ సూచించింది. అలాంటి నోటీసులు వచ్చినప్పుడు తమ అధికారులను సంప్రదించి నిర్ధారించుకోవాలని బుధవారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఆదాయపు పన్ను శాఖ పేరుతో పన్ను చెల్లింపుదారులకు కొన్ని నకిలీ నోటీసులు వస్తున్నట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపింది. అలాంటి నోటీసులు అందుకున్నవారు 040-23425200, 8985970011 నంబర్లలో బీవీ వినోద్‌ను ముందుగా సంప్రదించి, అవసరమైతే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించింది.

✦ ఉద్యాన పోస్టులు భర్తీ చేస్తాం

సీఎంకు ఫైలు పంపాం: వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారథి

సాక్షి ఎఫెక్ట్..

సాక్షి, హైదరాబాద్: 'ఉద్యాన పోస్టుల భర్తీకి సర్కారు నో' శీర్షికన బుధవారం 'సాక్షి'లో ప్రచురితమైన కథనంపై ప్రభుత్వం స్పందించింది. ఓవైపు పోస్టులను భర్తీ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఉద్యాన విద్యార్థులను సముదాయిస్తుంటే, ఆర్థిక శాఖ సంబంధిత ఫైలును వెనక్కు పంపడంతో దుమారం చెలరేగింది. ఈ విషయం 'సాక్షి'లో రావడంతో వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారథి ఆగమేఘాల మీద మంత్రితో, సీఎం కార్యాలయ వర్గాలతో చర్చించారు. వారి సూచన మేరకు పోస్టుల భర్తీకి అనుమతి కోరుతూ సీఎంకు ప్రతిపాదన ఫైలు పంపించినట్లు పార్థసారథి తెలిపారు.

✦ ఉత్తమ పంచాయతీలకు రూ.1.46 కోట్లు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఉత్తమ పంచాయతీలుగా అవార్డులు అందుకున్న పలు గ్రామాలు, మండలాలకు రూ. 1.46 కోట్ల ప్రోత్సాహక సొమ్మును కేంద్రం విడుదల చేసినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఈ మొత్తం నుంచి కరీంనగర్ జిల్లా పరిషత్‌కు రూ.50 లక్షలు, వనపర్తి జిల్లా ఘన్‌పూర్, జయశంకర్ జిల్లా తాడ్వాయి మండలాలకు రూ.25 లక్షలు విడుదల చేసింది. నిజామాబాద్ జిల్లా వేల్పూరు మండలం వెయిలాపూర్ గ్రామ పంచాయతీకి రూ.12 లక్షలు, సిద్దిపేట జిల్లా ఇబ్రహీంపూర్ గ్రామానికి రూ.10 లక్షలు మంజూరు చేసింది. రాజన్న జిల్లా సిరిసిల్ల మండలం కస్బే కట్కూర్, గోపాల్‌రావుపల్లి, మహబూబ్‌నగర్ జిల్లా అడ్డకల్ మండలం నిజాల్‌పూర్ గ్రామాలకు రూ.8 లక్షల చొప్పున విడుదల చేసినట్లు ప్రకటనలో వెల్లడించింది.

✦ ఢిల్లీ ఆకాశవాణి డైరెక్టర్‌గా శైలజా సుమన్

సాక్షి, హైదరాబాద్: ఢిల్లీ రేడియో(ఆకాశవాణి) కేంద్రం తొలి మహిళా డైరెక్టర్‌గా శైలజా సుమన్ నియమితులయ్యారు. శైలజ 35 ఏళ్లుగా ఆకాశవాణి, దూరదర్శన్‌లో వివిధ హోదాల్లో పనిచేశారు. శైలజ ఆధ్వర్యంలో రూపొందించిన పలు కార్యక్రమాలకు ప్రతిష్టాత్మక అవార్డులు వచ్చాయి. విజయవాడలో దూరదర్శన్ సప్తగిరి కేంద్రం పూర్తి స్థాయిలో ఏర్పడేందుకు ఆమె విశేష కృషి చేశారు.

✦ కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించండి

పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ ఉద్యోగుల వినతి

సాక్షి, హైదరాబాద్: పోలీస్ శాఖకు సంబంధించిన పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్‌లోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఆ విభాగం ఉద్యోగ సంఘం బుధవారం సీఎం కార్యాలయ అధికారులకు వినతిపత్రం సమర్పించింది. గత ఐదేళ్ల నుంచి కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్లు, జూనియర్ అసిస్టెంట్లను, ఇతర సిబ్బందిని క్రమబద్ధీకరించాని కోరారు. సీఎంఓతోపాటు డీజీపీ అనురాగ్ శర్మ, పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్, ఎండీ మల్లారెడ్డికి కూడా వినతి పత్రాలు సమర్పించారు.

✦ రేపు పీఎం భార్గవ అంత్యక్రియలు

హైదరాబాద్: సీసీఎంబీ వ్యవస్థాపక డైరెక్టర్ పీఎం భార్గవ అంత్యక్రియలు ఈ నెల 4న మధ్యాహ్నం 3 గంటలకు జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో నిర్వహించనున్నట్లు సీసీఎంబీ పీఆర్వో రామకృష్ణ తెలిపారు. భార్గవ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన పార్థివదేహాన్ని మహాప్రస్థానంలో భద్రపరిచారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు ఉప్పల్‌లోని ఆయన స్వగృహానికి తరలించి, ప్రజల సందర్శనార్థం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ఉంచుతారు.

✦ ఉర్సు ఉత్సవాలకు ప్రత్యేక రైళ్లు

సాక్షి, హైదరాబాద్: ఉర్సు ఉత్సవాలకు వెళ్లే భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఉమాశంకర్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్– గుల్బర్గా (07178/07 177) ప్రత్యేక రైలు ఈ నెల 8, 11 తేదీల్లో రాత్రి 11.30కి నాంపల్లి నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు గుల్బర్గా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణం లో ఈ నెల 9, 12 తేదీల్లో ఉదయం 6కు గుల్బర్గా నుంచి బయల్దేరి అదేరోజు ఉదయం 11.30కి నాంపల్లికి చేరుకుంటుంది.

వావ్ ఫ్యాక్టర్



● ప్లాస్టిక్‌తో ఫిన్లాండ్ వాస్తు శిల్పి నిర్మించిన ఇంటి నమూనా.

ఫ్యూచర్ మనిషికి ప్లాస్టిక్ గూళ్లు

ఊహూ.. మీరు అనుకున్నది నిజం కాదు. పక్క ఫొటోలో ఉన్నవి గ్రహాంతర వాసులను మోసుకొచ్చిన అంతరిక్ష నౌకలు కానే కాదు. ఎప్పుడో భవిష్యత్తులో ఇళ్లు ఇలా కడతారని చూపించిన నమూనాలూ కాదు. ఇటలీలోని మార్సే ప్రాంతంలో దాదాపు 57 ఏళ్లుగా ఉన్న బుల్లి 'ఇళ్ల ప్రదర్శన' తాలూకా చిత్రాలివి. అమెరికాతోపాటు పాశ్చాత్య దేశాల్లో ఇప్పుడు బంగళాలపై మోజు తగ్గుతోంది. వీలైనంత చిన్నసైజులోనే ఇళ్లు కట్టేసుకోవాలని, వాటిల్లోనే అన్ని సౌకర్యాలను ఇముడ్చుకోవాలన్న ఆకాంక్ష పెరుగుతోంది. కానీ ఇటలీ ఆర్కిటెక్ట్‌లో దశాబ్దాల క్రితమే ఈ దిశగా వేసిన అడుగులకు తార్కాణం ఈ ఎగ్జిబిషన్. పేరు 'యుటోపీ ప్లాస్టిక్'. ఇందులో ఉన్న ఇళ్లన్నింటినీ అచ్చుపోసి ప్లాస్టిక్‌తో తయారుచేశారు. ప్లాస్టిక్ వాడకం అప్పుడప్పుడే మొదలైన కాలమది. అవసరానికి తగ్గట్టుగా అచ్చుపోసుకునే సౌకర్యాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని మరీ తయారు చేశారీ ఇళ్లను. అన్నింటినీ ఎప్పుడు కావాలంటే అప్పుడు కావాల్సిన చోటికి తరలించవచ్చు. అంతరిక్ష నౌక షేపులో ఉన్న ఇంటిని ఫిన్లాండ్ ఆర్కిటెక్ట్ మట్టీ సూరోనెన్ డిజైన్ చేశారు. పేరు ఫ్యూచరో హౌస్. భూమికి కొంచెం ఎత్తులో ఉంది కాబట్టి దీంట్లోకి వెళ్లాలంటే కొన్ని మెట్లు ఎక్కాలి. ఈ మెట్లు.. అవసరమైనప్పుడు ఇంట్లోంచి బయటికి వస్తాయి! దశాబ్దాలుగా ఏటా కొంతకాలం పాటు ఈ ఇళ్లను సందర్శకులకు అందుబాటులో ఉంచుతున్నారు. ఈ ఏడాది జూలై నుంచి అక్టోబర్ 1 వరకూ ప్రదర్శన ఉంటుంది.

- సాక్షి నాలెడ్జ్ సెంటర్

'గన్' కథా చిత్రం



నంద



బాబూజాన్



షేక్ అహ్మద్



రయీస్



గోవింద్



నిందితులు ఉపయోగించిన తుపాకీని మీడియాకు చూపిస్తున్న సీపీ మహేందర్‌రెడ్డి

▶ మొదటి పేజీ తరువాయి

పిలిపించాడు. తన ఇంట్లోనే సమావేశం ఏర్పాటు చేసి తన పథకాన్ని వివరించాడు. దీన్ని పక్కాగా అమలు చేస్తే రూ.50 లక్షలు చెల్లిస్తానని చెప్పిన విక్రమ్ అడ్వాన్స్‌గా గోవింద్‌కు రూ.5 లక్షలు చెల్లించాడు. ఈ పని చేయడానికి గోవింద్ తనకు పరిచయస్తుడైన కదిరి వాసి ఎస్.నందకుమార్‌ను సంప్రదించాడు. పథకాన్ని అతడికి వివరించిన గోవింద్ అడ్వాన్స్‌గా రూ.3.5 లక్షలు చెల్లించాడు.

విక్రమ్ ఇంటికి వచ్చి కలిసిన నంద..

నందను మేలో సిటీకి తీసుకొచ్చిన గోవింద్ అతడిని విక్రమ్‌కు పరిచయం చేశాడు. ప్లాన్ అమలుకు అంగీకరించిన నంద తన స్వస్థలానికి వెళ్లి అనువైన వ్యక్తుల కోసం గాలించాడు. ఈ నేపథ్యంలోనే తన స్నేహితుడైన కదిరి వాసి కె.బాబుజాన్ ద్వారా అదే ప్రాంతానికి చెందిన షేక్ అహ్మద్ పరిచయమయ్యాడు. ఇతడికి రూ.5 లక్షలు చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఇతడి స్నేహితుడైన తాహెర్ ఆ ప్రాంతంలో చికెన్‌షాపు నిర్వహిస్తుంటాడు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో చికెన్ దుకాణం నిర్వహించే రయీస్‌ఖాన్‌తో అతనికి పరిచయం ఉంది. గతంలో వీరిద్దరూ కలుసుకున్నప్పుడు అవసరమైతే తమ ప్రాం తం నుంచి అక్రమ ఆయుధాలు సమకూర్చుతానంటూ రయీస్ చెప్పాడు. దీంతో అక్కడి నుంచే ఆయుధం తెచ్చుకోవాలని నిర్ణయించుకున్నారు. తమ ప్లాన్ విషయాన్ని నంద బాబూ జాన్‌తో పాటు తన స్నేహితుడైన కదిరికి చెందిన వెంకట రమణ అలియాస్ చిన్నాకు చెప్పాడు.

ఆయుధం 20 రోజుల నుంచీ విక్రమ్ వద్దే..

గత నెల 6న నంద నుంచి రూ.1.9 లక్షలు తీసుకున్న అహ్మద్, బాబూజాన్, చిన్నా హైదరాబాద్ నుంచి విమానంలో ఇండోర్ వెళ్లారు. అక్కడ రయీస్‌ను కలిసి రూ.30 వేలు చెల్లించి ఆయుధం, తూటాలు తీసుకున్నారు. తిరిగి వచ్చేప్పుడు మిగిలిన ఇద్దరూ విమానంలోనే రాగా.. చిన్నా, రయీస్ స్నేహితుడైన జావేద్ బస్సులో హైదరాబాద్ వచ్చారు. బాలానగర్‌లో వీరిని కలిసిన విక్రమ్.. ఆయుధంతో పాటు తూటాలను ఇంటికి తీసుకువచ్చి ప్లాన్ అమలయ్యే రోజు వరకు భద్రంగా దాచాడు. మధ్యలో నంద పుట్టపర్తి వెళ్లిపోవడంతో.. గత నెల 17న అక్కడకు వెళ్లిన విక్రమ్ అతడిని కలసి వచ్చాడు. గత నెల 21న నంద, చిన్నా, బాబూజాన్, షేక్ అహ్మద్ సిటీకి వచ్చి విక్రమ్ ఇంట్లోనే అతడిని కలసి పథకంపై చర్చించారు. 23న కదిరి వెళ్లిపోయిన నంద, షేక్ అహ్మద్ కాల్పుల తర్వాత పారిపోవడానికి అనువుగా ఉండేందుకు గోవింద్‌ని ఓ బైక్ కావాలని అడిగారు. అతడు ఓ వ్యక్తి నుంచి రూ.30 వేలకు బైక్ ఖరీదు చేసి ఇవ్వగా.. ఆ మరుసటి రోజు దీన్ని తీసుకుని అహ్మద్ హైదరాబాద్ వచ్చి సికింద్రాబాద్‌లోని రాయల్ లాడ్జిలో బస చేశాడు. 25న బాబూజాన్ స్నేహితుడు గౌస్‌తో కలసి చంద్రాయణగుట్ట వెళ్లిన అహ్మద్ బైక్ ఇంజన్, ఛాసిస్ నంబర్లు కనిపించకుండా తుడిచి వేయించాడు.

బుధవారమే ప్లాన్ అమలు కావాల్సింది..

వాస్తవానికి గత బుధవారమే ప్లాన్ అమలు కావాల్సి ఉంది. ఆ రోజే సిటీకి వచ్చిన నంద మిగిలిన నిందితులు గౌస్, బాబూజాన్‌తో కలసి తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో విక్రమ్ ఇంటికి వచ్చాడు. గౌస్, చిన్నా ఇంట్లోకి వచ్చి డ్రాయింగ్ రూమ్‌లో కాల్పులు జరపాలని, అహ్మద్ ద్విచక్ర వాహనంపై బయట వేచి ఉండాలని, కాల్పుల తర్వాత కాస్త దూరంలో వేచి ఉండే నంద, బాబూజాన్‌లతో కలసి వారి కారులో పారిపోవాలని నిర్ణయించుకున్నారు. అయితే భయాందోళనకు గురైన అహ్మద్ ద్విచక్ర వాహనం తీసుకుని రాకపోవడంతో పథకం అమలు వాయిదా పడింది. దీంతో నిందితుల బసను విక్రమ్ తన ఇంటి సమీపంలోనే ఉన్న 'తేజ నివాస్'గెస్ట్‌హౌస్‌కు మార్చాడు. ఆ రోజు సమావేశమైన నిందితులు ప్లాన్ అమలు చేయడం సాధ్యంకాదని భావించి విరమించుకోవాలనుకున్నారు. ఆపై ప్లాన్ మార్చిన నంద షేక్.. అహ్మద్ ద్వారా రయీస్‌ను పిలిపించాడు. 27వ తేదీ ఉదయం బస్సులో వచ్చిన అతడిని అహ్మద్ ఎర్రగడ్డలోని హోటల్ సన్మాన్‌లో ఉంచాడు.

సినిమా స్టైల్‌లో స్కెచ్..

అతడు సినిమాలో చూపినట్లు 'సెల్ఫ్ స్కెచ్' వేసుకున్నాడు విక్రమ్‌గౌడ్. ఈ పథకం వేసిన నాటి నుంచి విక్రమ్ దాన్ని ఎప్పుడు అమలులో పెట్టేద్దామా అనే ఉద్దేశంతో ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే తీవ్ర అసహనంతో గడిపినట్లు వెల్లడైంది. నంద మినహా మరెవరికీ నేర చరిత్ర లేదు. అంతా కొత్త వారిని ఎంపిక చేసుకుని, డబ్బు ఆశ చూపి తన పథకాన్ని అమలులో పెట్టాలని విక్రమ్ ఆదుర్దా ప్రదర్శించాడు. ఈ ఆపరేషన్ కోసం విక్రమ్ రూ.14.5 లక్షల వరకూ ఖర్చు పెట్టాడు. నిందితులతో సంప్రదింపులకు విక్రమ్ తన సెల్‌ఫోనే వాడాడు. పోలీసుల దర్యాప్తులో విక్రమ్ కాల్ డేటా ఆధారంగానే సగం చిక్కుముడి వీడింది. నిందితుల నంబర్లు పరిగణనలోకి తీసుకున్న పోలీసులు వారి కోసం గాలించారు. అనేక సార్లు నిందితుల్ని ఇంటికి తీసుకువెళ్లడంతో వారిని పనిమనిషి, వాచ్‌మెన్ చూశారు.

విషయం తెలుసుకున్న నంద కదిరి నుంచి నేరుగా గెస్ట్‌హౌస్‌కు వచ్చాడు. కొంత సేపటికి విక్రమ్ కూడా అక్కడికి చేరుకున్నాడు. అర్ధరాత్రి 1.45 గంటలకు నంద, అహ్మద్, రయీస్‌లను తన కారులో ఎక్కించుకున్న విక్రమ్ కాల్పుల తర్వాత పారిపోవాల్సిన రూట్ చూపిస్తూ రెండు సార్లు తిప్పాడు. 2.30 గంటల ప్రాంతంలో వారితో కలసి ఇంటి వద్దకు వచ్చినా.. కాస్త దూరంలో మిగిలిన వారిని దింపి విక్రమ్ ఒక్కడే కారులో వచ్చాడు. గేట్ తాళం వేయొద్దని వాచ్‌మన్‌కు చెప్పి 10–15 నిమిషాల తర్వాత వారిని పిలిపించాడు.

కాల్చేందుకు అంగీకరించిన రయీస్..

కాల్పులు జరగబోయే గదిలోనే సమావేశమయ్యారు. ఆయుధం తీసుకొచ్చి వీరికి అప్పగించిన విక్రమ్ తనపై రయీస్ 3 రౌండ్లు కాల్చాలని, అహ్మద్ మాత్రం బైక్‌పై బయట వేచి ఉండాలని చెప్పాడు. అప్పుడే నందకు మరో రూ.4 లక్షలు చెల్లించిన విక్రమ్.. ఆపరేషన్‌లో తనకు ప్రాణనష్టం వాటిల్లితే మిగిలిన మొత్తం మీకు రాదని, జాగ్రత్తగా చెయ్యాలని చెప్పాడు. ఇలా కాల్పులు అమలు కాగా.. పారిపోతూ రయీస్ తుపాకీని కొత్త చెరువులో పారేసి.. కొద్దిదూరంలో వాహనాన్నీ వదిలేసి అంతా పారిపోయారు.

ఆయుధం స్వాధీనం

విక్రమ్‌తో పాటు నంద, అహ్మద్, రయీస్, బాబూజాన్, గోవింద్, చిన్నా, గౌస్‌లను నిందితులుగా చేర్చారు. బుధవారం నాటికే ఈ కేసులో ఐదుగురు నిందితుల్ని అదుపులోకి తీసుకున్నారు. రయీస్‌ను ఇండోర్‌లో పట్టుకోగా.. మిగిలిన వారిని వేర్వేరు చోట్ల అదుపులోకి తీసుకున్నారు. చిన్నా, గౌస్ పరారీలో ఉన్నారు. పరోక్షంగా సహకరించిన ప్రసాద్, తాహెర్, జావేద్ సైతం నిందితులే అని పోలీసులు చెబుతున్నారు. విక్రమ్ భార్య షిపాలీ తన భర్త చెప్పిందే తమకు చెప్పారని, కేసులో ఆమె ప్రమేయం ఇప్పటి వరకు బయటపడలేదని పోలీసులు వివరిస్తున్నారు. ఈ కేసులో కీలకమైన ఆయుధాన్ని కొత్త చెరువు నుంచి భారీ అయస్కాంతాల సాయంతో బుధవారం ఉదయం రివకరీ చేశారు.

పరిస్థితి పట్టించుకోని రయీస్..

కాల్పులకు కొన్ని నిమిషాల ముందు తనపై మూడు రౌండ్లు కాల్చాలంటూ విక్రమ్ చెప్పాడు. దీంతో రయీస్ తొలితూటాను విక్రమ్ కుడిచేయి ఎత్తిపెట్టి కాల్చాడు. ఆ దెబ్బకు తేరుకోలేకపోయిన విక్రమ్.. రెండో చెయ్యి ఎత్తలేకపోతున్నా పట్టించుకోని రయీస్ శరీరానికి అనుకుని ఉన్న ఎడమ చేతిపై కాల్చాడు. ఈ తూటానే పక్కటెముకల ద్వారా వెన్నుముక వరకు వెళ్లడంతో విక్రమ్ సోఫాలో కుప్పకూలిపోయాడు. దీన్ని పట్టించుకోని రయీస్... మూడో తూటా కాల్చడానికి సిద్ధమయ్యాడు. గన్ స్ట్రక్ కావడంతో అది సాధ్యం కాలేదు. ఈ తూటా పేల్చి ఉంటే విక్రమ్ బతికే అవకాశాలు తక్కువయ్యేవని పోలీసులు చెప్తున్నారు.

అనుమానాస్పద పార్శిళ్లపై నజర్

- రామానాయుడు స్టూడియోలో తనిఖీ
- పార్శిల్‌లో వెన్నునొప్పి పరికరం ఉండటంతో వెనుదిరిగిన అధికారులు

సాక్షి, హైదరాబాద్: డ్రగ్స్ కేసులో పలువురికి నోటీసులిచ్చి విచారణ పూర్తి చేసిన సిట్ తాజాగా అనుమానాస్పద పార్శిళ్లపై దృష్టి సారించింది. పోస్టల్, కొరియర్ సంస్థల ద్వారా వస్తున్న అనుమానిత పదార్థాలు, వస్తువులు కస్టమర్లకు చేరుతున్నట్లు సిట్ గుర్తించింది. ఎల్ఎస్‌డీ, ఎండీఎంఏ వంటి డ్రగ్స్ కూడా ఇలాగే సినీ ప్రముఖులతో పాటు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, విద్యార్థులకు చేరాయని ఇప్పటికే ఆధారాలతో నిరూపించింది. పోస్టల్ శాఖతో పాటు పలు ప్రముఖ కొరియర్ సంస్థలతో నిఘా పటిష్టం చేయాలని నిర్ణయించింది. రాష్ట్రంలోకి డ్రగ్స్ రాకుండా అడ్డుకునేందుకు నియంత్రణ చర్యలు చేపట్టామని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తెలిపింది. వివిధ దేశాల నుంచి విమాన సర్వీసుల్లోని కార్గోల ద్వారా వస్తున్న డ్రగ్స్‌ను అరికట్టేందుకు ఇన్‌ఫార్మర్ వ్యవస్థను కూడా పటిష్ట పరుచుకున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ వ్యవస్థ నుంచి అందుతున్న సమాచారంతో మంగళవారం ముంబై నుంచి వచ్చిన దక్షిణాఫ్రికా వాసి నుంచి 10 గ్రాముల కొకైన్ తోపాటు ఎల్ఎస్‌డీ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకు న్నామని వెల్లడించారు. అలాగే సెంట్రల్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్, డిటెక్టివ్ రెవెన్యూ ఇంటెలి జెన్స్, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో సహకారం తో డ్రగ్స్ ముఠాలపై ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించే యోచనలో ఉన్నట్టు కీలక అధికారి ఒకరు తెలిపారు.

డ్రగ్స్ కాదు.. వెన్నునొప్పి పరికరం!

ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు బుధవారం ఫిల్మ్‌నగర్‌లోని రామానాయుడు స్టూడియోలో 3 గంటల పాటు తనిఖీ చేశారు. విదేశాల నుంచి వచ్చిన పార్శిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ పార్శిల్‌లో వెన్నునొప్పికి సంబంధించిన పరికరముందని ఇన్‌స్పెక్టర్ కనకదుర్గ తెలిపారు. పార్శిల్ తన కుమారుడు, హీరో రానాకు వచ్చిందని, అది వెన్నునొప్పికి సంబంధించిన పరికరమని నిర్మాత సురేశ్‌బాబు మీడియాకు వివరించారు.

మళ్లింపు జలాలపై చర్చలు

కృష్ణా బోర్డు చైర్మన్‌తో బజాజ్ కమిటీ సమావేశం

సాక్షి, హైదరాబాద్: పట్టిసీమ, పోలవరం ద్వారా గోదావరి బేసిన్ నుంచి కృష్ణా బేసిన్‌కు తరలిస్తున్న మళ్లింపు జలాలపై కేంద్ర జల వనరుల శాఖ నియమించిన ఏకే బజాజ్ కమిటీ నేతృత్వంలోని కమిటీ ఢిల్లీలో బుధవారం కీలక సమావేశం నిర్వహించింది. కేంద్ర జల వనరుల శాఖ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఏకే బజాజ్‌తో పాటు సభ్యులు డీకే మెహతా, ఆర్పీ పాండే, ప్రదీప్ కుమార్ శుక్లా, ఎస్.ఎన్.రాయ్‌తో కేఆర్ఎంబీ చైర్మన్ శ్రీవాత్సవ భేటీ అయ్యారు. కృష్ణా డెల్టాకు మళ్లించే గోదావరి జలాలకుగానూ కృష్ణా జలాల్లో ఎగువ రాష్ట్రాలకు వాటాలు తేల్చడం, ఉమ్మడి ప్రాజెక్టుల నిర్వహణపై నియమావళి రూపొందించే అంశాలపై ప్రధానంగా చర్చిం చారు. ఈ సందర్భంగా మళ్లింపు జలాలపై తెలుగు రాష్ట్రాలు వినిపిస్తున్న వాదనలను కృష్ణా బోర్డు చైర్మన్ కమిటీ సభ్యులకు వివరించారు.

అన్నీ తప్పుడు ఆరోపణలు

▶ మొదటి పేజీ తరువాయి

డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి చెప్పారన్నారు. సేల్ లేదా అగ్రిమెంట్ డీడ్ లేని వాటికి, ఆర్అండ్‌డీ లేని వాటికి అనుబంధ గుర్తింపు ఇవ్వాలని ఆయన చెప్పలేదన్నారు.

ఈసారి ఎన్‌రోల్‌మెంట్ పెరిగింది..

రాష్ట్రంలో నారాయణ, శ్రీచైతన్య విద్యా సంస్థలకు చెందిన 29 కార్పొరేట్ కాలేజీలకు ఈసారి అనుబంధ గుర్తింపు ఇవ్వలేదని అశోక్ వెల్లడించారు. నారాయణ విద్యా సంస్థలకు చెందిన 13 కాలేజీలు, శ్రీచైతన్య విద్యా సంస్థలకు చెందిన 16 కాలేజీలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించాయ న్నారు. మౌలిక సదుపాయాలు లేకపోవడం, ల్యాబ్‌లు లేకపోవడం, అనుమతి లేకుండా అదనపు సెక్షన్లు కొనసాగించడం వంటి తప్పిదాలకు పాల్పడ్డాయన్నారు. విజిలెన్స్ విచారణలో ఇది బయట పడటంతో వారికి నోటీసులు ఇచ్చినట్టు పేర్కొన్నారు. నారాయణ విద్యా సంస్థకు చెందిన కాలేజీలకు రూ.62.72 లక్షలు, శ్రీచైతన్య కాలేజీలకు రూ.1.04 కోట్ల జరిమానా విధించినట్టు చెప్పారు. ఆ జరిమానాను ఆ కాలేజీలు చెల్లించలేదని, అందుకే అనుబంధ గుర్తింపు ఇవ్వలేదని, ప్రవేశాలకు లాగిన్ ఐడీ ఇవ్వలేదని వివరిం చారు. జరిమానా చెల్లిస్తేనే వాటికి అనుబంధ గుర్తింపు ఇస్తామని చెప్పారు. ఈ నెల 10లోగా ఆయా కాలేజీలు జరిమానా చెల్లించాలని, లేదంటే కఠిన చర్యలు చేపడతామన్నారు. ఇప్పటికే ఆయా కాలేజీల్లో విద్యార్థులు చేరిన విషయాన్ని విలేకరులు ప్రస్తావించగా.. అవసరమైతే ఆయా విద్యార్థులను ప్రభుత్వ కాలేజీల నుంచి పరీక్ష లకు అనుమతిస్తామన్నారు. ఈసారి ప్రభుత్వ కాలేజీల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పెరిగిం దని, సంఖ్య 98 వేలు దాటిందని చెప్పారు. ఎన్‌రోల్‌మెంట్ 2014లో 60 వేలు ఉండగా.. 2015లో 80 వేలకు, 2016లో 92 వేలకు చేరిందన్నారు. ఈ ఏడాది మరింత పెరిగిందన్నారు. ప్రభుత్వ కాలేజీల్లో ఉచిత విద్యతోపాటు అన్ని సదుపాయాలు కల్పించడం ద్వారా ఇది సాధ్యమైందన్నారు. వచ్చేనెల నుంచి ప్రభుత్వ కాలేజీల్లో డిజిటల్ బోధన, వర్చువల్ తరగతుల నిర్వహణను చేపడతామన్నారు.

ఔట్‌సోర్సింగ్ సిబ్బంది విలీనంపై స్టే

▶ మొదటి పేజీ తరువాయి

పిల్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యంపై ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం మరోసారి విచారణ జరిపింది.

ప్రభుత్వం అండతో దొడ్డిదారి నియామకాలు..

పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది సరసాని సత్యంరెడ్డి వాదనలు వినిపిస్తూ... కాంట్రాక్టు ఎంప్లాయిస్ సర్వీసుల్ని క్రమబద్ధీకరణ చేయొద్దని గతంలో హైకోర్టు పేర్కొంటే.. విద్యుత్ సంస్థలు విలీనం (అబ్జార్బ్) అనే పద ప్రయోగంతో క్రమబద్ధీకరణ చేశాయన్నారు. జూన్ 29న జరిగిన విచారణ సమయంలో విద్యుత్ సంస్థల తరఫు న్యాయవాది.. క్రమబద్ధీకరణ ప్రక్రియకు చాలా సమయం ఉందని, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సర్వీసుల పరిశీలన నిమిత్తమే కమిటీలను ఏర్పాటు చేశామేగానీ ఇప్పటికిప్పుడు క్రమబద్ధీకరణ జరగబోదని ఇచ్చిన హామీని గుర్తు చేశారు. కానీ అందుకు భిన్నంగా దాదాపు 21 వేల మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సర్వీసుల్ని క్రమబద్ధీకరించారని ఆయన ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కార్మిక సంఘాల సమాఖ్యతో రాజీ ప్రయత్నాలు జరుగుతున్నాయని, అవి ఓ కొలిక్కి వచ్చాకే విలీన నిర్ణయంపై బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఆమోదం తెలుపుతారని చెప్పినట్లు గత విచారణలో హైకోర్టుకు విద్యుత్ సంస్థలు చెప్పిన దానికి భిన్నంగా పరిణామాలు ఉన్నాయని చెప్పారు. విద్యుత్ సంస్థల తీరు వల్ల నిరుద్యోగుల ఆశలు అడియాశలు అయ్యాయన్నారు. ప్రభుత్వం అండతో విద్యుత్ సంస్థలు దొడ్డిదారిన నియామకాలు చేశాయన్నారు. గతేడాది డిసెంబర్ 4వ తేదీకి ముందు నుంచి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పనిచేస్తున్నారని, వీరికి విద్యుత్ సంస్థలతో సంబంధమే లేదన్నారు. వారిని కాంట్రాక్ట్ ఏజెన్సీలే నియమించుకున్నాయి తప్ప విద్యుత్ సంస్థలు కాదని వివరించారు.

దోపిడీని అడ్డుకునేందుకే...

కాంట్రాక్ట్ ఏజెన్సీలు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను దోపిడీ చేస్తున్నాయని ఏజీ ప్రకాశ్‌రెడ్డి ధర్మాసనానికి తెలిపారు. ఈ దోపిడీకి అడ్డుకట్ట వేసేందుకే ఆ ఉద్యోగులను విలీనం చేసుకుంటున్నామని చెప్పారు. 20,903 మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసుల్ని క్రమబద్ధీకరించాలని విద్యుత్ సంస్థలు నిర్ణయం తీసుకున్నాయని తెలిపారు. వీరిలో గత మూడేళ్లుగా పని చేస్తున్న 3 వేల మందితోపాటు పదేళ్లకు పైబడి పనిచేస్తున్న వారూ ఉన్నారని చెప్పారు. వీరికి రూ.22 వేలు, రూ.18 వేలు, రూ.15 వేలు, రూ.13 వేల చొప్పున నాలుగు గ్రేడ్లలో వేతనాలు చెల్లిస్తున్నారన్నారు. ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ, ఇతర విద్యార్హతలున్న వీరంతా రెగ్యులర్ ఉద్యోగుల్లాగే రోజుకు 8 గంటల చొప్పున విధులు నిర్వహిస్తున్నారని కోర్టుకు నివేదించారు. ఇకపై తెలంగాణ ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ నియామకాలు చేపట్టబోదని ఏజీ వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం, విలీనం పేరుతో ఇలా మూకుమ్మడిగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించడం సరికాదని వ్యాఖ్యానించింది. ఇది సుప్రీంకోర్టు చెప్పినట్లు దొడ్డిదారి నియామకమే అవుతుందని వ్యాఖ్యానిస్తూ.. ఔట్‌సోర్సింగ్ సిబ్బంది విలీన ప్రక్రియను చేపట్టొద్దని విద్యుత్ సంస్థలను ఆదేశించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలంటూ విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

విలీనాన్ని ఎలా సమర్థించుకుంటారు?

ఈ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ.. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల విలీనాన్ని ఎలా సమర్థించుకుంటారో చెప్పాలని అడ్వకేట్ జనరల్ (ఏజీ)ని కోరింది. ఎన్ని సంవత్సరాల నుంచి సేవలందిస్తున్న వారిని విలీనం చేసుకుంటున్నారని, 2016 డిసెంబర్ 4వ తేదీని కటాఫ్ తేదీగా నిర్ణయించడానికి కారణాలు ఏమిటని ప్రశ్నించింది. ఈ వివరాలన్నీ సమర్పించేందుకు ఏజీ స్వల్ప వాయిదా కోరడంతో ధర్మాసనం అందుకు అంగీకరిస్తూ తిరిగి సాయంత్రం నాలుగు గంటలకు విచారణను ప్రారంభించింది.

సాక్షి
గురువారం, ఆగస్టు, 3


గ్యాస్ బాంబు!

ఉరుము లేకుండా పడిన పిడుగులా వంటగ్యాస్ సిలెండర్ల సబ్సిడీకి భవిష్యత్తులో మంగళం పాడదల్చుకున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. పెట్రోల్‌పైనా, డీజిల్‌పైనా ధరల నియంత్రణ వ్యవస్థను ఎత్తేసినట్టే ఇకపై వంటగ్యాస్‌పై కూడా తొలగించబోతున్నట్టు తెలిపింది. వాస్తవానికి నిరుడు జూలైలోనే సబ్సిడీ సిలెండర్ ధరను నెలకు రూ. 2 చొప్పున పెంచమని చమురు సంస్థలను కేంద్రం ఆదేశించింది. దాన్ని ఇప్పుడు నెలకు రు. 4 చేసింది. సబ్సిడీ పూర్తిగా పోయేవరకూ లేదా వచ్చే ఏడాది మార్చి వరకూ ఇలా పెంచుకుంటూ పోవాలని కూడా కోరింది. ఒక్కసారిగా ధర పెంచితే అందువల్ల జనంలో ఎలాంటి స్పందన వస్తుందో ప్రభుత్వాలకు అర్థమై చాలా కాలమైంది. యూపీఏ ప్రభుత్వ హయాంలోనే ఈ 'కాలజ్ఞానం' మొదలైంది. 2010లో తొలిసారి పెట్రోల్ ధరపై నియంత్రణ ఎత్తేసింది. సామాన్యుల జీవితాలతో ముడిపడి ఉండే డీజిల్, వంటగ్యాస్, కిరోసిన్‌ల జోలికి మాత్రం వెళ్లబోమని వాగ్దానం చేసింది. 2013లో ఆ వాగ్దానాన్ని ఉల్లంఘించి డీజిల్‌పై 'పాక్షికం'గా నియంత్రణ ఎత్తేస్తున్నట్టు ఆనాటి కేంద్ర ఆర్థికమంత్రి చిదంబరం ప్రకటించారు. ఎన్‌డీఏ సర్కారు వచ్చాక 2014లో ఆ ముచ్చట కూడా ముగిసిపోయింది. ఈసారి వంటగ్యాస్ వంతు వచ్చింది. ముందూ మునుపూ కిరోసిన్‌ను సైతం ధరల నియంత్రణ వ్యవస్థ నుంచి తొలగించినా ఆశ్చర్యం లేదు.

నిరుడు మే నెలలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన(పీఎంయూవై) పథకాన్ని కేంద్రం ప్రారంభించింది. దారిద్ర్య రేఖకు దిగువునున్న కుటుంబాలకు మహిళల పేరిట ఉచితంగా 5 కోట్ల వంటగ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలన్నది ఈ పథకం లక్ష్యం. ఇప్పటికే ఈ పథకంలో 2.5 కోట్ల మంది మహిళలు వంటగ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారని గణాంకాలు చెబుతున్నాయి. సంప్రదాయ పొయ్యిల వల్ల వాతావరణ కాలుష్యం, మహిళల ఆరోగ్యం దెబ్బతినడం వగైరా జరుగుతున్నాయి గనుక ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వం చెప్పింది. నిజానికి యూపీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడానికి తోడ్పడిన అంశాల్లో ఉచిత వంటగ్యాస్ కనెక్షన్ల అంశం కూడా ప్రధానమైదని అంటారు. ఈ పథకం కింద వంటగ్యాస్ కనెక్షన్ లభించిన కుటుంబాలు సెక్యూరిటీ డిపాజిట్‌గానీ, కనెక్షన్‌కి సంబంధించిన ఇతర చార్జీలుగానీ చెల్లించనవసరం లేదు. మొదటి సిలెండర్ ధరనూ, స్టౌ ధరనూ వాయిదాల్లో కట్టొచ్చునన్న నిబంధన కూడా ఉంది. కనుక ఉచిత వంటగ్యాస్ కనెక్షన్లు చాలా కుటుంబాలే తీసుకున్నాయి. కానీ రెండో సిలెండర్ నుంచి వాయిదాల పద్ధతి ఉండదు. పర్యవసానంగా కనెక్షన్ తీసుకున్నవారిలో చాలామంది కొత్త సిలెండర్ కోసం రాలేదని ఒక సర్వేలో తేలింది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారు సబ్సిడీ సిలెండర్ ధర రూ. 450 చెల్లించలేని స్థితిలో ఉన్నారని దీన్నిబట్టే అర్థమవుతోంది. ఇప్పుడు ఆ సబ్సిడీని కాస్తా ఎత్తేస్తే సహజంగానే ఆ ధర మరింత పెరుగుతూ పోతుంది. ఏతావాతా అలాంటి కుటుంబాలన్నీ వంటగ్యాస్ సౌకర్యానికి దూరం కాక తప్పదు.

ఆర్థిక సంస్కరణలు మొదలైనప్పటినుంచీ సంక్షేమ భావన క్రమేపీ కొడిగడుతోంది. దేనికైనా 'తగిన ధర' చెల్లించి తీసుకోవాల్సిందేనని ప్రభుత్వాలు భావిస్తున్నాయి. ఆ లెక్కన చూస్తే వంటగ్యాస్ జోలికి ప్రభుత్వాలు చాలా ఆలస్యంగా వచ్చినట్టే లెక్క. దేశంలో సబ్సిడీ సిలెండర్లు ఉపయోగించే వారి సంఖ్య 18.11 కోట్లు. సబ్సిడీయేతర సిలెండర్ల వినియోగదారులు 2.66 కోట్లున్నారు. అసలు వంటగ్యాస్‌లో సబ్సిడీ, సబ్సిడీయేతర తరగతుల్ని తీసుకొచ్చింది యూపీఏ సర్కారే. రెండింటికీ రెండు రకాల ధరలు నిర్ణయించి... పెంచినప్పుడు చెరో రకంగా పెంచుతూ జనాన్ని అయోమయంలోకి నెట్టడం అప్పుడే మొదలైంది. వంటగ్యాస్ కనెక్షన్లలో 89 శాతం మంది ఏడాదికి 9 సిలెండర్లు మాత్రమే వాడతారని... తాము వారి జోలికి పోకుండా అంతకుమించి వాడేవారిపై భారం పడేలా పదో సిలెండర్ నుంచి సబ్సిడీని తీసేస్తున్నట్టు ఆనాటి ప్రభుత్వం చెప్పింది. దీని ప్రభావమేమిటో త్వరలోనే వారికి అర్థమైంది. కాంగ్రెస్‌పై ప్రజల్లో ఆగ్రహావేశాలు రగిలాయి. దాంతో 2014 ఎన్నికలకు ముందు దాన్ని కాస్తా సవరించారు. ఏడాదికి 12 సిలెండర్లను సబ్సిడీపై ఇవ్వాలని నిర్ణయించినట్టు ప్రకటించారు. నిజానికి అంతర్జాతీయ మార్కెట్‌లో మూడేళ్లక్రితం చమురు, గ్యాస్ ధరలు గణనీయంగా తగ్గాయి. నిరుడు ఇందులో స్వల్ప పెరుగుదల కనిపించినా అది 2014కి ముందున్న ధరలతో పోలిస్తే చాలా తక్కువే. నిజానికి దీన్ని ఆసరా చేసుకునే ప్రస్తుతం వంటగ్యాస్‌కిచ్చే సబ్సిడీని భవిష్యత్తులో ఎత్తేయబోతున్నట్టు కేంద్రం ప్రకటించింది. ఉదాహరణకు సబ్సిడీయేతర సిలెండర్ ధర ప్రస్తుతం రూ. 737. 2013లో దాని ధర రూ. 1,250. మళ్లీ అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు పుంజుకుంటే ఇది తారుమారు కావొచ్చు. ఆ పరిస్థితే తలెత్తితే ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.

పేద, మధ్యతరగతి కుటుంబాలపై పెను ప్రభావం చూపే వంటగ్యాస్ సబ్సిడీ జోలికి వెళ్లడం ధర్మం కాదు. ఇప్పుడు అంతర్జాతీయ మార్కెట్‌లో ధరలు తగ్గాయని సంబరపడి ధరల నియంత్రణ వ్యవస్థ నుంచి వంటగ్యాస్‌ను తొలగిస్తే రేపన్న రోజున పరిస్థితులు వేరే రకంగా ఉండొచ్చు. నిజానికి చమురు సంస్థలపై కేంద్రం విధిస్తున్న అమ్మకం పన్ను, దిగుమతి సుంకం... ఇంకా రాష్ట్ర ప్రభుత్వాలు విధించే వ్యాట్ వగైరాలు లేనట్టయితే పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు ఈ స్థాయిలో ఉండవు. వీటి ధరలు పెంచాల్సి వచ్చినప్పుడల్లా ప్రభుత్వం తామిస్తున్న సబ్సిడీల గురించి మాట్లాడుతుంది తప్ప ఈ పన్నుల ఊసెత్తదు. మన దేశంలో వంటిల్లు భారం మోస్తున్నది మహిళలే. వంటగ్యాస్ సబ్సిడీ తీసేస్తే పేద, మధ్య తరగతి కుటుంబాలకు అది పెను భారమవుతుంది. పర్యవసానంగా ఆ కుటుంబాలు తిరిగి పాత పద్ధతుల్లో పొయ్యి రాజేసుకుంటాయి. అందువల్ల ప్రధానంగా దెబ్బతినేది మహిళల ఆరోగ్యమే. దీన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్రం తన నిర్ణయాన్ని మార్చుకోవాలి.




సుపరిపాలన అంటే సత్వర నిర్ణయాలు తీసుకోవడం అని కాదు. ఆ నిర్ణయాల వెనుక ఉద్దేశాలు కూడా మంచివిగా ఉండటమే కీలకం.

– కోఫీ అన్నన్
ఐక్యరాజ్య సమితి
మాజీ ప్రధాన కార్యదర్శి

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష ఋతువు, శ్రావణ మాసం, తిథి శు.ఏకాదశి సా.4.26 వరకు, తదుపరి ద్వాదశి, నక్షత్రం జ్యేష్ఠ రా.7.06 వరకు, తదుపరి మూల, వర్జ్యం తె.3.48 నుంచి 5.35 వరకు (తెల్లవారితే శుక్రవారం) దుర్ముహూర్తం ఉ.9.58 నుంచి 10.49 వరకు, తదుపరి ప.3.04 నుంచి 3.56 వరకు అమృతఘడియలు ఉ.9.14 నుంచి 10.45 వరకు.

సూర్యోదయం : 5.42
సూర్యాస్తమయం : 6.30
రాహుకాలం : ప 1.30 నుంచి 3.00 వరకు
యమగండం : ఉ.6.00 నుంచి 7.30 వరకు



నమాజ్ వేళలు

ఫజర్	4.38	మగ్రీబ్	6.48
జొహర్	12.22	ఇషా	8.06
అసర్	4.50		

'నర్మదా బచావ్' ఓడిపోలేదు

విశ్లేషణ



యోగేంద్ర యాదవ్

నర్మదా ఉద్యమం ప్రజా కార్యాచరణకు కొత్త వ్యాకరణాన్ని ఆవిష్కరించింది. మన నైతిక ఊహాత్మకతను విస్తరింపజేసి, అభివృద్ధి బాధితులను బాధితులుగా మన చేత గుర్తింపజేసింది. రాజ్యాంగబద్ధమైన మన ప్రజాస్వామ్యంలో మాట్లాడటానికి అర్హతలేని వారికి గొంతునిచ్చింది. మన ప్రజాస్వామ్యాన్ని ప్రజాస్వామీకరించింది. అంతిమ పోరాటంలో అది ఓడిపోతున్నట్టు కనిపించవచ్చు. కానీ అది ఇప్పటికే మనల్నందరినీ గెలుచుకుంది. ఆ ఉద్యమ అపజయాలు మన గతం, విజయాలు మనందరి సమష్టి భవితకు చెందుతాయి.

నర్మదా బచావ్ ఆందోళన్(ఎన్‌బీఏ) అంతిమ పోరాటానికి దిగింది. అలాంటి ఈ సమయంలో నేను ఒక తరం కార్యకర్తలకు ఆదర్శమూర్తి మేధా పాట్కర్ గురించి ఎంతగా ఆలోచిస్తున్నానో, శ్యామా భారత్ గురించి కూడా అంతగా ఆలోచిస్తున్నానని అనుకుంటాను. శ్యామా, ధార్ జిల్లాలోని బిద్వానీ తెహసిల్ పిచ్చోది గ్రామంలోని జాలరి మహిళ.

నర్మదా పోరు చివరి దశలోకి ప్రవేశించింది. సర్దార్ సరోవర్ డ్యాం ప్రతిపాదిత ఎత్తుకు చేరుకుంది. కొందరికి కల, ఇతరులకు పీడకల వంటి ఆ ప్రాజెక్టు వాస్తవమైంది. చివరకు, గేట్లను కూడా మూసేశారు. ఇక రిజర్వాయరు నీటి మట్టం పెరిగి... ప్రభుత్వం ''ప్రాజెక్టు ప్రభావిత ప్రజలు''గా పిలుస్తున్న వారి ఇళ్లూ, వాకిళ్లూ సర్వస్వాన్నీ ముంచేస్తుంది. వారా ప్రాంతాన్ని ఖాళీ చేసి వెళ్లిపోవడానికి పెట్టిన తుది గడువు జూలై 31. ప్రభుత్వం ఇక ఏ రోజునైనా బలవంతంగా వారిని ఖాళీ చేయించడాన్ని ప్రారంభించవచ్చు.

ఇక అంతా ముగిసిపోయినట్టే అనిపించవచ్చు. నర్మదను కాపాడటానికి చేస్తున్న 32 ఏళ్ల చరిత్రాత్మక పోరాటం పూర్తయిందని అనిపించవచ్చు.

వెనకడుగు... కొత్త పోరు

దుస్సాధ్యమైన ప్రతిఘటనా పోరాటాన్ని ఇంకా నడుపుతున్న మేధా పాట్కర్ మీదికి నా ఆలోచనలు పోతున్నాయి. ఖాళీ చేసి వెళ్లాలన్న ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరించి వేలాది కుటుంబాలు ఇంకా తమ ఇళ్లలోనే ఉంటున్నాయి. వందలాది మంది గ్రామస్తులు చివరి దఫా జల సత్యాగ్రహంలో చేరారు. జూలై 27 నుంచి మేధాపాట్కర్ సహా ఓ డజను మంది కార్యకర్తలు చికల్దా గ్రామంలో ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. ఆసియాలో మొట్టమొదట వ్యవసాయం చేసినది ఇక్కడేనని తెలిపే ఆధారాలను పురావస్తు శాస్త్రవేత్తలు కనుగొన్నారని మేధా పాట్కర్ తెలిపారు. ఈ వానా కాలంలోనే బహుశా ఆ గ్రామం సైతం డ్యామ్ రిజర్వాయర్‌లో మునిగిపోతుంది.

ఏళ్ల తరబడి నర్మదా బచావ్ ఆందోళన్‌ను గమనిస్తున్నవారు ఎవరైనా... ప్రతి కొత్త పోరాటమూ ఒక వెనుకడుగేనని గుర్తిస్తారు. మొదట అసలా డ్యామ్‌ను నిర్మించడానికి అనుమతించేది లేదని, దాన్ని అడ్డుకోడానికి చేసిన పోరాటం. తర్వాత డ్యామ్ ఎత్తు గురించి పోరాటం. ఇప్పుడిక ఈ ఆఖరు పోరాటం, డ్యామ్ వల్ల మధ్యప్రదేశ్‌లో నిర్వాసితులైన వారి సహాయ, పునరావాసాల గురించి జరుగుతున్నది. డ్యామ్ నిర్మాణానికి అనుమతినిస్తూ సుప్రీం కోర్టు.. నిర్మాణానికి ముందే ప్రభావిత ప్రజలకు పునరావాసాన్ని కల్పించడం తప్పనిసరి అని షరతును విధించింది. గత కొన్నేళ్లుగా ప్రభుత్వం, పునరావాస షరతులను వేటినీ పరిపూర్తి చేయకుండానే నిర్మాణాన్ని కొనసాగించి, డ్యామ్ ఎత్తును పెంచే మార్గాలను కనిపెట్టింది.

వాగ్దానాల కాలరాచివేత

డ్యామ్ నిర్మాణాన్ని కొనసాగించడంతో పాటూ ప్రభుత్వం వాస్తవాలను తారుమారు చేయడమూ సాగించింది. వాటిని ఎన్‌బీఏ నిర్విరామంగా ఎండగడుతూ వచ్చింది. చాలా వరకు వాగ్దానాలు పరిపూర్తి కాకుండానే మిగిలిపోయాయి. భూమికి బదులుగా భూమి అనే సూత్రాన్ని విడనాడారు. అర్హతగల



చాలా కుటుంబాలకు నగదు పరిహారాన్ని సైతం ఎగవేశారు. ప్రత్యామ్నాయ గృహ వసతి వాగ్దానం కార్యరూపం దాల్చలేదు. ప్రత్యామ్నాయ గృహం వాగ్దానం చివరకు ప్రభుత్వం హడావుడిగా వేసిన రేకుల షెడ్డుకు కుదించుకుపోయింది. రైతులు వాటిలోకి తమ నివాసాన్ని మార్చుకోవాలని ప్రభుత్వం ఆశిస్తోంది. కోర్టు ఆదేశాలను అనుసరించి పునరావాసం పూర్తయ్యేవరకు గేట్లను మూసివేయకూడదని చికల్దాలోని ఆందోళనకారులు, దేశవ్యాప్తంగా ఉన్న వారి మద్దతుదార్లు డిమాండు చేస్తున్నారు. పాలకులు అదేమీ వినిపించుకునే ధోరణిలో లేరని స్పష్టంగానే కనిపిస్తోంది. గుజరాత్ ఎన్నికల్లోగా ప్రాజెక్టు పూర్తయిందని వాళ్లు ప్రకటించుకోవాలి.

ఈ దశలో కోర్టులు దీన్ని అడ్డుకున్నాగానీ, ఆందోళనకారుల ఎజెండా బాగా కుదించుకుపోయిందనే విషయాన్నే అది గుర్తుచేస్తూనే ఉంటుంది. నిరాశావాదులైన పరిశీలకులు నర్మదా ఉద్యమం అసలు లక్ష్యాన్నే కోల్పోయిందని మీకు చెప్పొచ్చు.

ఎనలేని ఉద్యమ విజయాలు

నేను మాత్రం అంగీకరించను. ఈ ఉద్యమం వల్ల నిర్వాసిత ప్రజలకు స్పష్టంగా కళ్లకు కనిపించే పలు లాభాలు సమకూరాయని భావిస్తున్నాను. ఈ పోరాటం, మహారాష్ట్ర, గుజరాత్‌లలో నిర్వాసిత కుటుంబాలకు దేశంలో మనం ఇంతవరకు ఎరుగనంత మంచి పునరావాస ప్యాకేజీని సాధించిపెట్టింది. అంతకు మించి అది 'పర్యావరణ ప్రభావ నివేదిక'ను ప్రభుత్వ విధి విధానాలలో భాగం చేసింది. 2013 భూసేకరణ బిల్లును తెచ్చిన ప్రతిష్ట ఎవరికి చెందుతుంది అనేట్టయితే, నిస్సందేహంగా నర్మదా బచావ్ ఆందోళనకే. ఈ ప్రయోజనాలు కేవలం మన దేశానికే పరిమితం కాలేదు. సర్దార్ సరోవర్ ప్రాజెక్టుకు నిధులను సమకూర్చే బాధ్యతల నుంచి ప్రపంచ బ్యాంకు ఉపసంహరించుకుంది. భారీ డ్యామ్ ప్రాజెక్టులకు ఆర్థికసహాయం అందించడాన్ని సమీక్షించింది.

ఎన్‌బీఏ నిర్వాసితులకు సాధించిపెట్టిన ప్రయోజనాలు ప్రత్యక్షంగా కంటికి కనిపించే వాటి పరిధికి మించి విస్తరించాయి. 'నిర్వాసిత ప్రజలు' అనే వర్గీకరణను తెచ్చినది అనేక విధాలుగా ఎన్‌బీఏనే. సర్దార్ సరోవర్ ప్రాజెక్టుకు ముందు దేశంలో పలు డ్యామ్‌లు వచ్చాయి. భాక్రా డ్యామ్, హిరాకుడ్ డ్యాం వంటివి వాటిలో కొన్ని. చండీగఢ్ నగరం కూడా అలాంటి భారీ ప్రాజెక్టే. ఇవన్నీ భారీ ఎత్తున ప్రజలను విస్థాపితులను చేశాయి.

అయినా, ఈ శరణార్థులకు ప్రభుత్వ పత్రాలలో తప్ప గుర్తింపే లేదు. వారి కడగండ్లు, బాధ, విషాదం సమంజసమైనవిగా పరిగణించేవారే కారు. వారిది దేశ నిర్మాణ ప్రాజెక్టుకు వ్యతిరేకమైన ఆందోళనగా కనిపించేది. మన నైతిక ఊహాత్మకతను విస్తరింపజేసి, అభివృద్ధి బాధితులను బాధితులుగా మన చేత గుర్తింపజేయడం ఎన్‌బీఏ సాధించిన విజయం. అది ఎన్నటికీ నిలిచి ఉండేది. ఎన్‌బీఏ, మనందరికీ పర్యావరణ, జీవావరణ స్పృహ కల్పించిందనడం సర్వసాధారణమే. కానీ అంతకు మించి అది చాలానే చేసింది. మనకు చూపుతున్న అభివృద్ధి నమూనాను... ఆధునికవాద సాంప్రదాయకత మూసల పరిధిని దాటి పునరాలోచించడానికి అది మనల్నందర్నీ ఆహ్వానించింది.

నర్మదా ఉద్యమం ప్రజా కార్యాచరణకు కొత్త వ్యాకరణాన్ని ఆవిష్కరించింది. గాంధేయవాదం ఆకర్షణను కోల్పోతూ, విప్లవ హింస మాత్రమే ఏకైక ప్రత్యామ్నాయంగా అనిపిస్తున్న సమయంలో... మేధాపాట్కర్, ఆమె సహచరులు కలసి అహింసకు కట్టుబడి ఉంటూనే పోరాటం, ప్రతిఘటన అనే రాడికల్ గాంధేయవాదాన్ని పునరుద్ధరించారు. ప్రభుత్వ కార్యాలయాలపై దాడి చేసి, వాటిని ఆక్రమించడం మొదలు నీటిలో నిలబడటం వరకు కొత్త పోరాట రూపాలను ఆవిష్కరించారు. ఇటీవలి కాలంలోని మరే ఉద్యమం కన్నా, ఎక్కువగా ఎన్‌బీఏ పోరాటమే... పాటలు, వాద్య బృందాలు, సినిమాలు, కథలు వగైరా పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలకు విస్తరించడంలో ఆశ్చర్యమేమీ లేదు. పూర్తి డొల్ల రాజకీయాల యుగంలో, ఎన్‌బీఏ మనకు లోతైన రాజకీయాలకు అర్థం చెప్పింది.

'నర్మదా బచావ్' సాధించిన అసలు విజయం

నేను, శ్యామా భారత్ గురించి ఆలోచిస్తున్నాను. గత నెలలో ఎన్‌బీఏ, మా కిసాన్ ముక్తి యాత్రకు బద్వానీ వద్ద స్వాగతం పలికింది. ఆ సందర్భంగానే నేను మొదటిసారిగా ఆమెను కలుసుకున్నాను, ఆమె మాటలు విన్నాను. మా యాత్ర సందర్భంగా ఏర్పాటు చేసిన స్వాగత సభలో శ్యామా మాట్లాడారు. ఆ ప్రాంతపు నిమదీ భాషలో మాట్లాడిన ఆమె ఉపన్యాసాన్ని నేను పూర్తిగా అర్థం చేసుకోలేకపోయాను. అయితే, ఆమె, తన మాటల కంటే బిగ్గరగా మాట్లాడుతుంటే అందులోని ప్రతి మాటా అర్థం చేసుకోవాల్సిన అవసరమే రాలేదు. ఆ సాధారణ గ్రామీణ జాలరి మహిళ భారత రాజ్యాన్ని సవాలు చేయడానికి సాహసించింది. తనను తన ఇంటిని వదిలి పొమ్మనే హక్కు ఎవరిచ్చారని ముఖ్యమంత్రిని, జిల్లా కలెక్టర్‌ను, ఎస్‌డీఎమ్‌ను నిలదీస్తోంది. ఆమె ధిక్కారం తెలుపుతోంది. మూర్తీభవించిన సాహసమై నిలిచింది. నర్మదా బచావ్ ఆందోళన సాధించిన నిజమైన ప్రయోజనం ఆమే.

రాజ్యాంగబద్ధమైన మన ప్రజాస్వామ్యంలో మాట్లాడటానికి అర్హతలేని వారికి ఈ ఉద్యమం గొంతునిచ్చింది. మన ప్రజాస్వామ్యాన్ని అది ప్రజాస్వామీకరించింది. ఎన్‌బీఏ, తన అంతిమ పోరాటంలో ఓడిపోతున్నట్టుగా కనిపించవచ్చు. కానీ అది ఇప్పటికే మనల్నందరినీ గెలుచుకుంది. ఆ ఉద్యమం ఎదుర్కొన్న అపజయాలు మన గతం, విజయాలు మనందరి సమష్టి భవితకు చెందుతాయి.

వ్యాసకర్త స్వరాజ్ అభియాన్, జైకిసాన్ సంస్థల్లో సభ్యుడు
మొబైల్ : 98688 88986 | Twitter: @_YogendraYadav


సైన్సుకు కళలద్దినవాడు

జీవితాంతం తాను నమ్మిన అంశాలకు కట్టుబడి జీవించిన గొప్ప వ్యక్తి, శాస్త్రవేత్త పి.ఎం. భార్గవ. దేశ ప్రజలందరూ శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలన్న భావనను 42వ సవరణ ద్వారా రాజ్యాంగంలోకి చేర్చడంలో కీలకపాత్ర పోషించారు.

కొన్ని విషయాలపై నమ్మకం కలిగి ఉండటం జనసామాన్యులందరికీ ఉండే లక్షణమే. నమ్మిన వాటిని మనసా వాచా.. కర్మేణా ఆచరించే అసమాన్యులు మాత్రం కొందరే! ఈ కొందరిలో ఒక్కడు సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) వ్యవస్థాపకుడు పుష్పమిత్ర భార్గవ. పదేళ్ల వయసులో నేరుగా తొమ్మిదో తరగతిలో చేరి.. 21 ఏళ్లకే రసాయన శాస్త్రంలో స్నాతకోత్తర విద్యను పూర్తి చేయడం ఈయన పదునైన బుర్రకు నిదర్శనమేగానీ.. ఆ తరువాతి కాలంలో శాస్త్రవేత్తగా, విధాన రూపకర్తగా... హేతువాదిగా భార్గవ నిర్వహించిన పాత్రలు ఆయన బహుముఖ ప్రజ్ఞకు అద్దంపట్టేవి.

1946లో 21 ఏళ్ల వయసులో లక్నో విశ్వవిద్యాలయంలో శాస్త్రవేత్తగా ప్రయాణం మొదలుపెట్టిన పి.ఎం. భార్గవ 1950 తరువాత హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (అప్పట్లో సెంట్రల్ లాబొరేటరీస్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్)లో పనిచేశారు. శాస్త్రవేత్తగా విదేశాల్లో ఉండగా కేన్సర్ మందుపై పరిశోధనలు నిర్వహించిన ఈయన సీసీఎంబీ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన విషయం తెలిసిందే. కాలేయ కణాలను పరిశోధనాశాలలో పెంచేందుకు తద్వారా వాటిపై విస్తృత పరిశోధనలు చేసేందుకు వీలు కల్పించే ప్రక్రియను అభివృద్ధి చేసింది కూడా భార్గవనే. అంతేకాకుండా వీర్యంలో ఉండే సెమినల్ ప్లాస్మిన్ అనే పదార్థానికి యాంటీబయాటిక్ లక్షణాలున్నట్టు మొట్టమొదట గుర్తించి దాన్ని వినియోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నించిన శాస్త్రవేత్తగా భార్గవకు అంతర్జాతీయంగా గుర్తింపు ఉంది. వ్యవసాయం మొదలుకొని జీవ, న్యాయశాస్త్రం, ఆరోగ్య రంగాల్లో డీఎన్ఏ ఆధారిత టెక్నాలజీల ఉపయోగాన్ని దాదాపు 20 ఏళ్ల క్రితమే గుర్తించిన భార్గవ వాటికి ప్రాచుర్యం కల్పించేందుకు అసోసియేషన్ ఫర్ డీఎన్ఏ టెక్నాలజీస్ పేరుతో సంస్థను ప్రారంభించారు.

భారత రాజ్యాంగం.. దేశ ప్రజలందరూ శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని తన ఆదేశ సూత్రాల ద్వారా బోధిస్తుంది. అయితే ఇది అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంలో భాగం కాదు.. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా ఈ పదాలు రాజ్యాంగంలోకి చేరడంలో కీలకపాత్ర పోషించిన వ్యక్తి పి.ఎం.భార్గవ. మూఢనమ్మకాలను వ్యతిరేకిస్తూ 1946లోనే అసోసియేషన్ ఆఫ్ సైంటిఫిక్ వర్కర్స్ ఇన్ ఇండియా సంస్థను ఏర్పాటు చేసిన ఆయన సమాజంలో శాస్త్రీయ దృక్పథం లేకపోవడాన్ని తన తుదిశ్వాస వరకూ నిరసిస్తూనే వచ్చారు. ప్రజలపై మతగురువుల ప్రభావం మీద నిరసనగళమెత్తిన భార్గవ దేశంలో శాస్త్రీయ దృక్పథం లేమిని వివరిస్తూ 'ద ఏంజిల్స్, డెవిల్ అండ్ సైన్స్' పేరుతో ఓ పుస్తకాన్ని రాశారు. సొసైటీ ఫర్ ద ప్రమోషన్ ఆఫ్ సైంటిఫిక్ టెంపర్ ద్వారా భారత అంతరిక్ష రంగ పితామహుడు సతీశ్ ధవన్, అబ్దుర్ రెహ్మాన్ వంటి దిగ్గజాలతో కలిసి శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు కృషి చేశారు. 2000లో ఎన్‌డీఏ ప్రభుత్వం విశ్వవిద్యాలయాల్లో జ్యోతిష్యాన్ని ఓ కోర్సుగా ప్రవేశపెట్టాలని ప్రయత్నించడాన్ని గట్టిగా నిరసించిన వ్యక్తి భార్గవ. వేదకాలంలోనే విమానాలున్నాయన్న అంశం 2015 జాతీయ సైన్స్ కాంగ్రెస్‌లో ప్రస్తావనకు వచ్చిన సందర్భంలోనూ.. ఈ ప్రభుత్వానికి సైన్స్ గురించి ఏబీసీడీలూ తెలియవని ఘాటు విమర్శలు చేసిన వ్యక్తిత్వం ఈయన సొంతం. హోమియోపతి వైద్యవిధానం అంతా బోగస్ అని.. ఉబ్బసం వ్యాధికి చికిత్సగా ఇస్తున్న చేపమందులోనూ శాస్త్రీయత లేదని భార్గవ ఎన్నో ఆందోళనలకు నేతృత్వం వహించారు.



పి.ఎం.భార్గవ ప్రవృత్తి రీత్యా శాస్త్రవేత్త అయినప్పటికీ... జన్యుమార్పిడి పంటలను మాత్రం ఆయన గట్టిగా వ్యతిరేకించారు. ఈ విషయంలో ప్రభుత్వ విధానాలను సహేతుకంగా విమర్శించడంలో ఏనాడూ వెనక్కు తగ్గింది లేదు. నేషనల్ నాలెడ్జ్ కమిషన్ వైస్‌చైర్మన్‌గా, నేషనల్ సెక్యూరిటీ అడ్వయిజరీ బోర్డు సభ్యుడిగా.. జన్యుపంటలపై నిర్ణయం తీసుకునే జాతీయ సంస్థ జెనెటిక్ ఇంజనీరింగ్ అప్రైజల్ కమిటీలో సభ్యుడిగా పనిచేసిన భార్గవ భారత్‌లో జన్యుమార్పిడి పంటలకు అనుమతి ఇవ్వకూడదని... కనీసం 15 ఏళ్ల నిషేధం విధించాలని వాదించారు. బయోటెక్నాలజీ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఏర్పాటు కూడా అనైతికమని.. రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించి గట్టిగా వ్యతిరేకించారు.

భారతదేశం స్వాతంత్ర్యం సాధించుకున్న తరువాత శాస్త్ర సాంకేతిక రంగాలు ఎలా అభివృద్ధి చెందాయన్న ఇతివృత్తంతో పి.ఎం. భార్గవ రాసిన పుస్తకం ''ద సాగా ఆఫ్ ఇండియన్ సైన్స్ సిన్స్ ఇండిపెండెన్స్... ఇన్ ఏ నట్‌షెల్'' దేశంలో ప్రభుత్వ రంగంలో ఏర్పాటైన పరిశోధనశాలలు.. వాటి లక్ష్యాలపై చక్కటి దిక్సూచి అనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఇవే కాకుండా శాస్త్రీయ దృక్పథంపై భార్గవ రాసిన కథనాల సంకలనం 'ఏంజిల్స్, డెవిల్ అండ్ సైన్స్' పేరుతో పుస్తక రూపం సంతరించుకుంది. ఎజెండా ఫర్ ద నేషన్: ఆన్ అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ద యూపీఏ గవర్నమెంట్, 'ద టూ ఫేసెస్ ఆఫ్ బ్యూటీ: సైన్స్ అండ్ ఆర్ట్'లతోపాటు భార్గవ అనేక పత్రికల్లో కథనాలు రాశారు.

సృజనాత్మక ఆలోచనలకు... సైన్స్‌కు, కళలకు దగ్గర సంబంధం ఉందని గట్టిగా నమ్మిన వారిలో పి.ఎం.భార్గవ ఒకరు. సీసీఎంబీని సందర్శించిన ప్రతి ఒక్కరికీ అది ఓ శాస్త్ర పరిశోధనాశాలగా కాకుండా ఆర్ట్ మ్యూజియంగానూ గుర్తుండిపోయేందుకు అవకాశాలు ఎక్కువ. జీవ కణాలు మొదలుకొని.. శరీరంలోని అతిసూక్ష్మస్థాయి పదార్థాలు కూడా చిత్రాలు, కుడ్య చిత్రాలు (మ్యూరల్స్) రూపంలో అక్కడ దర్శనమిస్తాయి. సీసీఎంబీ సెంట్రల్ కోర్టులో ఉన్న ఆర్ట్ గ్యాలరీ.. దేశంలో పరిశోధనశాలలో ఏర్పాటైన తొలి గ్యాలరీగా పేరొందింది అంటే కళాపోషకుడిగా భార్గవ ఎలాంటి వారో ఇట్టే అర్థమైపోతుంది. సీసీఎంబీ మొదలైన తొలినాళ్లలో ఎం.ఎఫ్.హుస్సేన్ వంటివారు వచ్చి.. ఒక మ్యూరల్‌ను ఏర్పాటు చేశారు. ఆ తరువాత కూడా భార్గవ వైకుంఠం, హబీబ్ వంటి విఖ్యాత చిత్రకారులతో ఆర్ట్ క్యాంపులు నిర్వహించడంతోపాటు వారు అక్కడ గీసిన పెయింటింగ్స్ అన్నింటినీ సీసీఎంబీ ద్వారానే కొనుగోలు చేసి ప్రదర్శనకు ఉంచేవారు.

సీసీఎంబీ మాజీ డైరెక్టర్ సి.హెచ్.మోహన్‌రావు పేర్కొన్నట్లుగా.. ''జీవితాంతం తాను నమ్మిన అంశాలకు కట్టుబడి జీవించిన గొప్ప వ్యక్తి పి.ఎం.భార్గవ. చురుకైన మేధ.. కరడుకట్టిన హేతువాదం ఆయన వ్యక్తిత్వం''.

గిళియార్ గోపాలకృష్ణ మయ్యా
సాక్షి డిప్యూటీ న్యూస్ ఎడిటర్ | 99121 99375

ఖాండవ దహనం

కాలిపోయిన ఆయా కీలక విభాగాల ఫైళ్లలో ఎంతమంది మహానుభావుల గోత్రాలు శాశ్వతంగా నేలమట్టమయ్యాయో మనకి తెలీదు. అవినీతికి అవకాశాలెక్కువ. నీతికి విస్తృతి తక్కువ.

విశ్లేషణ



గొల్లపూడి మారుతీరావు

చాలా సంవత్సరాల కిందట చెన్నై హైకోర్టులో ఒక కేసు నడిచింది. కేసు ఓడిపోతే గవర్నమెంటుకి మేం 30 లక్షలు కట్టాలి. చేతిలో అంత సొమ్ము లేదు. కేసు త్వరగా పరిష్కారం అయిపోయే సూచనలు కనిపించాయి. నేను కంగారు పడడాన్ని మా న్యాయవాది గ్రహించాడు. కారణం చెప్పాను. ''మరేం ఫర్వాలేదు సార్. కేసుని ఎంతకాలం వాయిదా వేయాలో చెప్పండి''అన్నాడు. నేను తెల్లబోయాను. ''అదెలా సాధ్యం?'' అన్నాను. నవ్వాడు న్యాయవాది. ''ఈ దేశంలో కావలసినన్ని సౌకర్యాలు ఉన్నాయి సార్. కేసు ఆరు నెలలు వాయిదా పడాలా? రెండేళ్లు వాయిదా పడాలా? లేక శాశ్వతంగా నిలిచిపోవాలా? ప్రతి పనికీ రేట్లున్నాయి'' అన్నాడు. ''ఎలా?'' అని తెల్లబోయాను. ''రెండు నెలలు వాయిదా పడాలంటే – కరెక్టుగా డిపార్టుమెంటులో మీ కేసు ఫైలు మాయమయిపోతుంది. మళ్లీ కావలసినప్పుడు కనిపిస్తుంది. మంచి ధర చెల్లిస్తే శాశ్వతంగానూ మాయమయిపోగలదు'' అన్నాడు.

మరో సరదా అయిన కథ. అలనాటి మద్రాసులో 1985 వరకు రచయితలకు, పరిశోధకులకు, జిజ్ఞాసువులకు ఆటపట్టయిన ఒక మార్కెట్ ఉండేది– ఇప్పటి సెంట్రల్ స్టేషన్‌ని ఆనుకుని. దాని పేరు మూర్ మార్కెట్. అక్కడ పుస్తకాల షాపుల్లో – ఆరోజుల్లో దొరకని పుస్తకం లేదు. ఆ షాపుల వాళ్లు తమిళులు. అయినా సంవత్సరాల తరబడి – అనుభవం వల్ల– చాలా విజ్ఞతనార్జించినవారు. వారికి ముద్దుపళని 'రాధికా సాంత్వనము' తెలుసు. 'సూర్యరాయాంధ్ర నిఘంటువు' తెలుసు. నార్ల వెంకటేశ్వరరావు గారిని తెలుసు. ఆరుద్రని తెలుసు. డి. ఆంజనేయులు గారిని తెలుసు. బులుసు వెంకటరమణయ్య గారిని తెలుసు. వీరందరికీ ఆ మార్కెట్ విజ్ఞాన భాండాగారం. అలాగే సైన్స్, ఖగోళ ఇతర విభాగాల ప్రముఖులూ అక్కడ ప్రతిదినం కనిపించేవారు. అదొక విజ్ఞాన కూడలి.

దరిమిలాను సెంట్రల్ స్టేషన్‌లో రద్దీ పెరిగి, దాని విస్తృతి చేయవలసిన అవసరం ఏర్పడింది. ఈ మూర్ మార్కెట్‌ని తొలగించాలని గవర్నమెంట్ నిర్ణయించుకుంది. మేధావులు హాహాకారాలు చేశారు. సంపాదకుని లేఖలు రాశారు. మేయర్‌కి హెచ్చరికలు చేశారు. గవర్నమెంటుకి వారి కిటుకులు వారికి ఉన్నాయి. అప్పటికి కిమ్మనకుండా నోరు మూసుకుంది. 1985 మే 30వ తేదీ అర్ధరాత్రి – నగరం నిద్రిస్తున్నప్పుడు మూర్ మార్కెట్‌లో మంటలు చెలరేగాయి. కోట్ల విలువయిన పుస్తకాలు, షాపులు నేలమట్టమయ్యాయి. అందరూ నిశ్చేష్టులయ్యారు. తెల్లవారే సరికి మూర్ మార్కెట్ లేదు.

ఆ మధ్య హుద్‌హుద్ జల ప్రళయం పెట్టుబడిగా ఎంత మంది రెవెన్యూ అధికారులు ఎన్ని ఫైళ్లను నీటిపాలు చేశారో, తత్కారణంగా ఎంత మంది భూబకాసురులకు కలసి వచ్చిందో ఇప్పుడిప్పుడే కథలు బయటికి వస్తున్నాయి. చాలామంది రెవెన్యూ అధికారుల గోత్రాలు రోజూ పత్రికల్లో వెల్లివిరుస్తున్నాయి. ఎంతోమంది తాసీల్దారుల లీలలు చదువుకుంటున్నాం.

జీవన కాలమ్

దేశంలో ఒక పక్క నితీశ్ కుమార్‌గారి హఠాత్ మానసిక పరివర్తన, నవాజ్ షరీఫ్ సాహెబ్‌గారి హఠాత్ పదవీ చ్యుతి వంటి 'రుచి'కరమయిన వార్తలు చదువుకుంటున్న నేపథ్యంలో – వార్తాపత్రికల్లో ఆరవ పేజీలో అంగుళం మేర ఒక వార్త ప్రచురితమయింది. చాలామంది చూసి ఉండరు. చూసినా పట్టించుకుని ఉండరు. అది– ఢిల్లీ ఖాన్ మార్కెట్‌లోని లోక్‌నాయక్ భవన్‌లో ఘోర అగ్నిప్రమాదం. 26 అగ్ని మాపక దళాలు ఆ మంటల్ని ఆర్పడానికి ప్రయత్నించాయి. అంటే ఆ అగ్నిప్రమాదం ఏ స్థాయిదో అర్థం చేసుకోవచ్చు. ఏమిటి ఈ అగ్నిప్రమాదంలో విశేషం? ఆ లోక్‌నాయక్ భవన్‌లో మన సీబీఐ, ఎన్‌ఫోర్సుమెంట్ విభాగం (అంటే రాబడి పన్ను నిఘా విభాగం), రాబడి పన్ను విభాగం ఉన్నాయి. ఇవన్నీ ఈ దేశపు అవినీతి నిరోధానికి కీలక విభాగాలు.

ఈ అగ్ని ప్రమాదంలో ఎన్ని ముఖ్యమయిన



ఫైళ్లు నాశనమయిపోయాయి?ఎన్ని దొంగ లెక్కల ఫైళ్లు అగ్నికి ఆహుతయ్యాయి? ఎంతమందికి ఈ 'ప్రమాదం' ప్రమోదాన్ని ఇవ్వగలదు? మనకు తెలియదు. ఏ పెద్ద మనుషులు ఈ చక్కని ప్రమాదాన్ని ఎంత ఖర్చుతో నిర్వహించారు? మనదాకా రాదు.

పోనీ, నిజంగా ఎవరి ప్రమేయం లేకుండానే ఈ ప్రమాదం జరిగిందనుకుందాం! రేపు–అతి నిజాయితీపరుడయిన ఏ ఖేమ్కా గారో పెద్ద కుర్చీలో కూర్చుని ''ఫలానా మాల్యాగారి ఫైలు పట్రావయ్యా!'' అంటే, గుమాస్తా చిరునవ్వు నవ్వి, ''అది ఆ మధ్య జూలైలో జరిగిన అగ్ని ప్రమాదంలో కాలిపోయింది సార్!'' అని సెలవివ్వగలడు. ఇచ్చినందుకు ఆయన ఇంటికి ఆ రాత్రి ఓ పెద్ద పార్సిలు మాల్యా గారి శుభాకాంక్షలతో చేరగలదు. ఇది కేవలం నమూనా ఊహ.

కాలిపోయిన ఆయా కీలక విభాగాల ఫైళ్లలో ఎంతమంది మహానుభావుల గోత్రాలు శాశ్వతంగా నేలమట్టమయ్యాయో మనకి తెలీదు. అవినీతికి అవకాశాలెక్కువ. నీతికి విస్తృతి తక్కువ. అందుకనే హిట్లర్ కనిపించినంతగా శిబి చక్రవర్తి వదాన్యత కనిపించదు.

ఫారం - C

(10A మినహాయింపు ఇచ్చిన దానిలో సెక్షన్ 11 క్రింద)

(రూల్ 6/12 చూడండి)

తెలంగాణ ప్రభుత్వం

రెవెన్యూ (భూ. సే.) శాఖ

No. Rev-G10LAG/75/2017-G Section తేది: 31.07.2017

గెజిట్ నం. **54** తేది: 01.08.2017

మహబూబ్‌నగర్ జిల్లా, మహబూబ్‌నగర్ డివిజన్, జడ్చర్ల మండలంలోని పోలేపల్లి గ్రామంలోని 228–13 ఎకరాల మొత్తం విస్తీర్ణం గల భూమి ప్రజోపయోగార్థం పాలమూరు–రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం క్రింద ఉద్దండపూర్ బ్యాలన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం కోసం అవసరమై ఉందని తెలంగాణ ప్రభుత్వం/ కలెక్టర్ భావిస్తున్నారు. అందువలన మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలం, పోలేపల్లి గ్రామం వద్ద పై సదరు ప్రాజెక్ట్ కోసం ప్రామాణిక కొలత 228–13 ఎకరాలు అంటే 92.320 హెక్టార్ల కంటే ఎక్కువ లేదా తక్కువ విస్తీర్ణం గల భూమి అవసరమై ఉన్నదని ప్రకటించడమైనది. సేకరించనున్న ప్రతిపాదిత భూమి సవివరమైన వివరణ దిగువ ఇవ్వబడింది.

ఉద్దండపూర్ బ్యాలన్సింగ్ రిజర్వాయర్

గ్రామం: పోలేపల్లి మండలం: జడ్చర్ల జిల్లా: మహబూబ్‌నగర్

క్ర. సం.	సర్వే నం.	టైటిల్ రకం	భూమి రకం	సేకరణ క్రింద విస్తీర్ణం (ఎకరాలు)	ప్రయోజనం గల వ్యక్తిపేరు మరియు చిరునామా	సరిహద్దులు ఉ	ద	తూ	ప	చెట్లు రకం	నం.	కట్టడాలు రకం	ప్లింత్ ఏరియా
1	771/aa1	పట్టా	మెట్ట	6-36	డి.యాదిరెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి	772	వల్లూర్	770	797	మామిడి, చింత, నిమ్మ, జామ	2,1,1,1		
2	771/aa2	పట్టా	మెట్ట		డి.జనార్ధన్‌రెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి					నిమ్మ, జామ, చింత	1,1,1		
3	771 /aa3	పట్టా	మెట్ట		డి.నర్సింహ్మారెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి					నిమ్మ 2 టేకు, బబుల్	32,2,7		
4	771/a	పట్టా	మెట్ట		డి.చంద్రారెడ్డి తండ్రి పెద్దనర్సింహ్మయ్య					నిమ్మ 2, చింత మామిడి, సేందు, toddy	12,1,1,1,3	tin shed	10x20 feet
5	772 /a	పట్టా	మెట్ట	6-34	దాడి వెంకటయ్య తండ్రి నర్సిములు	795	771	773	796	నిమ్మ, టేకు, బబుల్	32,2,7		
6	772 /aa	పట్టా	మెట్ట		దాడి తిరుపతయ్య తండ్రి నర్సిములు					నిమ్మ, టేకు, బబుల్	30,2,8		
7	772 /e	పట్టా	మెట్ట		దాడి ఆంజనేయులు తండ్రి నర్సిములు					నిమ్మ 1, టేకు, బబుల్	31,2,7		
8	772 /ee	పట్టా	మెట్ట		దాడి నర్సిములు తండ్రి భీమయ్య					మామిడి, నిమ్మ 2 సేందు ఈత	1,1,12,1,1		
9	795	పట్టా	మెట్ట	6-28	ఎం.వెంకటయ్య తండ్రి హన్మయ్య	802	796	772	801				
10	795	పట్టా	మెట్ట		ఎం.రాములు తండ్రి హన్మయ్య								
11	795	పట్టా	మెట్ట		ఎం.శ్రీనివాసులు తండ్రి పెద్దనర్సిములు					మామిడి			
12	795	పట్టా	మెట్ట		జంగిలయ్య తండ్రి వీరయ్య					టేకు, నిమ్మ			
13	795	పట్టా	మెట్ట		వెంకటయ్య తండ్రి వీరయ్య					టేకు, నిమ్మ			
14	795	పట్టా	మెట్ట		నర్సిములు తండ్రి వీరయ్య								
15	795	పట్టా	మెట్ట		యాదయ్య తండ్రి వీరయ్య								
16	795	పట్టా	మెట్ట		కొండయ్య మైబూన్								
17	796	పట్టా	మెట్ట	6-12	అనుపట్టి చిన్నభీమయ్య తండ్రి చిన్నవెంకటయ్య	795	797	795	798	నిమ్మ	1		
18	796	పట్టా	మెట్ట	2-20	రాంచంద్రమ్మ తండ్రి చంద్రారెడ్డి					టేకు, నిమ్మ	2,2		
19	796	పట్టా	మెట్ట	2-20	కిష్టమ్మ తండ్రి భీమయ్య					టేకు, నిమ్మ	3,1		
20	796	పట్టా	మెట్ట	0-13	ఎ.వెంకటస్వామి తండ్రి భీమయ్య								
21	796	సీలింగ్ పట్టా	మెట్ట	1-08	గడం భీమయ్య తండ్రి హన్మయ్య					-	-		
22	797 /a	పట్టా	మెట్ట	2-20	ఏరం వెంకటయ్య తండ్రి వెంకటయ్య	796				నిమ్మ	1		
23	797 /aa	పట్టా	మెట్ట	4-23	అనుపటి చిన్నభీమయ్య తండ్రి చిన్నవెంకటయ్య					నిమ్మ Toddy	1,1		
24	797/e	పట్టా	మెట్ట	2-20	పోలేపల్లి వెంకటమ్మ భర్త వెంకటయ్య								
25	798 /a	పట్టా	మెట్ట	3-13	మల్లారెడ్డి సుదర్శన్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి	799							
26	798/a2	పట్టా	మెట్ట	3-10	మల్లారెడ్డి సుదర్శన్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి								
27	798/a3	పట్టా	మెట్ట	2-00	బాల మైసమ్మ భర్త బాలయ్య								
28	799 /a	పట్టా	మెట్ట	10-00	మారెపల్లి సుదర్శన్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి	800	798	801				Collapsed tin shed	
29	799/ee	పట్టా	మెట్ట	1-10	మహేందర్‌రెడ్డి తండ్రి చిన్నారెడ్డి	800	798	801				Collapsed tin shed	
30	80 1a	పట్టా	మెట్ట	3-37	ఆర్.పద్మావతి భర్త రామకృష్ణ రాజు	813	796	802	799	నిమ్మ	2		
31	801/aa	పట్టా	మెట్ట	1-38.50	కె.సీతారామరాజు తండ్రి బంగార్ రాజు								
32	801/e	పట్టా	మెట్ట	1-38.50	వెంకట నర్సింహ్మారెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి								
33	802	పట్టా	మెట్ట	7-39	బి.సరిత భర్త జగత్‌రెడ్డి	803	795	794	801				
34	802	పట్టా	మెట్ట		ఆర్.పద్మావతి భర్త రామకృష్ణరాజ్								
35	802	పట్టా	మెట్ట		కె.సీతారామరాజ్ తండ్రి బంగారాజ్								
36	802	పట్టా	మెట్ట		ఎన్.వెంకట నర్సింహ్మారెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి								
37	802	పట్టా	మెట్ట		కె.విజయలక్ష్మి తండ్రి కె.సోమరాజ్								
38	803	పట్టా	మెట్ట	6-28	చెన్నారెడ్డి తండ్రి నారాయణరెడ్డి	805	802	804	793				
39	803	పట్టా	మెట్ట		కె.వెంకట్‌రెడ్డి తండ్రి రాంచంద్రారెడ్డి								
40	803	పట్టా	మెట్ట		బి.సరిత భర్త జగత్‌రెడ్డి								
41	803	పట్టా	మెట్ట		ఆర్.పద్మావతి భర్త రామకృష్ణరాజ్								
42	803	పట్టా	మెట్ట		కె.సీతారామరాజు తండ్రి బంగార్‌రాజు								
43	803	పట్టా	మెట్ట		ఎన్.వెంకట నర్సింహ్మారెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి								
44	803	పట్టా	మెట్ట		కె.విజయలక్ష్మి తండ్రి కె.సోమరాజ్								
45	803	పట్టా	మెట్ట		కె.శ్రీనివాస్‌రెడ్డి తండ్రి రాంచంద్రారెడ్డి								
46	803	పట్టా	మెట్ట		ప్రతాప్‌రెడ్డి తండ్రి కిష్టారెడ్డి								
47	803	పట్టా	మెట్ట		లక్ష్మమ్మ భర్త మోహన్‌రెడ్డి								
48	804	పట్టా	మెట్ట	0-12	హన్మంతురెడ్డి తండ్రి బాల్‌రెడ్డి	809	808	805	810				
49	804	పట్టా	మెట్ట	0-06	చెన్నారెడ్డి తండ్రి నారాయణరెడ్డి								
50	804	పట్టా	మెట్ట	4-19	ఆర్.పద్మావతి తండ్రి రామకృష్ణరెడ్డి								
51	804	పట్టా	మెట్ట	2-09	కె.సీతారామరాజు తండ్రి బంగార్‌రాజ్								
52	804	పట్టా	మెట్ట	2-09	ఎన్.వెంకట నర్సింహ్మారెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి								
53	804	పట్టా	మెట్ట	0-30	కె.విజయలక్ష్మి భర్త కె.యస్.ఆర్ సోమరాజు								
54	804	పట్టా	మెట్ట	0-19	బి.సరిత భర్త జగత్‌రెడ్డి								
55	805	పట్టా	మెట్ట	8-33	శ్రీనివాస్‌రెడ్డి తండ్రి దసరథ్‌రెడ్డి	809	803	806	804	మోరీ	1		
56	805	పట్టా	మెట్ట		భీంరెడ్డి తండ్రి వెంకట్‌రెడ్డి								
57	805	పట్టా	మెట్ట		చెన్నారెడ్డి తండ్రి నారాయణరెడ్డి								
58	805	పట్టా	మెట్ట		లక్ష్మమ్మ భర్త మోహన్‌రెడ్డి								
59	805	పట్టా	మెట్ట		కనుగడ్డ లక్ష్మమ్మ భర్త నారాయణ								
60	805	పట్టా	మెట్ట		ఎన్.ప్రతాప్‌రెడ్డి తండ్రి కిష్టారెడ్డి								
61	805	పట్టా	మెట్ట		కె.వెంకట్‌రెడ్డి తండ్రి రాంచంద్రారెడ్డి								
62	805	పట్టా	మెట్ట		కె.సీతారామరాజు తండ్రి బంగారురాజు								
63	805	పట్టా	మెట్ట		ఎన్.వెంకటనర్సింహ్మారెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి								
64	805	పట్టా	మెట్ట		డి.సరిత భర్త జగత్‌రెడ్డి								
65	805	పట్టా	మెట్ట		కె.విజయలక్ష్మి కె.యస్.ఆర్.సోమరాజు								
66	809	బూదాన్ పట్టా	మెట్ట	11-10	చంద్రం చెన్నయ్య తండ్రి చెన్నయ్య	808	813	810	800, 804	-	-		
67	809	బూదాన్ పట్టా	మెట్ట		కందూరి బాలమ్మ భర్త బాలయ్య					-	-		
68	809	బూదాన్ పట్టా	మెట్ట		పెంటమ్మ భర్త చంద్రయ్య					-	-		
69	809	బూదాన్ పట్టా	మెట్ట		అలివేలమ్మ భర్త పెంటయ్య					-	-		
70	809	బూదాన్ పటా	మెట్ట		మాసమ్మ భర్త బాలయ్య					-	-		
71	810/a	పట్టా	మెట్ట	7-21	గూళ్ళ యాదయ్య తండ్రి లింగయ్య					మామిడి	6		
72	810/aa	పట్టా	మెట్ట		గూళ్ళ సత్తయ్య తండ్రి లింగయ్య								
73	810/e/1	పట్టా	మెట్ట		గూళ్ళ లక్ష్మమ్మ భర్త నారాయణ								
74	810/e/2	పట్టా	మెట్ట		జి.ఈశ్వరమ్మ భర్త యాదయ్య								
75	810 /ee	పట్టా	మెట్ట		పోచయ్య తండ్రి రామయ్య					మామిడి, టేకు, మోరి	1,1,1		
76	810	పట్టా	మెట్ట		జి.రాముడు తండ్రి శాంతయ్య								
77	810	పట్టా	మెట్ట		జి.లక్ష్మన్ తండ్రి శాంతయ్య								
78	811	పట్టా	మెట్ట	3-10	భీమయ్య తండ్రి మాసయ్య					నిమ్మ, చింత, మామిడి, టేకు	2,1,1,2		
79	811	పట్టా	మెట్ట	1-25	గూళ్ళ యాదయ్య తండ్రి లింగయ్య					మామిడి, చింత, టేకు, మోరి	6,5,67,3,2,4,120,1		
80	811	పట్టా	మెట్ట	1-25	చీకూరి ఆంజనేయులు తండ్రి చెన్నయ్య					టేకు, జామ, మోరి	2,2,1		
81	811	పట్టా	మెట్ట	1-24	పెద్ద మైసయ్య తండ్రి చెన్నయ్య								
82	811	పట్టా	మెట్ట	1-24	చిన్న మైసయ్య తండ్రి చెన్నయ్య								
83	811	పట్టా	మెట్ట	1-24	చీకూరి మల్లయ్య తండ్రి మాసయ్య								
84	811	పట్టా	మెట్ట	1-25	చీకూరి నర్సిములు తండ్రి చెన్నయ్య								
85	812	పట్టా	మెట్ట	0-26	చీకూరి మాసయ్య తండ్రి చెన్నయ్య	823	813	811	815				
86	812	పట్టా	మెట్ట	0-26	సి.ఆంజనేయులు తండ్రి చెన్నయ్య								
87	812	పట్టా	మెట్ట	0-26	సి.నర్సిములు తండ్రి చెన్నయ్య								
88	812	పట్టా	మెట్ట	0-27	చిన్న మాసయ్య తండ్రి చెన్నయ్య								
89	812	పట్టా	మెట్ట	0-13	బోయపల్లి సత్తయ్య తండ్రి వెంకటయ్య								
90	812	పట్టా	మెట్ట	2-12	సీనయ్య తండ్రి వెంకటయ్య								
91	812	పట్టా	మెట్ట	1-20	బోయపల్లి లక్ష్మమ్మ భర్త వెంకటయ్య					నిమ్మ, మామిడి, టేకు, సేందు, మోరి	6,6,1,1		
92	812	పట్టా	మెట్ట	1-20	బోయపల్లి బాలస్వామ తండ్రి లింగయ్య					నిమ్మ, మామిడి, టేకు, సేందు, మోరి	6,6,1,1		
93	812	పట్టా	మెట్ట	2-09	లక్ష్మమ్మ భర్త లింగయ్య								
94	812	పట్టా	మెట్ట	0-26	ఇందుకూరి శ్రీనివాస్‌వర్మ తండ్రి వెంకటరాజు								
95	812	పట్టా	మెట్ట	1-12	భీమయ్య తండ్రి చెన్నయ్య								
96	812	పట్టా	మెట్ట	0-39	ఆర్.పద్మావతి భర్త రామకృష్ణరాజు								
97	812	పట్టా	మెట్ట	0-19.50	కె.సీతరామరాజు తండ్రి రామకృష్ణరాజు								
98	812	పట్టా	మెట్ట	0-19.50	ఎన్.వెంకట నర్సింహ్మారెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి								
99	812	పట్టా	మెట్ట	6-21	కె.ఎన్.కుమార సోమరాజు తండ్రి వెంకటరామరాజు								
100	813	పట్టా	మెట్ట	12-27	కుమార సోమరాజు తండ్రి వెంకటరామరాజు	812	814	809	814				
101	813	పట్టా	మెట్ట		బోయపల్లి సత్తయ్య తండ్రి వెంకటయ్య								
102	813	పట్టా	మెట్ట		లక్ష్మయ్య తండ్రి లింగయ్య								
103	813	పట్టా	మెట్ట		భీమయ్య తండ్రి వెంకటయ్య								
104	813	పట్టా	మెట్ట		సీనయ్య తండ్రి వెంకటయ్య								
105	813	పట్టా	మెట్ట		ఆర్.పద్మావతి భర్త రామకృష్ణరాజు								
106	813	పట్టా	మెట్ట		కె.సీతరామరాజు తండ్రి బంగారురాజు								
107	813	పట్టా	మెట్ట		చీకూరి మాసయ్య తండ్రి చెన్నయ్య								
108	813	పట్టా	మెట్ట		సి.ఆంజనేయులు తండ్రి చెన్నయ్య								
109	813	పట్టా	మెట్ట		సి.నర్సిములు తండ్రి చెన్నయ్య								
110	813	పట్టా	మెట్ట		చిన్న మాసయ్య తండ్రి చెన్నయ్య								
111	813	పట్టా	మెట్ట		ఎన్.వెంకట నర్సింహ్మారెడ్డి తండ్రి నర్సింహ్మారెడ్డి								
112	813	పట్టా	మెట్ట		శ్రీనివాస్‌వర్మ తండ్రి వెంకట్‌రాజు								
113	813	పట్టా	మెట్ట		సి.నర్సిములు తండ్రి చంద్రయ్య								
114	824/A1	పట్టా	మెట్ట	1-26	పిట్టల గోపాల్ తండ్రి పిట్టల ఆంజనేయులు	825	811	827	823	మామిడి	1		
115	824A/2	పట్టా	మెట్ట	1-26	పి.చెన్న కృష్ణ తండ్రి ఆంజనేయులు								
116	824/B	పట్టా	మెట్ట	1-26	జంగయ్య తండ్రి కిష్టయ్య								
117	824/C	పట్టా	మెట్ట	1-27	పి.నర్సిములు తండ్రి కిష్టయ్య								
118	824 D/1	పట్టా	మెట్ట	1-04	పిట్టల కృష్ణయ్య తండ్రి రామయ్య								
119	824/D/2	పట్టా	మెట్ట	1-04	పిట్టల సుక్కమ్మ భర్త రాంచంద్రయ్య								
120	824/D/3	పట్టా	మెట్ట	1-04	పిట్టల దశరథం రామయ్య					మేడి, టేకు	1,2		
121	824	పట్టా	మెట్ట	1-04	పిట్టల దశరథం రామయ్య								
122	824	పట్టా	మెట్ట	1-04	పిట్టల సుక్కమ్మ భర్త రాంచంద్రయ్య								
123	824	పట్టా	మెట్ట	1-04	పిట్టల కృష్ణయ్య తండ్రి రామయ్య								
124	825	పట్టా	మెట్ట	19-25	పిట్టల నర్సిములు తండ్రి సాయన్న	క్వారం	823, 824	826	821				
125	825	పట్టా	మెట్ట		పిట్టల శంకరయ్య తండ్రి సాయన్న								
126	825	పట్టా	మెట్ట		పిట్టల దశరథం తండ్రి సాయన్న					నిమ్మ, చింత, జాలి	2,4,1		
127	825	పట్టా	మెట్ట		పిట్టల జనార్ధన్ తండ్రి సాయన్న								
128	825	పట్టా	మెట్ట		జంగమ్మ భర్త సాయన్న					మామిడి, ఈత	1,1		
129	825	పట్టా	మెట్ట		పి.గోపాల్ తండ్రి ఆంజనేయులు					నిమ్మ, ఈత	2,6		
130	825	పట్టా	మెట్ట		పి.చెన్నకృష్ణ తండ్రి ఆంజనేయులు					నిమ్మ	3		
131	825	పట్టా	మెట్ట		పిట్టల నర్సిములు తండ్రి కిష్టయ్య					నిమ్మ, టేకు	1,3		
132	825	పట్టా	మెట్ట		జంగయ్య తండ్రి కిష్టయ్య								
133	825	పట్టా	మెట్ట		చెన్నయ్య తండ్రి రామయ్య								
134	825	పట్టా	మెట్ట		నర్సుబాయి భర్త విఠల్‌జీ					నిమ్మ, మామిడి, ఈత	4,1,2		
135	825	పట్టా	మెట్ట		హెచ్.శ్రీనివాసులు తండ్రి పెద్ద నర్సోజీ								
136	825	పట్టా	మెట్ట		హెచ్.శ్యాంలాల్ తండ్రి పెద్దనర్సోజీ								
137	825	పట్టా	మెట్ట		చిన్న నర్సోజి తండ్రి పండల్‌జీ					మామిడి, నిమ్మ 2, చింత	2,12,1		
138	825	పట్టా	మెట్ట		శ్యామలమ్మ భర్త హన్మయ్య								
139	825	పట్టా	మెట్ట		వెంకోబరావ్ తండ్రి పండర్‌జీ								
140	826	పట్టా	మెట్ట	18-20	పి.లక్ష్మమ్మ భర్త వెంకటస్వామిగౌడ్	క్వారం	827	829	825	ఈత,	10		
141	826/A	పట్టా	మెట్ట		మహబూబ్‌అలీ తండ్రి హుసన్‌అలీ								
142 /Ba	826	పట్టా	మెట్ట		మున్నూరు కృష్ణయ్య తండ్రి సాయన్న					మోరి, బబుల్, సేందు, మేడి, టేకు	3,20,1,1,4		
143	826 /Ba1	పట్టా	మెట్ట		పాండయ్యగౌడ్ తండ్రి ఆంజనేయులుగౌడ్					టేకు2, నిమ్మ 6	12,36		
144	826 /Baa	పట్టా	మెట్ట		మున్నూరు కృష్ణయ్య తండ్రి సాయన్న					చింత, నిమ్మ, బబుల్	3,1,11		
145	826 /Baa	పట్టా	మెట్ట		మున్నూరు నారాయణ తండ్రి చంద్రయ్య								
146	826 /Be	పట్టా	మెట్ట		నారాయణ తండ్రి చంద్రయ్య					మోరి, సేందు, మేడి	3,1,1		
147	828 /a	పట్టా	మెట్ట	6-27	గూళ్ళ చంద్రయ్య తండ్రి చెన్నయ్య	829	810	831 835	827				
148 /a	828	పట్టా	మెట్ట		భీమయ్య తండ్రి చెన్నయ్య					మామిడి,	1		
149	828/a	పట్టా	మెట్ట		రాములు తండ్రి శాంతయ్య								
150	828/a	పట్టా	మెట్ట		ఎం.వెంకటయ్య తండ్రి తిమ్మయ్య					నిమ్మ	1		
151	828/a	పట్టా	మెట్ట		ఎం.నర్సిములు తండ్రి బాలయ్య								
152	829/a	పట్టా	మెట్ట	0-16	చంద్రయ్య తండ్రి రామయ్య	క్వారం	828	830	826	మామిడి, నిమ్మ	1,1		
153	829/a1	పట్టా	మెట్ట		పి.వెంకటస్వామిగౌడ్ తండ్రి ఆంజనేయులుగౌడ్					టేకు, నిమ్మ	2,1		
154	829/aa2	పట్టా	మెట్ట		నిర్మలమ్మ భర్త వెంకటయ్య					టేకు, నిమ్మ	1,2		
155	829/a3	పట్టా	మెట్ట		నర్సిములు తండ్రి బాలయ్య					నిమ్మ	2		
156	829/aa	పట్టా	మెట్ట		మున్నూరు కృష్ణయ్య తండ్రి సాయన్న					నిమ్మ, టేకు, మోరి	1,3,4		
157	829 /e	పట్టా	మెట్ట		మున్నూరు కృష్ణయ్య తండ్రి సాయన్న					బబుల్	1		
158	829 /e	పట్టా	మెట్ట		మున్నూరు నారాయణ తండ్రి చంద్రయ్య					బబుల్	2		
159	829 /ee	పట్టా	మెట్ట		నారాయణ తండ్రి చంద్రయ్య					మామిడి, చింత	2,1,2,1		
			మొత్తం	228-13									-

ఈ ప్రకటన సంబంధితులందరికీ రైట్ టు కాంపెన్సేషన్ అండ్ ట్రాన్సపరెన్సీ ఇన్ ల్యాండ్ ఎక్విజిషన్, రిహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్ (తెలంగాణ అమెండ్‌మెంట్) యాక్ట్, 2016 (యాక్ట్ నం. 21ఆఫ్ 2017) ద్వారా సవరించిన విధంగా రైట్ టు ఫెయిర్ కాంపెన్సేషన్ అండ్ ట్రాన్సపరెన్సీ ఇన్ ల్యాండ్ ఎక్విజిషన్, రిహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్ యాక్ట్ 2013 (సెంట్రల్ యాక్ట్ నం. 30/2013)లోని సెక్షన్ 11(1)లోని నిబంధనల క్రింద చేయబడినది.

భూమి ప్లానును జిల్లా కలెక్టర్ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం LA & R&R యూనిట్–II ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ మహబూబ్‌నగర్/EE PRLIS, Div-V, జడ్చర్లలో ఏ పనిరోజునైనా పనివేళలలో తనిఖీ చేసుకోవచ్చును. సదరు చట్టంలోని సెక్షన్12లో ఏర్పాటు చేసిన మరియు నిర్దిష్టపరిచిన విధంగా వారి పనికోసం తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ కమ్ అప్రొప్రియేట్ గవర్నమెంట్ వారు భూమిలోకి ప్రవేశించి, సర్వే చేసి ఏదేని భూమి స్థాయిలను తీసుకొనుటకు సబ్ సాయిల్ త్రవ్వటకు లేదా బోరువేయుటకు మరియు అవసరమైన అన్ని ఇతర చర్యలు తీసుకొనుటకు EE PRLIS అధికారి వారికి మరియు వారి సిబ్బందికి అధికారం ఇస్తున్నారు.

చట్టంలోని సెక్షను 11(4) క్రింద కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా అట్టి ప్రకటన ప్రచురణ తేదీ నుంచి ఏ వ్యక్తి భూమికి సంబంధించి ఎటువంటి వ్యవహారములు అంటే అమ్మకం/ కొనుగోలు మొదలగునవి చేయరాదు లేదా సదరు భూమి పై ఎటువంటి తాకట్టు రుణభారాలు కల్పించరాదు లేదా దానికి కారణం కారాదు.

సేకరణకు ఏవేని అభ్యంతరాలు ఉంటే ప్రయోజనంగల వ్యక్తులు/పరిహారం సంప్రదింపుల ద్వారా సెటిల్‌మెంట్‌కు ప్రభావితులైన వారందరీ నుండి క్లెయిమ్‌లను జిల్లా కలెక్టర్/అధీకృత అధికారి సమక్షంలో చట్టంలోని సెక్షను 15 క్రింద ఏర్పాటు చేసిన విధంగా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుంచి 60 (అరవై) రోజులలోగా ప్రయోజనం గల వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/–
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,
LA & R&R యూనిట్–II,
ఇరిగేషన్ ప్రాజెక్ట్స్,
మహబూబ్‌నగర్

సం/–
జాయింట్ కలెక్టర్
మహబూబ్‌నగర్

సం/–
జిల్లా కలెక్టర్
మహబూబ్‌నగర్

సం/–
జిల్లా రెవెన్యూ అధికారి
మహబూబ్‌నగర్

చేప పిల్లల విడుదలను వీడియో తీయాలి

జిల్లా కలెక్టర్లకు పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని ఆదేశం



సాక్షి, హైదరాబాద్: చెరువులు, రిజర్వాయర్లలో చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమాన్ని వీడియో తీయాలని పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ కలెక్టర్లను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ప్రభుత్వం ఈ ఏడాది చెరువులు, రిజర్వాయర్లలో చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలన్నారు. 70 కోట్ల చేపపిల్లలను విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు జిల్లాలో రిజర్వాయర్ల వద్ద, నియోజకవర్గ స్థాయిల్లో సదస్సులు జరపాలన్నారు. జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో జరిగే ఈ సదస్సులకు జిల్లా మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులను, మత్స్య సొసైటీ సభ్యులను, చేప పిల్లలను సరఫరా చేసే కాంట్రాక్టర్లను ఆహ్వానించాలన్నారు. నిబంధల ప్రకారం లేని చేప పిల్లలను తిరస్కరించాలన్నారు. రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది సేవలను వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో పెరిగిన గొర్రెల సంఖ్యకు అనుగుణంగా అవసరమైన మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు.

✦ దళితులను ఓటు బ్యాంకుగా చూస్తోంది

కేంద్రంపై మండిపడ్డ పిడమర్తి రవి



సాక్షి, న్యూఢిల్లీ: ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీజేపీ దళితులను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తోందని తెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి మండిపడ్డారు. ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మాదిగ రిజర్వేషన్ల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం ఢిల్లీలో చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. రిజర్వేషన్లను వర్గీకరించి మాదిగ, మాదిగ ఉపకులాలకు రిజర్వేషన్లు కల్పించకపోతే తెలంగాణలో బీజేపీ ఉనికి లేకుండా చేస్తామని హెచ్చరించారు. ఇచ్చిన హామీ మేరకు ఈ పార్లమెంటు సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ధర్నాలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు, ఏపీ సంఘం అధ్యక్షుడు దండు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

✦ ఉద్యోగాల క్రమబద్ధీకరణపై చట్టం

టీటీడీపీ ఎమ్మెల్యే ఆర్. కృష్ణయ్య డిమాండ్



సాక్షి, హైదరాబాద్: విద్యుత్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపై అసెంబ్లీలో చర్చించి ప్రత్యేక చట్టం తీసుకురావాలని టీటీడీపీ ఎమ్మెల్యే, బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని బుధవారం డిమాండ్ చేశారు. 20 వేలకుపైగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షించదగిందని, కానీ, ఆ ఉత్తర్వులపై న్యాయస్థానం స్టే ఇవ్వడంతో ఆయా ఉద్యోగులంతా గందరగోళంలో పడ్డారన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు అసెంబ్లీని సమావేశ పరచి క్రమబద్ధీకరణపై చట్టాన్ని తీసుకురావాలన్నారు. అదేవిధంగా, అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను కూడా క్రమబద్ధీకరించాలని సీఎం కేసీఆర్‌ను కోరారు.

✦ పాయింట్ల విధానమేంటి?

ట్రాఫిక్ నిబంధనలపై పొంగులేటి నిరసన



సాక్షి, హైదరాబాద్: హైదరాబాద్‌లో కొత్తగా తీసుకువచ్చిన ట్రాఫిక్ నిబంధనలు, పాయింట్ల విధానంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ పొంగులేటి నిరసన వ్యక్తంచేశారు. బుధవారం ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్‌వద్ద మాట్లాడుతూ, పాయింట్ల విధానంపై హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి, హైదరాబాద్ పోలీసు కమిషనర్ మహేందర్‌రెడ్డికి ఫోన్ చేసి మాట్లాడానని చెప్పారు. వాహనదారులకు పాయింట్లు పెట్టడంపై నిరసన వ్యక్తం చేశానన్నారు. రోడ్లు సరిగ్గా లేకుండా, పార్కింగ్ లేకుండా పాయింట్లేసి లైసెన్సులు రద్దు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. నాసిరకంగా రోడ్లు వేసే వారికి పాయింట్లు పెట్టాలని సూచించారు. సీసీ కెమెరాలు లేని చోట ట్రాఫిక్ పోలీసులు వాహనదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని పొంగులేటి ఆరోపించారు.

✦ ఇసుక మాఫియాకు ఎందరు బలికావాలి?



ఉత్తమ్

సాక్షి, హైదరాబాద్: ఇసుక మాఫియా ధన దాహానికి మరో దళిత కుటుంబం రోడ్డున పడిందని, ఒక దళితుడి ప్రాణం ఇసుక లారీ కింద నలిగిపోయిందని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో గిన్నె శంకర్ అనే దళిత రైతు పొలం వద్దకు వెళుతుండగా ఇసుక లారీ ఢీ కొనడంతో తీవ్ర గాయాల పాలయ్యారని, ఆయనను హైదరాబాద్ నిమ్స్‌కు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందారని వెల్లడించారు. ఈ మేరకు ఉత్తమ్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం మంత్రి కేటీఆర్ పెద్ద ఎత్తున పోలీసు బలగాలతో సిరిసిల్లలో పర్యటించారని, ఇదే సమయంలో లారీ ప్రమాదంలో మరో దళితుడు బలి అయ్యారని అన్నారు. అయినా కూడా కేటీఆర్ నుంచి స్పందన లేకపోవడం విచారకరమని అన్నారు.

✦ ఒకేసారి ఎన్నికల అంశం పరిశీలనలో ఉంది

ఎంపీ గుత్తా ప్రశ్నకు కేంద్రం సమాధానం


సాక్షి, న్యూఢిల్లీ: లోక్‌సభ, శాసన సభలకు ఒకేసారి ఎన్నికలు జరిపే అంశంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పలు సిఫార్సులు చేసిందని, వీటిని కేంద్రం పరిశీలిస్తోందని కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి పీపీ చౌదరి తెలిపారు. బుధవారం లోక్‌సభలో టీఆర్‌ఎస్ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

✦ 37 కాపలా లేని లెవల్ క్రాసింగ్‌లు

ఎంపీ మురళీమోహన్ ప్రశ్నకు కేంద్రం సమాధానం

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణలో 37, ఏపీలో 272 కాపలా లేని లెవల్ క్రాసింగ్‌లు ఉన్నాయని కేంద్ర రైల్వే సహాయ మంత్రి రాజెన్ గొహెయిన్ తెలిపారు. బుధవారం లోక్‌సభలో టీడీపీ ఎంపీ మురళీమోహన్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలో 16, ఆంధ్రప్రదేశ్‌లో 71 లెవల్ క్రాసింగ్‌ల దగ్గర కాపలా ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. జూన్ నాటికి తెలంగాణలో 3, ఏపీలో 15 క్రాసింగ్‌ల వద్ద కాపలా ఏర్పాటు చేశామని చెప్పారు.

✦ మేఘమథనం చేయండి: చాడ



సాక్షి, హైదరాబాద్: గడిచిన 20 రోజులుగా వర్షాలు లేకపోవడంతో రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయని, ఈ తరుణంలో మేఘమథనం ద్వారా కృత్రిమ వర్షాలు కురిపించి పంటలు కాపాడాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా వేరుశనగ, పత్తి వంటి మెట్ట పంటలు వర్షాల్లేక ఎండిపోతున్నాయని, రైతులు పెట్టిన పెట్టుబడి వృథా అవుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అప్పులు, ఇతర అనేక ఇబ్బందులున్న రైతులకు ఇది మరింత భారం కానుందన్నారు. వేల కోట్ల రూపాయల విలువ కలిగిన పంటలను కాపాడేందుకు మేఘమథనం ద్వారా వర్షాలు కురిపించే ప్రయత్నం చేయాలని ఆయన సీఎం కేసీఆర్‌కు బుధవారం రాసిన ఒక లేఖలో కోరారు.

✦ టీఆర్‌ఎస్‌లో మాటలెక్కువ చేతలు తక్కువ



వీహెచ్

సాక్షి, హైదరాబాద్: దళిత, బలహీన వర్గాలని టీఆర్‌ఎస్ ప్రభుత్వం అణచివేస్తోందని కాంగ్రెస్ నేత వి.హన్మంతరావు ఆరోపించారు. మీరాకుమార్ అడిగిన ప్రశ్నలకి రాష్ట్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని బుధవారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మాటలు ఎక్కువ చేతలు తక్కువని విమర్శించారు. రాష్ట్ర నాయకత్వంపై తమ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా స్వాగతిస్తామన్నారు. రాష్ట్ర కాంగ్రెస్‌కు ఇన్‌చార్జిగా నియమితుడైన కుంతియా సమర్థుడా కాదా అన్నది కొంతకాలం వేచి చూస్తే తెలుస్తుందన్నారు. ప్రతిపక్షాలు లేకుండా చేయాలని బీజేపీ నేతలు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. నిన్నటి దాకా ప్రధాని మోదీని తిట్టిన బిహార్ సీఎం నితీశ్ కుమార్ ఇవ్వాళ ఆకాశానికి ఎత్తుతూ పొగడటం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు.

మధుమేహం అంటువ్యాధా?



సంక్రమించే అవకాశం ఉందంటున్న టెక్సాస్ వర్సిటీ శాస్త్రవేత్తలు

వేళాపాళా లేకుండా తినడం.. కడుపులో చల్ల కదలకుండా గడిపేయడం.. ప్రతి దానికీ టెన్షన్ పడుతుండడం.. అతిగా మద్యం తాగడం.. ఇవన్నీ మధుమేహానికి (టైప్-2) కారణమని మనకు తెలుసు. కానీ మధుమేహం ఒకరి నుంచి మరొకరికి సంక్రమించే అంటువ్యాధి కావొచ్చని టెక్సాస్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు చెబుతున్నారు. పశువుల నుంచి మనుషులకు సంక్రమించిన గాలికుంటు వ్యాధి తరహాలో మధుమేహం కూడా సంక్రమించే అవకాశాలు కనిపిస్తున్నాయని పేర్కొంటున్నారు.

- సాక్షి నాలెడ్జ్ సెంటర్

జనాభాలో ఆరుశాతం

ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) లెక్కల ప్రకారం ప్రపంచ జనాభాలో ఆరు శాతం మంది టైప్–2 మధుమేహంతో బాధపడుతున్నారు. 1985 సమయంలో కేవలం మూడు కోట్ల మంది మాత్రమే ఉన్న మధుమేహ బాధితులు.. 2015 నాటికి 39 కోట్లకు చేరుకున్నారు. జీవనశైలిలో వచ్చిన మార్పులు.. జంక్‌ఫుడ్.. వ్యాయామలేమి.. పని ఒత్తిడి కారణంగా మధుమేహం బారిన పడుతున్నట్లుగా గుర్తిం చిన వైద్యులు ఈ అంశాల్లో మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు. ఇక వారసత్వంగానూ మధుమేహం వచ్చే అవకాశం ఉందన్న విషయం తెలిసిందే. కానీ అమెరికాలోని టెక్సాస్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు ఇటీవల జరిపిన ఓ పరిశోధన మరో ఆందోళనకరమైన విషయాన్ని బయటపెట్టింది. పశువులకు వచ్చే గాలికుంటు వ్యాధి తరహాలో... మధుమేహం కూడా ఒకరి నుంచి మరొకరికి సంక్రమించే అవకాశముందని పేర్కొంటోంది.



ఏమిటీ ప్రయోగం?

టైప్–2 మధుమేహుల శరీరంలో కొన్ని ప్రొటీన్ల మోతాదు గణనీయంగా ఎక్కువగా ఉంటున్నట్లు శాస్త్రవేత్తలు ఇప్పటికే గుర్తించారు. దీనికి కారణమేమిటనే దానిపై టెక్సాస్ శాస్త్రవేత్తలు పరిశోధన చేశారు. మధుమేహ బాధితుల్లో 'అమైలాయిడ్ పాలీపెప్టైడ్ అనే ప్రొటీన్ (ఐఏపీపీ)' కొంచెం భిన్నమైన ఆకారంలో ఉండి, కొన్ని చోట్ల పోగుపడుతున్నట్లు గుర్తించారు. ఇలాంటి ప్రొటీన్లను సేకరించి ఎలుకలకు ఎక్కించి పరిశీలించగా.. వాటి క్లోమ గ్రంథుల్లో ఈ ప్రొటీన్ అధికంగా చేరడం మొదలైంది. కొన్ని వారాల వ్యవధిలోనే ఆ ఎలుకల్లో మధుమేహం లక్షణాలు కనిపించాయి. క్లోమగ్రంథిలో ఐఏపీపీ మోతాదు ఎక్కువైనప్పుడు అవి ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసే బీటా కణాలను నాశనం చేస్తుండవచ్చని.. అందువల్లే మధుమేహం తలెత్తిందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. కొన్నేళ్ల కింద యూరోపియన్ దేశాల్లో వేలాది పశువుల మృతికి కారణమైన గాలికుంటు వ్యాధి కూడా ఇలాగే ఐఏపీపీల కారణంగానే పశువుల నుంచి మనుషులకు సంక్రమించినట్లు పరిశోధనలు చెబుతున్నాయి. స్పష్టంగా చెప్పాలంటే... మధుమేహ లక్షణాలున్న జంతువుల మాంసాన్ని తిన్నా.. ఏ కారణం చేతనైనా ఐఏపీపీల వంటి ప్రొటీన్లు మన క్లోమగ్రంథిలోకి చేరినా మధుమేహం రావచ్చని అంచనా వేస్తున్నారు.

ఆందోళన వద్దు

టైప్–2 మధుమేహం సంక్రమిస్తుందనగానే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టెక్సాస్ వర్సిటీ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇది ప్రాథమిక పరిశోధన మాత్రమేనని, పూర్తిస్థాయి అధ్యయనం తర్వాత గానీ కచ్చితమైన నిర్ధారణకు రాలేమని అంటున్నారు. ఇక మధుమేహం ఎలా తీవ్రమవుతుందనేది తమ పరిశోధన ద్వారా తెలుస్తోందని వర్సిటీ శాస్త్రవేత్త క్లాడియో సోటో చెప్పారు. మధుమేహానికి దారితీసే మూల కారణాన్ని కూడా తెలుసుకోవడం ద్వారా మెరుగైన చికిత్స అందించే వీలు ఏర్పడుతుందని పేర్కొన్నారు.

మోటార్ల బిగింపు షురూ!

కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ-6, 8లలో మొదలైన ప్రక్రియ

సీఎం సూచనతో ప్యాకేజీల్లో ఐఏఎస్, ఐపీఎస్‌ల బృందం పర్యటన

సాక్షి, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఎల్లంపల్లి దిగువన ఉన్న ప్యాకేజీల్లో పంపుహౌజ్‌ల నిర్మాణాన్ని నీటి పారుదల శాఖ వేగిరం చేసింది. పంపులు, మోటార్ల బిగింపు ప్రక్రియను ప్రారంభించింది. మేడిగడ్డ నుంచి గోదావరి నీటిని వచ్చే ఖరీఫ్ నాటికి ఎత్తిపోసి ఎల్లంపల్లికి తరలించాలని, అక్కడి నుంచి మిడ్ మానేరు వరకు ఉన్న ఆయకట్టు కాల్వలకు, చెరువులకు తరలించాలన్న సీఎం కేసీఆర్ ఆదేశాలతో చర్యలు చేపట్టింది. ఇప్పటికే ఎల్లంపల్లి దిగువ ఉన్న ప్యాకేజీ-6,7,8లలో అప్రోచ్ చానల్, కాల్వలు, టన్నెళ్లు, సర్జ్‌పూల్, పంపుహౌజ్, డెలివరీ మెయిన్‌ల పనులు 65శాతానికి పూర్తి చేయగా మిగతాపనులను ఈ ఏడాది డిసెంబర్‌కు పూర్తి చేసేలా లక్ష్యాలు విధించింది. కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజీ నుంచి నీటిని అన్నారం, సుందిళ్ల మీదుగా ఎల్లంపల్లికి తరలించి అక్కడి నుంచి కాల్వలు, టన్నెళ్ల ద్వారా నీటిని మిడ్‌మానేరుకు తరలించాల్సి ఉంటుంది. ఎల్లంపల్లి, మిడ్‌మానేరు మధ్య నీటి తరలింపు ప్రక్రియను మూడు ప్యాకేజీలుగా విడగొట్టారు. 3 ప్యాకేజీల ఒప్పంద విలువ మొత్తం రూ.11,292 కోట్లు. ఇందులో రూ.7,359 కోట్ల పనులు పూర్తయ్యాయి. 3 ప్యాకేజీల్లో మొత్తంగా 24.90 కి.మీ. జంట టన్నెళ్ల నిర్మాణం చేయాల్సి ఉండగా, 22 కి.మీ. టన్నెళ్ల ప్రక్రియ పూర్తయింది.

22 వేల క్యూసెక్కులు తరలించేలా

ఇందులో ప్యాకేజీ–8లో ఏకంగా 450 అడుగుల దిగువన పంపుహౌజ్ నిర్మాణంతో పాటు పంపుల బిగింపు ప్రక్రియ మొదలైంది. మొత్తంగా 22వేల క్యూసెక్కుల నీటిని తరలించేలా పంపుల నిర్మాణం జరుగుతుండగా, ప్యాకేజీ–6లో 350 అడుగుల దిగువన పంపుల బిగింపు ప్రక్రియ మొదలైంది. వీటికి సమాంతరంగా సబ్‌స్టేషన్ల నిర్మాణాలు చేపట్టారు. ఈ ప్రాజెక్టుల పరిధిలో ప్రధాన టన్నెళ్ల పనులు పూర్తయిన నేపథ్యంలో వివిధ శాఖల ఐఏఎస్, ఐపీఎస్‌లను ప్యాకేజీ–6,8 పరిధిలో పర్యటించి రావాలని సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సూచించారు. ఈ నేపథ్యంలో గురువారం 21 మంది బృందం ప్యాకేజీ–6ను, 5న 19 మంది బృందం ప్యాకేజీ–8ని సందర్శించనుంది. బృందాలకు నీటి పారుదల శాఖ స్పెషల్ సీఎస్ ఎస్‌కే జోషి నేతృత్వం వహించనున్నారు.



కాళేశ్వరం పంప్ హౌజ్

ఎడ్‌సెట్.. హెడేక్!

- అధికారికంగా ప్రకటించకముందే వెబ్‌సైట్లలో ర్యాంకుకార్డులు
- ఆందోళనలో అభ్యర్థులు.. సందిగ్ధంలో అధికారులు

సాక్షి, హైదరాబాద్: అధికారికంగా విడుదల చేయకముందే టీఎస్‌ఎడ్‌సెట్–2017 ర్యాంకులు, ర్యాంకుకార్డులు పలు వెబ్‌సైట్లలో దర్శనమిచ్చాయి. దీంతో ఒక్కసారిగా అభ్యర్థులు ఆందోళనలో పడ్డారు. పరీక్ష నిర్వాహకుల నుంచి ఎలాంటి ప్రకటన లేకుండానే ర్యాంకులు విడుదల కావడం సర్వత్రా గందరగోళం నెలకొంది. 2017–18లో బీఈడీ (బ్యాచ్‌లర్ ఆఫ్ ఎడ్యుకేషన్) కోర్సులో ప్రవేశాలకు సంబంధించి ఉస్మానియా యూనివర్సిటీ జూలై 16న టీఎస్‌ఎడ్‌సెట్ పరీక్ష నిర్వహించింది. ఫలితాలను జూలై 27న విడుదల చేస్తూ.. అభ్యర్థుల ర్యాంకులు, ర్యాంకు కార్డులను త్వరలో విడుదల చేస్తామని పేర్కొంది. ఇంతలోనే పలు వెబ్‌సైట్లలో ర్యాంకులు, ర్యాంకు కార్డులు ప్రత్యక్షమయ్యాయి.

వెబ్‌సైట్ హ్యాక్!

రెండురోజులుగా గూగుల్‌లో ఎడ్‌సెట్–2017 ర్యాంకు కార్డులని ఎంట్రీ చేయడంతో పలు లింకులు వచ్చాయి. లింకును క్లిక్ చేసిన తర్వాత పేజీ తెరుచుకోవడం, హాల్‌టికెట్ వివరాలు ఎంట్రీ చేయడంతో అభ్యర్థి ఫొటో, మార్కులు, ర్యాంకు, ర్యాంకు కార్డులు తదితర వివరాలన్నీ ప్రత్యక్షమయ్యాయి. అయితే అందులో 2017కు బదులుగా 2016 ఉంది. ఈ క్రమంలో పలువురు అభ్యర్థులు ఇలా ర్యాంకు కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవడంతో పాటు కౌన్సెలింగ్‌పై ఉస్మానియా వర్సిటీ అధికారులను సంప్రదించడంతో అసలు విషయం వెలుగుచూసింది. వెబ్‌సైట్ హ్యాక్ చేయడంతోనే ఈ వివరాలు బయటికొచ్చాయని భావించిన అధికారులు ఐటీ నిపుణులతో చర్చించి లోతుగా పరిశీలించారు. వెబ్‌సైట్‌తో ఏయే సైట్లు లింకయ్యాయనే అంశాన్ని గుర్తించి, ఈ మేరకు చర్యలు మొదలు పెట్టినట్లు సమాచారం.

ఆ ర్యాంకు కార్డులు చెల్లవు

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఫార్మా, విమానాశ్రయ, సిమెంట్, టెక్స్‌టైల్స్, ఫుడ్ అండ్ బేవరేజెస్, గిడ్డంగి వంటి రంగాల్లో వినియోగించే కన్వర్షన్ బెల్ట్‌లు, మోటార్లు, గేర్ బాక్స్‌ల వంటి రిపేర్లు, సర్వీసింగ్ సేవలను ఇక నుంచి పరిశ్రమ వద్దకే వచ్చి అందించనుంది నోర్డ్. ఇందుకుగాను ఎక్స్‌ట్రా మైల్ సర్వీస్ వెహికిల్‌ను బుధవారమిక్కడ ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ఏపీ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆర్ సుకుమార్, తెలంగాణ ఐటీ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం నోర్డ్ డ్రైవ్‌సిస్టమ్స్ గ్లోబల్ ఎండీ ఉల్‌రిచ్ కుచెన్‌మిస్టర్, ఇండియా ఎండీ పీఎల్ ముతుశేఖర్ మాట్లాడుతూ.. గతేడాది నోర్డ్ 560 మిలియన్ యూరోల టర్నోవర్‌ను చేరుకుందని, మన దేశంలో రూ.135 కోట్ల టర్నోవర్‌ను చేరుకున్నామని తెలిపారు. నోర్డ్ గ్లోబల్ మార్కెట్‌లో ఇండియా వాటా 5 శాతంగా ఉందని.. దీన్ని 30 శాతానికి చేర్చడమే లక్ష్యంగా సేవలను విస్తరించనున్నట్లు పేర్కొన్నారు.

పీఎన్‌బీ లాభం 12% వృద్ధి

- క్యూ1లో రూ.343 కోట్లు

న్యూఢిల్లీ: ప్రభుత్వరంగ పంజాబ్ నేషనల్ బ్యాంకు జూన్ త్రైమాసికంలో మెరుగైన ఫలితాలను ప్రకటించింది. లాభం 12 శాతం వృద్ధితో రూ.343 కోట్లుగా నమోదైంది. ఆదాయం సైతం 7 శాతం పెరిగి రూ.14,468 కోట్లకు చేరింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో లాభం రూ.306 కోట్లు, ఆదాయం రూ.13,475 కోట్లుగా ఉంది. ఆస్తుల నాణ్యత సైతం కొద్దిగా మెరుగైంది. స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పీఏ) 13.75 శాతం నుంచి 13.66 శాతానికి తగ్గగా, నికర ఎన్‌పీఏలు 9.16 శాతం నుంచి 8.67 శాతానికి దిగివచ్చాయి. దీంతో ఎన్‌పీఏలకు చేసిన కేటాయింపులు 19 శాతం తగ్గి రూ.2,559 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో ఎన్‌పీఏలకు కేటాయింపులు రూ.3,165 కోట్లు కావడం గమనార్హం. అయితే, మార్చి క్వార్టర్‌లో ఉన్న స్థూల ఎన్‌పీఏలు 12.53 శాతం కంటే పెరిగినట్టు తెలుస్తోంది. మెరుగైన ఫలితాలతో పీఎన్‌బీ స్టాక్ ధర బీఎస్‌ఈలో ఒక శాతం పెరిగి రూ.158.90 వద్ద క్లోజయింది.

బులియన్ రూ.లలో

ముంబై			
బంగారం (99.9, 10గ్రా)	28,580	▼	65
బంగారం (99.5, 10గ్రా)	28,430	▼	65
వెండి (కిలో)	37,910	▼	350
చెన్నై			
బంగారం (24 క్యారెట్లు)	– –		
బంగారం (22 క్యారెట్లు)	27,270	▼	90
వెండి (కిలో)	– –		
హైదరాబాద్			
బంగారం (24 క్యారెట్లు)	29,250	▼	60
బంగారం (22 క్యారెట్లు)	27,350	▼	60
వెండి(కిలో)	38,455	▼	470
ప్రొద్దుటూరు			
బంగారం (24 క్యారెట్లు)	29,550	▼	50
బంగారం (22 క్యారెట్లు)	27,410	▼	60
వెండి(కిలో)	39,400	▼	300
విశాఖపట్నం (మంగళవారం ధరలు)			
బంగారం (24 క్యారెట్లు)	29,300		
బంగారం (22 క్యారెట్లు)	27,400		
వెండి(కిలో)	39,900		
విజయవాడ			
బంగారం (24 క్యారెట్లు)	29,500		
బంగారం (22 క్యారెట్లు)	27,500		
వెండి(కిలో)	39,200		
ఏపీ బులియన్ అసోసియేషన్			
బంగారం (24 క్యారెట్లు)	29,470	▼	180
బంగారం (22 క్యారెట్లు)	27,260	▼	160
వెండి(కిలో)	39,200	▼	300

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారెల్)

	రాత్రి 11.30కు	మంగళవారం ముగింపు
నైమెక్స్ లైట్ స్వీట్	49.41	$49.16
బ్రెంట్	52.16	$51.78

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 3-8-2017

విశాఖ	318-00
చిత్తూరు	365-00
వరంగల్	312-00
ముంబై	360-00
చెన్నై	372-00
విజయవాడ	308-00
గోదావరి	308-00
నమక్కల్	360-00
2-8-2017 ఫామ్ ధర...	
హైదరాబాద్	310-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	3.70
బెంగళూరు	360-00
ఢిల్లీ	297-00
కోల్‌కతా	338-00

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు | ముగింపు ధర | క్రితం ముగింపు

[illegible]

24 గంటల కరెంటు వద్దంటున్నారు

మంత్రి కేటీఆర్

- రాజకీయాలు ఎన్నికలప్పుడు చూద్దాం
- పరిశ్రమలు తెప్పించే బాధ్యత నాదే..



సిరిసిల్ల: వ్యవసాయానికి 24 గంటలపాటు విద్యుత్ సరఫరా చేస్తున్నా.. కొందరు రైతులు వద్దంటున్నారని మంత్రి కె.తారక రామారావు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో బుధవారం హరితహారంలో మొక్కలు నాటారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తాము నిరంతరాయంగా కరెంట్ ఇస్తున్నా.. తమకు వద్దని కోరుతూ రైతులు తనకు మెసేజ్‌లు పెడుతున్నారని అన్నారు. గతంలో ఒకటి, రెండు గంటలు ఎక్కువ కావాలని ప్రాధేయపడేవారని, ఇప్పుడు వద్దనే పరిస్థితికి చేరారని పేర్కొన్నారు. ఎవరైనా గ్రామాల్లో చనిపోతే.. కరెంట్ ఇవ్వమని బతిమిలాడేవారని, ఇప్పుడు 24 గంటలు కరెంట్ ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 25 లక్షల బోర్లు ఉన్నాయని, అందరూ ఒకేసారి బోర్లు వేయడం ద్వారా భూగర్భ జలాలు సరిపోవడం లేదని, బోర్లు ఎత్తిపోయే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గోదావరి జలాలతో కాళేశ్వరం ఎత్తిపోతల ద్వారా తెలంగాణలోని మెట్ట ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని వివరించారు. పరిశ్రమలశాఖ మంత్రిగా రాష్ట్రానికి, సిరిసిల్ల ప్రాంతానికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు. యువతకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలు మాట్లాడుకుందామని, ఇప్పుడు అభివృద్ధి చేసుకుందామని సూచించారు. ప్రజలు అందరికంటే తెలివైన వారని, ఎన్నికలప్పుడు వారి విజ్ఞత ప్రదర్శిస్తారని కేటీఆర్ అన్నారు. నేరెళ్ల దళితులపై పోలీసులు 'థర్డ్ డిగ్రీ' ప్రయోగించిన ఘటనపై మంత్రి కేటీఆర్ ఏమీ మాట్లాడలేదు. ప్రతిపక్షాలు నేరెళ్ల ఘటనపై తీవ్రంగా స్పందించినా.. మంత్రి కేటీఆర్ మౌనం వహించడం రాజకీయంగా చర్చనీయాంశమైంది.

మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి కన్నుమూత



సాక్షి, కామారెడ్డి: స్వాతంత్ర్య సమరయోధుడు, కామారెడ్డి తొలి ఎమ్మెల్యే జీడిపల్లి విఠల్‌రెడ్డి (95) బుధవారం ఉదయం హైదరాబాద్‌లో కన్నుమూశారు. విఠల్‌రెడ్డి కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యేగా 1952 –57 వరకు పని చేశారు. మాచారెడ్డి మండలం ఫరీదుపేటకు చెందిన విఠల్‌రెడ్డి 1922లో జన్మించారు. అక్షరాభ్యాసం సొంత ఊళ్లోనే జరిగింది. సిరిసిల్లలో ప్రాథమిక విద్య, హైదరాబాద్‌లో హైస్కూల్, ఇంటర్, డిగ్రీ, ఎల్ఎల్‌బీ చదివారు. అనంతరం కామారెడ్డిలో న్యాయవాద వృత్తిని స్వీకరించారు. న్యాయవాదిగా పనిచేస్తూనే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న విఠల్‌రెడ్డి జైలు జీవితం కూడా అనుభవించారు. నిజాం వ్యతిరేక పోరాటంలోనూ చురుకుగా పాల్గొన్నారు. 1969 తెలంగాణ పోరాటంలో చురుకైన పాత్ర పోషించారు. విఠల్‌రెడ్డికి ఇద్దరు కుమారులు, నలుగురు కుమార్తెలు. వారిలో ఒక కుమారుడు, కూతురు అమెరికాలో ఉంటున్నారు. విఠల్‌రెడ్డి భౌతికకాయాన్ని బుధవారం కామారెడ్డికి తీసుకువచ్చారు. శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

ముగ్గురు రైతుల ఆత్మహత్య

చేవెళ్ల/దుబ్బాక/చిన్నకోడూరు: అప్పుల బాధతో వేర్వేరుచోట్ల ముగ్గురు రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కటికం రాంచంద్రయ్య (38) గత ఏడాది మూడెకరాల్లో పత్తి, మొక్కజొన్న పంటలు వేశాడు. దిగుబడి బాగా తక్కువగా వచ్చింది. ఈ పంటల సాగు కోసం రూ.3 లక్షలు వడ్డీకి తెచ్చాడు. ఈ ఏడాది కూడా పంటంతా ఎండుముఖం పట్టింది. అప్పులు ఎలా తీర్చాలోనన్న ఆవేదనతో మంగళవారం రాత్రి పొలం వద్దకు వెళ్లి క్రిమిసంహారక మందు తాగాడు. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామానికి చెందిన పోశమొళ్ల శ్యామప్ప (42) తనకున్న ఐదెకరాల పొలాన్ని సాగు చేసుకుంటున్నాడు. బ్యాంకులో తీసుకున్న రుణం రూ.1.50 లక్షలకు చేరింది. ప్రభుత్వం రూ. లక్ష రుణమాఫీ చెల్లిస్తుందని, మిగతా డబ్బు చెల్లించాలని ఇటీవల అధికారులు నోటీసు అందజేశారు. కుటుంబ పోషణ, కూతుళ్ల చదువు కోసం మరో లక్ష తెలిసిన వారి వద్ద తీసుకున్నాడు. ఇక అప్పులు తీరేమార్గం లేదని మనస్తాపం చెందిన రైతు బుధవారం పురుగుల మందు తాగాడు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం ఇబ్రహీంనగర్‌కు చెందిన కొంతం కనకయ్య (50) అప్పు చేసి తన రెండు ఎకరాల్లో పత్తి సాగుచేశాడు. కూలీ పనులకు కూడా వెళ్తుంటాడు. వర్షాలు లేక పంట ఎండిపోవడం, కూలీ పనులు దొరకకపోవడంతో కుటుంబపోషణ భారంగా మారింది. చేసిన అప్పులు తీర్చే మార్గం లేక బుధవారం పొలంలో చెట్టుకు ఉరి వేసుకున్నాడు.

ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి

దుబ్బాక: ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి చెందాడు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పోతారెడ్డిపేటకు చెందిన రైతు బ్యాగరి నరేష్ (28) మంగళవారం మధ్యాహ్నం పొలానికి వెళ్లాడు. రాత్రి వరకూ ఇంటికి తిరిగి రాలేదు. బుధవారం ఉదయం కుటుంబసభ్యులు గాలించారు. పొలం గట్టుపై దుస్తులు, సెల్‌ఫోన్ కనిపించాయి. బావిలో పాతాళగరిగ వేసి గాలించినా అతని ఆచూకీ చిక్కలేదు. పోలీసుల సాయంతో రెండు మోటార్లు పెట్టి నీటిని తోడేయగా నరేష్ మృతదేహం కనిపించింది. బావి మోటారుకు మరమ్మతు చేసే క్రమంలో పడిపోయి మృతి చెందాడని భావిస్తున్నారు. గత రెండేళ్లలో అతని తల్లిదండ్రులు, సోదరుడు మరణించారు. నేడు నరేష్ మృతితో అతని భార్య, కుమారుడు దిక్కులేనివారయ్యారు.

(9వ పేజీ తరువాయి)

501	145 /A6	పట్టా	మెట్ట		ఎం.డి.ఆదీల్ తండ్రి ఎం.డి.షంషోద్దీన్	170				-	-	-	-
502	145 /A7	పట్టా	మెట్ట		ఎం.డి.అల్లావుద్దీన్ తండ్రి ఎం.డి.నసీరుద్దీన్	171				-	-	-	-
503	145 /A5	పట్టా	మెట్ట		జి.విజయనారాయణరెడ్డి తండ్రి కిష్టారెడ్డి	172				-	-	-	-
504	145 /A9	పట్టా	మెట్ట		గఫార్ హాజి షుకూర్	173				-	-	-	-
505	145/ A9	పట్టా	మెట్ట		జావెద్ అస్లాం తండ్రి అస్లాం గఫార్	174				-	-	-	-
506	146 A/1	పట్టా	మెట్ట	0-27	బొంత ఎల్లయ్య తండ్రి పెద్ద భీమయ్య	145	149	145	147	-	-	-	-
507	146 A/2	పట్టా	మెట్ట		బొంత మణెమ్మ భర్త బాలయ్య	145	149	145	147	-	-	-	-
508	146 A/3	పట్టా	మెట్ట		బొంత శ్యాం తండ్రి పెద్ద భీమయ్య	145	149	145	147	-	-	-	-
509	146 AA/1	పట్టా	మెట్ట		టి.దినేష్‌రెడ్డి తండ్రి కృపాకర్‌రెడ్డి	145	149	145	147	-	-	-	-
510	146 AA/2	పట్టా	మెట్ట		జి.విజయనారాయణరెడ్డి తండ్రి కిష్టారెడ్డి	145	149	145	147	-	-	-	-
511	146 /E	పట్టా	మెట్ట		ఎం.డి.అల్లోదీన్ తండ్రి నసీరోద్దీన్	145	149	145	147	-	-	-	-
512	150 A/1	పట్టా	మెట్ట	1-13	ఫక్రుద్దీన్ తండ్రి కతాల్ అహ్మద్	145	151	144	149	-	-	-	-
513	150 A/2	పట్టా	మెట్ట		అహ్మద్ తండ్రి కతాల్ అహ్మద్	145	151	144	149	-	-	-	-
514	150 A/3	పట్టా	మెట్ట		యూసుఫ్ తండ్రి కతాల్ అహ్మద్	145	151	144	149	-	-	-	-
515	150 A/4	పట్టా	మెట్ట		షరీఫ్ తండ్రి కతాల్ అహ్మద్	145	151	144	149	-	-	-	-
516	150 AA	పట్టా	మెట్ట		లింగంపేట బక్రత్‌బీ భర్త ఖయ్యూమ్‌సాబ్	145	151	144	149	-	-	-	-
517	159 /A1	పట్టా	మెట్ట	0-17	ఈదె సత్తయ్య తండ్రి నర్సిములు	163	192	118	160	-	-	-	-
518	159 /A2	పట్టా	మెట్ట	0-17	ఈదె చిన్నమ్మ భర్త నారాయణ	163	192	118	160	-	-	-	-
519	159 /A3	పట్టా	మెట్ట	0-17	ఈదె ఆంజనేయులు తండ్రి నర్సిములు	163	192	118	160	-	-	-	-
520	159 /A4	పట్టా	మెట్ట	0-17	ఈదె సంజీవ తండ్రి నర్సిములు	163	192	118	160	-	-	-	-
521	159 /A5	పట్టా	మెట్ట	0-17	ఈదె వెంకటేష్ తండ్రి నర్సిములు	163	192	118	160	-	-	-	-
522	159/ A/AA	పట్టా	మెట్ట	2-06	ఈదె పెంటయ్య తండ్రి సాయన్న	163	192	118	160	-	-	-	-
523	159 /A/E	పట్టా	మెట్ట	1-03	ఈదె సత్య భర్త కాశన్న	163	192	118	160	-	-	-	-
524	159 /EE	పట్టా	మెట్ట	1-02	ఈదె బాలయ్య తండ్రి చిన్నయ్య	163	192	118	160	-	-	-	-
525	159/A A/AA	పట్టా	మెట్ట	3-08	ఈదె లక్ష్మ భర్త మొగులయ్య	163	192	118	160	-	-	-	-
526	159/ AA/2	పట్టా	మెట్ట	1-24	ఈదె మొగులయ్య తండ్రి మాసయ్య	163	192	118	160	-	-	-	-
527	159/ AA/3	పట్టా	మెట్ట	1-24	ఈదె మొగులయ్య తండ్రి మాసయ్య	163	192	118	160	-	-	-	-
528	160/ A/A1	పట్టా	మెట్ట	10-33	టి.దినేష్‌రెడ్డి తండ్రి కృపాకర్‌రెడ్డి	162	193	159	V.B	-	-	-	-
529	160/ A/A2	పట్టా	మెట్ట		ఈదె కాశన్న తండ్రి చిన్నయ్య	162	193	159	V.B	-	-	-	-
530	160/ A/A3	పట్టా	మెట్ట		ఈదె బాలయ్య తండ్రి చిన్నయ్య	162	193	159	V.B	-	-	-	-
531	160/ A/A4	పట్టా	మెట్ట		ఈదె మొగులయ్య తండ్రి మాచయ్య	162	193	159	V.B	-	-	-	-
532	160/ A/A5	పట్టా	మెట్ట		ఈదె మొగులయ్య తండ్రి మాచయ్య	162	193	159	V.B	-	-	-	-
533	160/ A/AA	పట్టా	మెట్ట		ఈదె చిన్నమ్మ భర్త నారాయణ	162	193	159	V.B	-	-	-	-
534	162 /A	పట్టా	మెట్ట	4-05	సి.లక్ష్మీప్రియ భర్త శ్రావణ్‌కుమార్‌రెడ్డి	161	160	163	V.B	-	-	-	-
535	162/ E	పట్టా	మెట్ట	4-25	బి.కృష్ణయ్య తండ్రి నర్సయ్య	161	160	163	V.B	-	-	-	-
536	162 /AA	పట్టా	మెట్ట	1-01	కుల్లయ్యరెడ్డి తండ్రి కుల్లయ్యరెడ్డి	161	160	163	V.B	-	-	-	-
537	163 /A	పట్టా	మెట్ట	16-24	డి.శ్రీనివాస్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి	118	159	118	162	-	-	-	-
538	163/ AA	పట్టా	మెట్ట		పి.మహేశ్వర్‌రావు తండ్రి నాగయ్య	118	159	118	162	-	-	-	-
539	163/ E	పట్టా	మెట్ట		కుల్లయ్యరెడ్డి తండ్రి కుల్లయ్యరెడ్డి	118	159	118	162	-	-	-	-
540	163/ EE	పట్టా	మెట్ట		సి.లక్ష్మీప్రియ భర్త శ్రావణ్‌కుమార్‌రెడ్డి	118	159	118	162	-	-	-	-
541	163/ U	పట్టా	మెట్ట		కుల్లయ్యరెడ్డి తండ్రి కుల్లయ్యరెడ్డి	118	159	118	162	-	-	-	-
542	164 A	పట్టా	మెట్ట	0-13	శ్రీరాములు తండ్రి వెంకటయ్య	118/1	118/1	165	118/1	-	-	-	-
543	164 AA	పట్టా	మెట్ట		రఘురాములు తండ్రి వెంకటయ్య					-	-	-	-
544	164 E	పట్టా	మెట్ట		కృష్ణయ్య తండ్రి వెంకటయ్య					-	-	-	-
545	164 EE	పట్టా	మెట్ట		బాలేశ్వర్ తండ్రి వెంకటయ్య					-	-	-	-
546	164 U	పట్టా	మెట్ట		రాజు తండ్రి వెంకటయ్య					-	-	-	-
547	165	పట్టా	మెట్ట	0-16	సి.లక్ష్మీప్రియ భర్త శ్రావణ్‌కుమార్‌రెడ్డి	174	166	167	164	-	-	-	-
548	166 A/1	పట్టా	మెట్ట	0-26	వై.శ్రీనివాసులు తండ్రి ఆంజనేయులు	165	147	167	118/1	-	-	-	-
549	166 A/2	పట్టా	మెట్ట		వై.శంకరమ్మ భర్త లక్ష్మయ్య	165	147	167		-	-	-	-
550	166 AA	పట్టా	మెట్ట		నిశాత్తరున్నుమ్ భర్త ఎం.డి.ముజాహిద్ అలీ కురేషి	165	147	167		-	-	-	-
551	167 /A	పట్టా	మెట్ట	2-20	ఎన్.మాధవి తండ్రి శ్రీవర్ధన్‌రెడ్డి	173	146	145	165	-	-	-	-
552	167 /AA	పట్టా	మెట్ట	9-08	అంజుమ్ సమ్రీన్ తండ్రి అల్లావుద్దీన్	173	146	145	165	-	-	-	-
553	167 /AA/1	పట్టా	మెట్ట	0-11	ఎల్కిచర్ల శంకరమ్మ భర్త లక్ష్మయ్య	173	146	145	165	-	-	-	-
554	167 /AA/2	పట్టా	మెట్ట	0-11	ఎల్కిచర్ల శ్రీనివాసులు తండ్రి ఆంజనేయులు	173	146	145	165	-	-	-	-
555	168 /A	పట్టా	మెట్ట	2-01	విస్లావత్ మణెమ్మ భర్త బీమ్లు	169	167	145	167	-	-	-	-
556	168 /AA	పట్టా	మెట్ట	1-00	ధనలక్ష్మి దూబె భర్త ఉమేష దూబె	169	167	145	167	-	-	-	-
557	169 /A1	పట్టా	మెట్ట	0-34	గోపాల్‌రెడ్డి తండ్రి ఆంజనేయులురెడ్డి	173	168	145	173	-	-	-	-
558	169 /A2	పట్టా	మెట్ట	1-00	మహ్మద్ జాబి తండ్రి ఫరీద్	173	168	145	173	-	-	-	-
559	169 /AA	పట్టా	మెట్ట	0-20	విస్లావత్ రాందాస్ తండ్రి బోజ్యా	173	168	145	173	-	-	-	-
560	169 /E1	పట్టా	మెట్ట	0-17	కొండల్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి	173	168	145	173	-	-	-	-
561	169 /E2	పట్టా	మెట్ట	1-17	టి.దినేష్‌రెడ్డి తండ్రి కృపాకర్‌రెడ్డి	173	168	145	173	-	-	-	-
562	169 /E3	పట్టా	మెట్ట	1-14	మైస చెన్నయ్య తండ్రి రంగయ్య	173	168	145	173	-	-	-	-
563	169 /EE	పట్టా	మెట్ట	2-00	మంగళి రామలక్ష్మమ్మ భర్త సత్యం	173	168	145	173	-	-	-	-
564	173	పట్టా	మెట్ట	10-31	ముజాహిద్ అలీ ఖురేషి తండ్రి సుజాత్ అలీ	174	169	169	174	-	-	-	-
565	173	పట్టా	మెట్ట		ముజాహిద్ అలీ ఖురేషి తండ్రి సుజాత్ అలీ	174	169	169	174	-	-	-	-
566	173	పట్టా	మెట్ట		ఎన్.మాధవి భర్త శ్రీవర్ధన్‌రెడ్డి	174	169	169	174	-	-	-	-
567	173	పట్టా	మెట్ట		వై.శంకరమ్మ భర్త లక్ష్మయ్య	174	169	169	174	-	-	-	-
568	173	పట్టా	మెట్ట		వై.శ్రీనివాసులు తండ్రి ఆంజనేయులు	174	169	169	174	-	-	-	-
569	174	పట్టా	మెట్ట	0-09	ఈటె శంకరయ్య తండ్రి నాగయ్య	175	173	172	118	-	-	-	-
570	174	పట్టా	మెట్ట	1-26	ఈటె భీమయ్య తండ్రి నాగయ్య	175	173	172	118	-	-	-	-
571	174	పట్టా	మెట్ట	0-20	ఈటె వెంకటేష్ తండ్రి భీమయ్య	175	173	172	118	-	-	-	-
572	174	పట్టా	మెట్ట	0-20	ముజాహిద్ అలీ ఖురేషి తండ్రి సుజత్ అలీ	175	173	172	118	-	-	-	-
573	174	పట్టా	మెట్ట	0-26	ముజాహిద్ అలీ ఖురేషి తండ్రి సుజత్ అలీ	175	173	172	118	-	-	-	-
574	174	పట్టా	మెట్ట	1-26	ఈటె జంగయ్య తండ్రి నాగయ్య	175	173	172	118	-	-	-	-
575	174	పట్టా	మెట్ట	1-16	ఈటె కొండమ్మ తండ్రి శంకరయ్య	175	173	172	118	-	-	-	-
576	174	పట్టా	మెట్ట	0-22	ఈటె బాలస్వామి తండ్రి భీమయ్య	175	173	172	118	-	-	-	-
577	174	పట్టా	మెట్ట	6-01	ఈటె వెంకటమ్మ తండ్రి రాములు	175	173	172	118	-	-	-	-
578	192 A	ఇనాం పట్టా	మెట్ట	6-39	జిట్ల శ్రీనివాస్ తండ్రి బాలయ్య	159	118/1	118/1	118/1	-	-	-	-
579	192 AA	ఇనాం పట్టా	మెట్ట		అత్తెలి రాములమ్మ భర్త చెన్నయ్య	159				-	-	-	-
580	192 E	ఇనాం పట్టా	మెట్ట		ఆంజనేయులు తండ్రి పెద్ద భీరయ్య	159				-	-	-	-
581	192 EE/1	ఇనాం పట్టా	మెట్ట		ఎ.శ్రీనివాస్ తండ్రి బాలయ్య	159				-	-	-	-
582	192 EE/2	ఇనాం పట్టా	మెట్ట		ఎ.మల్లేష్ తండ్రి బాలయ్య	159				-	-	-	-
583	19 2U	ఇనాం పట్టా	మెట్ట		ఈటె వెంకటయ్య తండ్రి సాయన్న	159				-	-	-	-
584	19 2 U	ఇనాం పట్టా	మెట్ట		ఈటె వెంకటమ్మ భర్త వెంకటయ్య	159				-	-	-	-
585	192 Ru/1	ఇనాం పట్టా	మెట్ట		చౌట భీరయ్య తండ్రి బుడ్డయ్య	159				-	-	-	-
586	192 Ru/2	ఇనాం పట్టా	మెట్ట		బనికని కృష్ణయ్య తండ్రి నారాయణ	159				-	-	-	-
587	192 Ru	ఇనాం పట్టా	మెట్ట		అత్తెలి దేవమ్మ భర్త బాలయ్య	159				-	-	-	-
588	192 Lu/1	ఇనాం పట్టా	మెట్ట		అత్తెలి భీరప్ప తండ్రి పెంటయ్య	159				-	-	-	-
589	192 Lu/2	ఇనాం పట్టా	మెట్ట		అత్తెలి చెన్నప్ప తండ్రి పెంటయ్య	159				-	-	-	-
590	192 Lu/3	ఇనాం పట్టా	మెట్ట		అత్తెలి ఎల్లప్ప తండ్రి పెంటయ్య	159				-	-	-	-
591	193	పట్టా	మెట్ట	4-13	మహ్మద్ సాదిక్ తండ్రి ఎక్బాల్	160	118	118	118	-	-	-	-
592	193	పట్టా	మెట్ట	0-16	అత్తెలి బీరయ్య తండ్రి పెంటయ్య	160	118	118	118	-	-	-	-
593	193	పట్టా	మెట్ట	0-17	ఎ.చెన్నప్ప తండ్రి పెంటయ్య	160	118	118	118	-	-	-	-
594	193	పట్టా	మెట్ట	0-16	ఎ.ఎల్లప్ప తండ్రి పెంటయ్య	160	118	118	118	-	-	-	-
595	194 /A	సీలింగ్ అసైన్డ్	మెట్ట	14-02	హన్మ్య తండ్రి హేమ్లు	111	118	195	111	-	-	-	-
596	194 /AA	సీలింగ్ అసైన్డ్	మెట్ట		లావుద్య రుకలి భర్త మంజ్య	111	118	195	111	-	-	-	-
597	194 /AA/1	సీలింగ్ అసైన్డ్	మెట్ట		లావుద్య లక్య తండ్రి రాంచందర్	111	118	195	111	-	-	-	-
598	194 /E	సీలింగ్ అసైన్డ్	మెట్ట		లావుద్య బాల్య తండ్రి మంజ్య	111	118	195	111	-	-	-	-
599	194 /E1	సీలింగ్ అసైన్డ్	మెట్ట		లావుద్య మన్య తండ్రి పూర్య	111	118	195	111	-	-	-	-
600	194 /EE	సీలింగ్ అసైన్డ్	మెట్ట		లావుద్య రాములు తండ్రి సంజ్య	111	118	195	111	-	-	-	-
601	194 /U	సీలింగ్ అసైన్డ్	మెట్ట		కేతావత్ హన్మ్య తండ్రి దాన్‌సింగ్	111	118	195	111	-	-	-	-
602	194 /UU	సీలింగ్ అసైన్డ్	మెట్ట		బీంమ్లీ భర్త రాములు	111	118	195	111	-	-	-	-
603	194 /YE	సీలింగ్ అసైన్డ్	మెట్ట		లావుద్య సజ్జ తండ్రి హేమ్లు	111	118	195	111	-	-	-	-
604	194 /YEE	సీలింగ్ అసైన్డ్	మెట్ట		లావుద్య జలందర్ తండ్రి భీమ్లు	111	118	195	111	-	-	-	-
605	194 /I	సీలింగ్ అసైన్డ్	మెట్ట		లావుద్య దాస్లి భర్త లక్ష్మణ్	111	118	195	111	-	-	-	-
606	194 /O	సీలింగ్ అసైన్డ్	మెట్ట		లావుద్య కుర్మ్య తండ్రి మంజ్య	111	118	195	111	-	-	-	-
607	194 /OO	సీలింగ్ అసైన్డ్	మెట్ట		లావుద్య చంద్య తండ్రి మంజ్య	111	118	195	111	-	-	-	-
608	194 /RU	సీలింగ్ అసైన్డ్	మెట్ట		లావుద్య లక్ష్మణ్ తండ్రి పూర్య	111	118	195	111	-	-	-	-
609	194 /RUU	సీలింగ్ అసైన్డ్	మెట్ట		లావుద్య కిష్ట్యా తండ్రి పూర్య	111	118	195	111	-	-	-	-
610	194 /LUU	సీలింగ్ అసైన్డ్	మెట్ట		లావుద్య రాంచందర్ తండ్రి హేమ్లు	111	118	195	111	-	-	-	-
611	195 A1	సీలింగ్ పట్టా	మెట్ట	10-04	లావుద్య లక్య తండ్రి రాంచందర్	115	118/3	196	194	-	-	-	-
612	195 A2	సీలింగ్ పట్టా	మెట్ట		హన్మ్య తండ్రి హేమ్లు	115		196	194	-	-	-	-
613	195 A3	సీలింగ్ పట్టా	మెట్ట		లావుద్య రుకలి భర్త మంజ్య	115		196	194	-	-	-	-
614	195 AA1	సీలింగ్ పట్టా	మెట్ట		లావుద్య బోజ్యా తండ్రి మంజ్య	115		196	194	-	-	-	-
615	195 AA2	సీలింగ్ పట్టా	మెట్ట		లావుద్య బాల్య తండ్రి మంజ్య	115		196	194	-	-	-	-
616	195 AA3	సీలింగ్ పట్టా	మెట్ట		లావుద్య కుర్మ్య తండ్రి మంజ్య	115		196	194	-	-	-	-
617	195 AA4	సీలింగ్ పట్టా	మెట్ట		లావుద్య చంద్య తండ్రి హర్య	115		196	194	-	-	-	-
618	195 AA5	సీలింగ్ పట్టా	మెట్ట		మన్య తండ్రి పూర్య	115		196	194	-	-	-	-
619	195	సీలింగ్ పట్టా	మెట్ట		లావుద్య కిష్ట్యా తండ్రి పూర్య	115		196	194	-	-	-	-
620	195 EE	సీలింగ్ పట్టా	మెట్ట		లావుద్య గోవింద్ తండ్రి పూర్య	115		196	194	-	-	-	-
621	19 5U	సీలింగ్ పట్టా	మెట్ట		లావుద్య లోక్య తండ్రి పూర్య	115		196	194	-	-	-	-
622	195 Ye/1	సీలింగ్ పట్టా	మెట్ట		లావుద్య మన్య తండ్రి పూర్య	115		196	194	-	-	-	-
623	195 Ye/2	సీలింగ్ పట్టా	మెట్ట		లావుద్య బీమ్లీ తండ్రి రమణ	115		196	194	-	-	-	-
624	195 Ru	సీలింగ్ పట్టా	మెట్ట		లావుద్య లక్ష్మణ్ తండ్రి పూర్య	115		196	194	-	-	-	-
625	195 Ru	సీలింగ్ పట్టా	మెట్ట		లావుద్య కిష్ట్యా తండ్రి పూర్య	115		196	194	-	-	-	-
626	195 /Lu	సీలింగ్ పట్టా	మెట్ట		లావుద్య సజ్య తండ్రి హేమ్లు	115		196	194	-	-	-	-
627	195/ Lu	సీలింగ్ పట్టా	మెట్ట		లావుద్య రాంచందర్ తండ్రి హేమ్లు	115		196	194	-	-	-	-
628	195 Ye	సీలింగ్ పట్టా	మెట్ట		లావుద్య రమణ తండ్రి హేమ్లు	115		196	194	-	-	-	-
629	19 5Ye1	సీలింగ్ పట్టా	మెట్ట		లావుద్య లక్య తండ్రి రాంచందర్	115		196	194	-	-	-	-
630	195 Ye2	సీలింగ్ పట్టా	మెట్ట		లావుద్య రాములు తండ్రి సజ్య	115		196	194	-	-	-	-
		Total		700-38									

ఈ ప్రకటన సంబంధితులందరికీ రైట్ టు కాంపెన్సేషన్ అండ్ ట్రాన్సపరెన్సీ ఇన్ ల్యాండ్ ఎక్విజిషన్, రిహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్ (తెలంగాణ అమెండ్‌మెంట్) యాక్ట్, 2016 (యాక్ట్ నం. 21ఆఫ్ 2017) ద్వారా సవరించిన విధంగా రైట్ టు ఫెయిర్ కాంపెన్సేషన్ అండ్ ట్రాన్సపరెన్సీ ఇన్ ల్యాండ్ ఎక్విజిషన్, రిహాబిలిటేషన్ అండ్ రీసెటిల్‌మెంట్ యాక్ట్ 2013 (సెంట్రల్ యాక్ట్ నం. 30/2013)లోని సెక్షన్ 11(1)లోని నిబంధనల క్రింద చేయబడినది.

భూమి ప్లానును జిల్లా కలెక్టర్ మరియు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయం LA & R&R యూనిట్–II ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ మహబూబ్‌నగర్/EE PRLIS, Div-V, జడ్చర్లలో ఏ పనిరోజునైనా పనివేళలలో తనిఖీ చేసుకోవచ్చును. సదరు చట్టంలోని సెక్షన్12లో ఏర్పాటు చేసిన మరియు నిర్దిష్టపరిచిన విధంగా వారి పనికోసం తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్ కమ్ అప్రాప్రియేట్ గవర్నమెంట్ వారు భూమిలోకి ప్రవేశించి, సర్వే చేసి ఏదేని భూమి స్థాయిలను తీసుకొనుటకు సబ్ సాయిల్ త్రవ్వుటకు లేదా బోరువేయుటకు మరియు అవసరమైన అన్ని ఇతర చర్యలు తీసుకొనుటకు EE PRLIS అధికారి వారికి మరియు వారి సిబ్బందికి అధికారం ఇస్తున్నారు.

చట్టంలోని సెక్షను 11(4) క్రింద కలెక్టర్ ముందస్తు అనుమతి లేకుండా అట్టి ప్రకటన ప్రచురణ తేదీ నుంచి ఏ వ్యక్తి భూమికి సంబంధించి ఎటువంటి వ్యవహారములు అంటే అమ్మకం/ కొనుగోలు మొదలగునవి చేయరాదు లేదా సదరు భూమి పై ఎటువంటి తాకట్టు రుణభారాలు కల్పించరాదు లేదా దానికి కారణం కారాదు.

సేకరణకు ఏవేని అభ్యంతరాలు ఉంటే ప్రయోజనంగల వ్యక్తులు/పరిహారం సంప్రదింపుల ద్వారా సెటిల్‌మెంట్‌కు ప్రభావితులైన వారందరి నుండి క్లెయిమ్‌లను జిల్లా కలెక్టర్/అధీకృత అధికారి సమక్షంలో చట్టంలోని సెక్షను 15 క్రింద ఏర్పాటు చేసిన విధంగా ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుంచి 60 (అరవై) రోజులలోగా భూమి ప్రయోజనం గల వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/–
భూసేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, LA & R&R యూనిట్–II ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, మహబూబ్‌నగర్

సం/–
జాయింట్ కలెక్టర్ మహబూబ్‌నగర్

సం/–
జిల్లా కలెక్టర్ మహబూబ్‌నగర్



హరికృష్ణకు మూడో స్థానం

బీల్ ఓపెన్ అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ పెంటేల హరికృష్ణ మూడో స్థానం సంపాదించాడు. స్విట్జర్లాండ్‌లో బుధవారం ముగిసిన ఈ టోర్నీలో హరికృష్ణ 5.5 పాయింట్లు సాధించాడు. చివరిదైన తొమ్మిదో రౌండ్‌లో హరికృష్ణ తెల్లపావులతో ఆడుతూ 29 ఎత్తుల్లో ఎటెన్ని బాక్రోట్ (ఫ్రాన్స్) చేతిలో ఓడిపోయాడు. ఈ టోర్నీలో హరికృష్ణకిదే తొలి ఓటమి కావడం గమనార్హం. ఐదు గేమ్‌లను 'డ్రా' చేసుకున్న హరికృష్ణ, మరో మూడు గేముల్లో గెలిచాడు. 6.5 పాయింట్లతో బాక్రోట్ విజేతగా అవతరించగా... ప్రపంచ మహిళల చాంపియన్ హూ ఇఫాన్ (చైనా) 6 పాయింట్లతో రన్నరప్‌గా నిలిచింది.

'రెండు'లోనే ముగించాలని...

సిరీస్ విజయంపై భారత్ కన్ను • తీవ్ర ఒత్తిడిలో శ్రీలంక • నేటి నుంచి రెండో టెస్టు • తుది జట్టులోకి రాహుల్

కొద్ది రోజుల క్రితం టీమిండియా నంబర్‌వన్ టెస్టు జట్టు హోదాలోనే శ్రీలంకలో అడుగు పెట్టింది. భారత్ ఆటపై అపార నమ్మకం ఉన్నా... సొంతగడ్డపై శ్రీలంక మరీ ఇంత పేలవంగా ఆడి తలవంచుతుందని కూడా ఎవరూ ఊహించలేదు. కానీ తొలి టెస్టులో ఆ జట్టు ప్రదర్శన ఇరు జట్ల మధ్య అంతరాన్ని భారీగా పెంచేసింది. అద్భుత ఫామ్‌లో ఉన్న టీమిండియాను లంక ఇక ముందు కూడా ఆపే అవకాశం కనిపించడం లేదు. అదే జరిగితే వరుసగా రెండో పర్యటనలోనూ సిరీస్ భారత్ సొంతమవుతుంది.

రెండేళ్ల క్రితం తొలి టెస్టులో ఓడి ఆ తర్వాత వరుసగా రెండు విజయాలతో భారత బృందం సిరీస్‌ను తమ ఖాతాలో వేసుకుంది. నాటితో పోలిస్తే ఇప్పుడు మన జట్టు మరింత పటిష్టంగా మారగా, శ్రీలంక జట్టు మాత్రం ఎన్నడూ లేనంత బలహీనంగా కనిపిస్తోంది. పైగా కీలక ఆటగాళ్లు గాయపడటంతో తుది జట్టును ఎంచుకునే విషయంలో కూడా లంక తర్జనభర్జన పడుతోంది. ఈ నేపథ్యంలో ఆతిథ్య జట్టు ప్రత్యర్థికి ఏమాత్రం పోటీ ఇస్తుందో చూడాలి.



31 ఈ మ్యాచ్‌తో భారత్ తరఫున కనీసం 50 టెస్టులు ఆడిన 31వ క్రికెటర్‌గా పుజారా గుర్తింపు పొందనున్నాడు

28 రాహుల్ తుది జట్టులోకి వస్తే కెప్టెన్‌గా తుది జట్టు విషయంలో కోహ్లి తన ప్రత్యేకతను మరోసారి నిలబెట్టుకున్నట్లవుతుంది. వరుసగా 27 టెస్టుల్లో కనీసం ఒక్క ఆటగాడినైనా మార్చిన కోహ్లి... 28వ టెస్టులోనూ దానిని కొనసాగించనున్నాడు.

కొలంబో: శ్రీలంకతో తొలి టెస్టులో ఘన విజయం సాధించిన భారత్ సిరీస్ విజయంపై దృష్టి పెట్టింది. నేటి నుంచి ఇక్కడి సింహాలీస్ స్పోర్ట్స్ క్లబ్‌లో ఇరు జట్ల మధ్య రెండో టెస్టు జరగనుంది. తొలి మ్యాచ్‌లో భారత్ 304 పరుగుల తేడాతో గెలిచింది. అనారోగ్యం నుంచి కోలుకున్న శ్రీలంక కెప్టెన్ దినేశ్ చండిమాల్ ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగుతుండగా... భారత జట్టులోకి లోకేశ్ రాహుల్ రావడం ఖాయమైంది.

అందరూ ఫామ్‌లో...

గాలే టెస్టులో భారత జట్టు టాప్–5 బ్యాట్స్‌మెన్ అంతా కనీసం అర్ధ సెంచరీ అయినా సాధించారు. వీరిలో ధావన్, పుజారా, కోహ్లి సెంచరీలతో చెలరేగారు. ఈ మ్యాచ్‌లో భారత్ రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి 840 పరుగులను అతి వేగంగా 4.5 రన్‌రేట్‌తో సాధించింది. కాబట్టి బ్యాటింగ్ విషయంలో టీమిండియా ఏ రకంగా కూడా ఆందోళన చెందాల్సిన పని లేదు. అయితే తుది జట్టులో ఒక కీలక మార్పు జరగనుంది. ఓపెనర్ ముకుంద్ స్థానంలో రాహుల్ బరిలోకి దిగుతున్నట్లు కోహ్లి ఇప్పటికే ప్రకటించాడు. ఆస్ట్రేలియాతో సిరీస్‌లో ఏడు ఇన్నింగ్స్‌లలో ఆరు అర్ధ సెంచరీలు చేసిన అనంతరం ఆటకు దూరమయ్యాడు. ఇప్పుడు అతని రాక జట్టు బలాన్ని మరింత పెంచనుంది. బౌలింగ్ విభాగంలో గత మ్యాచ్‌లో భారత జట్టులో అందరూ వికెట్లు తీశారు. హార్దిక్ పాండ్యా కూడా తన తొలి మ్యాచ్‌లోనే ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అయితే పిచ్ స్పిన్‌కు అనుకూలించే అవకాశం ఉండటంతో భారత్ మూడో స్పిన్నర్‌ను ఆడించే ఆలోచన ఉంది. కుల్దీప్ యాదవ్‌ను జట్టులోకి తీసుకుంటే పాండ్యా తప్పుకోవాల్సి రావచ్చు. ఓవరాల్‌గా దుర్భేద్యంగా కనిపిస్తున్న భారత్‌ను నిలువరించాలంటే లంక తీవ్రంగా శ్రమించాలి.

హెరాత్ ఆడతాడా?

తొలి టెస్టులో పరాజయంతో పాటు కీలక ఆటగాళ్ల గాయాలు లంక మానసిక స్థైర్యాన్ని దెబ్బ తీశాయి. గాయం కారణంగా ప్రధాన బ్యాట్స్‌మన్ అసెలా గుణరత్నే తప్పుకోవడం జట్టును బలహీనం చేసింది. అతని స్థానంలో తిరిమన్నె లేదా ధనంజయ డి సిల్వా బరిలోకి దిగుతారు. హెరాత్ గాయంతో గత టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కే రాలేదు. అతని ఫిట్‌నెస్‌పై ఇంకా స్పష్టత లేకపోయినా... ఆడాలని లంక కోరుకుంటోంది. శ్రీలంక కూడా ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగాలని భావిస్తోంది. మరో లెఫ్టార్మ్ స్పిన్నర్ మలింద పుష్పకుమారకు తొలి టెస్టు ఆడే అవకాశం లభించవచ్చు. మరోవైపు కెప్టెన్, కీలక బ్యాట్స్‌మన్ చండిమాల్ తిరిగి రావడం మాత్రం ఊరటనిచ్చే అంశం. తొలి టెస్టులో ఘోర పరాభవంతో అన్ని వైపుల నుంచి జట్టుపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దీంతో మెరుగైన ప్రదర్శన ఇవ్వాలని లంక పట్టుదలగా ఉంది.

ఉదయం గం. 10.00 నుంచి సోనీ సిక్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

తుది జట్ల వివరాలు (అంచనా)

భారత్: కోహ్లి (కెప్టెన్), ధావన్, రాహుల్, పుజారా, రహానే, అశ్విన్, సాహా, జడేజా, పాండ్యా/కుల్దీప్, ఉమేశ్, షమీ.

శ్రీలంక: చండిమాల్ (కెప్టెన్), తరంగ, కరుణరత్నే, కుషాల్ మెండిస్, మాథ్యూస్, డిక్‌వెలా, ధనంజయ, పెరీరా, హెరాత్, పుష్పకుమార, ప్రదీప్.

పిచ్, వాతావరణం

తొలి టెస్టుతో పోలిస్తే ఇక్కడి పిచ్ పొడిగా ఉంది. రెండు రోజుల పాటు మంచి బ్యాటింగ్ చేయవచ్చు. మూడో రోజు నుంచి స్పిన్‌కు బాగా అనుకూలిస్తుంది. మ్యాచ్ జరిగే రోజుల్లో చిరుజల్లులకు అవకాశం ఉంది.

నాలుగు రోజుల్లోనే ముగుస్తుందేమో!

సునీల్ గావస్కర్

తొలి టెస్టు గెలిచిన ఉత్సాహంతో ఉన్న భారత్ రెండో టెస్టుకూ సర్వసన్నద్ధమైంది. ఓపెనర్ కేఎల్ రాహుల్ పూర్తి ఫిట్‌నెస్‌ను సంతరించుకున్నాడు. దీంతో రాహుల్‌కు తుది జట్టులో స్థానం కోసం తొలి టెస్టులో మెరుగ్గా ఆడిన మరో ఓపెనర్ అభినవ్ ముకుంద్‌ను పెవిలియన్‌కు పరిమితం చేయాలా? లేదంటే ఒక బౌలర్‌ను తగ్గించాలా? లేక ఎలాంటి మార్పులు చేయకుండా గెలిచిన జట్టునే ఈ మ్యాచ్‌కూ కొనసాగించాలా? అనేది కోహ్లికి సమస్యగా మారింది. తొలి టెస్టులో శిఖర్ ధావన్ తొలి రోజే అద్వితీయ బ్యాటింగ్‌తో లంక నుంచి మ్యాచ్‌ను లాగేసుకున్నాడు.

మరోవైపు గత రెండేళ్లుగా భారత బ్యాటింగ్ ఆర్డర్‌కు చతేశ్వర్ పుజారా వెన్నెముకగా ఉన్నాడు. తాను క్రీజులో ఉంటే మరో ఎండ్‌లోని బ్యాట్స్‌మెన్ ఎలాంటి ఒత్తిడికిలోనుకాకుండా స్వేచ్ఛగా ఆడే అవకాశాన్ని పుజారా కల్పిస్తాడు. గతంలో రాహుల్ ద్రవిడ్ పోషించిన పాత్రను ఇప్పుడు పుజారా నిర్వర్తిస్తున్నాడు. ద్రవిడ్ మాదిరిగానే పుజారాకు కూడా సరైన గుర్తింపు లభించడంలేదని చెప్పాలి. తొలి వికెట్ పడగానే క్రీజులోకి వచ్చినపుడు పుజారా కుదురుగా ఆడి ప్రత్యర్థి బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తాడు. పుజారాను అవుట్ చేయాలనే ఉద్దేశంతో బౌలర్లు ప్రయోగాలకు పోయి తమ లయను కోల్పోతుంటారు. భారత పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌తో పుజారా కూడా లాభపడ్డాడు. తాను అవుటైతే మిగతా బ్యాట్స్‌మెన్‌కు భారీ స్కోరు అందించే సత్తా ఉందనే నమ్మకంతో పుజారా తన ఆటతీరులో జోరు పెంచుతుంటాడు. కెరీర్‌లో 50వ టెస్టు ఆడబోతున్న పుజారా తనకెంతో ప్రత్యేకమైన మ్యాచ్‌లో మరో గొప్ప ఇన్నింగ్స్ ఆడాలని కోరుకుంటున్నాడు. ఇక హార్దిక్ పాండ్యా తన అరంగేట్రం టెస్టులోనే ఆకట్టుకున్నాడు. మెరుపు ఇన్నింగ్స్ ఆడిన హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో ఒక వికెట్ కూడా తీసుకున్నాడు. అయితే కోహ్లి మాత్రం టాప్ బ్యాట్స్‌మెన్ అవుటయ్యాకే పాండ్యాకు బౌలింగ్ ఇవ్వాలని భావిస్తున్నాడు. పాండ్యా ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు రావాల్సి వస్తే అతనికి మరిన్ని ఓవర్లు బౌలింగ్ చేసే అవకాశం ఇవ్వాలి. లేదంటే పాండ్యా స్థానంలో స్పెషలిస్ట్ బౌలర్‌ను తది జట్టులోకి తీసుకోవాలి.

ఇక ఆతిథ్య శ్రీలంక జట్టు పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. భారత్‌కు సవాల్ విసరాలంటే శ్రీలంక ఆటతీరు ఎంతో మెరుగు పడాలి. కెప్టెన్ దినేశ్ చండిమాల్, లాహిరు తిరుమన్నేల రాకతో లంక మిడిల్ ఆర్డర్ కాస్త పటిష్టమైంది. అయితే ఓపెనర్లు శుభారంభం ఇవ్వాల్సిన అవసరముంది. తొలి టెస్టులో నువాన్ ప్రదీప్ ఆరు వికెట్లు తీసుకున్నా మిగతా బౌలర్లు విఫలమయ్యారు. నిజం చెప్పాలంటే భారత్ 20 వికెట్లు తీసే సత్తా లంక బౌలింగ్‌లో కనిపించడం లేదు. భారత్ మరీ చెత్తగా ఆడితే తప్ప ఈ మ్యాచ్‌లోనూ లంకకు కష్టాలు తప్పవు. ప్రస్తుతం భారత్ జోరు చూస్తుంటే రెండో టెస్టు కూడా నాలుగు రోజుల్లోనే ముగిసేలా అనిపిస్తోంది.



రాహుల్ ఓపెనర్‌గా తనను తాను నిరూపించుకున్నాడు. ఫిట్‌గా మారిన తర్వాత అతనికి మళ్లీ అవకాశం ఇవ్వడం ధర్మం. తన స్థానంపై అతనికి భరోసా అవసరం. ఈ టెస్టు కోసం సిద్ధం చేసిన వికెట్ బాగుంది. కచ్చితంగా ఫలితం వచ్చే అవకాశం ఉంది. జట్టుగా మేం ఇలాంటి పిచ్‌లనే కోరుకుంటున్నాం. గత టెస్టులో భారీ తేడాతో గెలిచినా కూడా మాలో అక్కడక్కడా చిన్న చిన్న లోపాలు కనిపించాయి. వాటిని ఈ మ్యాచ్‌లో సరిదిద్దుకోగలమని నమ్ముతున్నాం.

– *విరాట్ కోహ్లి*, భారత కెప్టెన్



చండిమాల్‌కు ఐసీసీ అనుమతి

న్యుమోనియా కారణంగా తొలి టెస్టుకు దూరమైన శ్రీలంక కెప్టెన్ చండిమాల్ ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగుతున్నాడు. అయితే అతను పూర్తి స్థాయిలో కోలుకోలేదు. ఊపిరి పీల్చుకోవడంలో ఇబ్బంది రాకుండా అతను ఇన్‌హేలర్స్‌ను వాడుతున్నాడు. అయితే డోపింగ్ సమస్య రాకుండా దీని గురించి ఐసీసీకి స్పష్టంగా వివరాలు అందించి చండిమాల్ ప్రత్యేక అనుమతి తీసుకున్నాడు.

మళ్లీ ఓడిన తెలుగు టైటాన్స్



బెంగాల్ ఆటగాళ్లకు చిక్కిన రాహుల్ చౌదరి

సాక్షి, హైదరాబాద్: ప్రొ కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్ పరాజయాల పరంపర కొనసాగుతోంది. బుధవారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన జోన్ 'బి' మ్యాచ్‌లో టైటాన్స్ 24–30 స్కోరుతో బెంగాల్ వారియర్స్ చేతిలో ఓటమి చవిచూసింది. ఈ సీజన్‌లో తెలుగు జట్టుకిది వరుసగా నాలుగో ఓటమి కావడం గమనార్హం. టైటాన్స్ జట్టులో వికాస్ (9 పాయింట్లు) రాణించగా, రాహుల్ చౌదరి, నీలేష్ సాలుంకే తలో 5 పాయింట్లు చేశారు. బెంగాల్ తరపున మణిందర్ సింగ్ (11) రెచ్చిపోయాడు. జంగ్ కున్ లీ 8 పాయింట్లు సాధించాడు. బెంగాల్ డిఫెండర్లు టైటాన్స్ రైడర్లను అద్భుతంగా కట్టడి చేశారు. మణిందర్ ప్రదర్శనతో తొలి అర్ధభాగం ముగిసే సమయానికి 19–14తో బెంగాల్ జట్టు ఆధిక్యంలో నిలిచింది. టైటాన్స్ కెప్టెన్ రాహుల్ చౌదరి రైడింగ్‌లో నిరాశపరిచాడు.

హర్యానా, గుజరాత్ మ్యాచ్ టై

అంతకుముందు హర్యానా స్టీలర్స్, గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్ జట్ల మధ్య జరిగిన హోరాహోరీ మ్యాచ్ 27–27తో టైగా ముగిసింది. మ్యాచ్ ముగిసే దశలో హర్యానా ఆటగాళ్లు అద్భుతంగా రాణించారు. కేవలం 5 నిమిషాల వ్యవధిలో 13 పాయింట్లు సాధించారు. ఈ మ్యాచ్‌లో స్టీలర్స్ తరపున సుర్జీత్ సింగ్, వికాస్ ఆరేసి పాయింట్లు చేయగా, గుజరాత్ జట్టులో మహేంద్ర కుమార్ 5 పాయింట్లు సాధించాడు. *హైదరాబాద్ అంచె పోటీల్లో భాగంగా గురువారం జరిగే చివరి మ్యాచ్‌లో పట్నా పైరేట్స్‌తో తెలుగు టైటాన్స్ తలపడుతుంది. రాత్రి 8 గంటలకు మొదలయ్యే ఈ మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్–2 చానెల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.*

క్వార్టర్స్‌లో కశ్యప్



ఆక్లాండ్: న్యూజిలాండ్ ఓపెన్ గ్రాండ్‌ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ క్రీడాకారులు పారుపల్లి కశ్యప్, సిరిల్ వర్మ క్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు. వీరిద్దరితో పాటు ప్రణయ్, సౌరభ్ వర్మ కూడా క్వార్టర్ ఫైనల్ బెర్త్‌లను ఖాయం చేసుకున్నారు. బుధవారం జరిగిన పురుషుల సింగిల్స్ రెండో రౌండ్ మ్యాచ్‌ల్లో కశ్యప్ 21–9, 21–8తో ఆస్కార్ గువో (న్యూజిలాండ్)పై, సిరిల్ వర్మ 21–14, 21–16తో సపుత్ర విక్కీ అంగా (ఇండోనేసియా)పై విజయం సాధించారు. ఇతర మ్యాచ్‌ల్లో ప్రణయ్ 23–21, 21–18తో ఫర్మాన్ అబ్దుల్ ఖాలిక్ (ఇండోనేసియా)పై, సౌరభ్ వర్మ 21–16, 21–16తో విబవో (ఇండోనేసియా)పై గెలిచారు.

ఆఖరి పరుగుకు ప్రత్యేక బూట్లు





'లండన్' రేస్‌కు బోల్ట్ రెడీ

లండన్: జమైకన్ దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్. ట్రాక్‌లో అతని వేగం అందుకోలేరెవరు. ఈ మల్టీ ఒలింపిక్ చాంపియన్ పతకం రేసు ఇప్పుడు ఆఖరి మజిలీకి చేరుకుంది. లండన్‌లో జరిగే ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ తర్వాత ఆ పరుగు ఇక చరిత్రే. ఇప్పటికే రిటైర్మెంట్ ప్రకటించిన ఈ సంచలన స్ప్రింటర్ ఆఖరి రేసుకు ప్రత్యేక బూట్లు సిద్ధమయ్యాయి. ప్రఖ్యాత షూ కంపెనీ 'ప్యూమా' బోల్ట్ వేగాన్ని, తేజాన్ని ఆవిష్కరించే విధంగా ఈ బూట్లను తయారు చేసింది. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బోల్ట్ తల్లిదండ్రులు వెలెస్లీ, జెన్నిఫర్ బోల్ట్ అతనికి అందజేశారు. ఈ రెండు బూట్లు విభిన్న రంగుల్లో ఉన్నాయి. ఒక బూటు పర్పుల్ కలర్‌లో ఉంది. ఇది బోల్ట్ ఓనమాలు నేర్చుకున్న 'విలియం నిబ్ హైస్కూల్'కు సంబంధించిన కలర్ కాగా... దీనిపై ఫరెవర్ (ఎప్పటికీ) అని రాసివుంది. మరో బూటుపై ఫాస్టెస్ట్ (వేగం) అని ఒమెగా సింబల్‌తో ఉంది. ఇది ముగింపునకు నిదర్శనమని 'ప్యూమా' సంస్థ తెలిపింది. ఈ రెండు షూలపై ప్రత్యేక రాతలు, గీతలు అతని కెరీర్ హైలైట్స్‌ను సూచిస్తాయి. రెండు సాక్స్ అతని ఘనతల్ని తెలిపేలా ప్రత్యేకంగా ఉన్నాయి. శనివారం రాత్రి ఈ బూట్లతోనే బోల్ట్ ఆఖరి పరుగు పెడతాడు. ఆల్ ది బెస్ట్... లెజెండ్!

ఇకపై కల్తీలేని సుగంధ ద్రవ్యాలు

- కాకతీయ ఫుడ్స్ బ్రాండ్‌తో విక్రయాలు
- పసుపు, కారం, ధనియాల పొడి, అల్లం వెల్లుల్లి సరఫరా
- సీఎఫ్‌టీఆర్‌ఐతో ఉద్యానాభివృద్ధి సంస్థ ఒప్పందం

సాక్షి, హైదరాబాద్: కల్తీ లేని ఆహార పదార్థాలను అందించాలన్న ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆశయం నెరవేరబోతుంది. మైసూరుకు చెందిన కేంద్రీయ ఆహార సాంకేతిక, పరిశోధన సంస్థ (సీఎఫ్‌టీఆర్‌ఐ)తో రాష్ట్ర ఉద్యానాభివృద్ధి సంస్థ ఒప్పందం చేసుకుంది. ఆ సంస్థ సాంకేతిక సహకారంతో కల్తీలేని నాణ్యమైన పసుపు, కారం పొడి, అల్లం వెల్లుల్లి మిశ్రమం వంటివి తయారు చేసి నేరుగా వినియోగదారులకు అందించేందుకు ఉద్యాన, సుగంధ ద్రవ్యాల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వీటిని కాకతీయ ఫుడ్స్ బ్రాండ్‌తో విక్రయించనున్నారు. సుగంధ ద్రవ్యాల ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుత్బుల్లాపూర్ మండలం దూలపల్లి గ్రామంలో 15.56 ఎకరాలు కేటాయించింది. ఈ ఒప్పందం ప్రకారం సీఎఫ్‌టీఆర్‌ఐ అందించే సాంకేతిక సహకారంతో యూనిట్ ఏర్పాటుకు సంబంధించి సమగ్ర నివేదిక తయారు చేస్తారు. ఒప్పందం ప్రకారం ఆ సంస్థ ఏడాది పాటు సాంకేతిక సహకారాన్ని అందించనుంది.

పచ్చి పసుపును పొడిగా మార్చే పరిజ్ఞానం

ఇప్పటివరకు పచ్చి పసుపును పొడిగా మార్చాలంటే ఎంతో ప్రక్రియ ఉండేది. దీంతో ఖర్చు ఎక్కువయ్యేది. ఇకపై తక్కువ ఖర్చుతో పచ్చిపసుపును నేరుగా పొడి చేసే సాంకేతిక పరిజ్ఞానాన్ని సీఎఫ్‌టీఆర్‌ఐ అభివృద్ధి చేసింది. ఈ పరిజ్ఞానాన్ని రాష్ట్రానికి ఇవ్వాలని కోరినట్లు వ్యవసాయ శాఖ కార్యదర్శి పార్థసారథి 'సాక్షి'కి తెలిపారు. దేశంలోనే అత్యధికంగా నాణ్యమైన పసుపు రాష్ట్రంలో పండుతున్నందున పచ్చి పసుపును నేరుగా పొడి చేసే అవసరం ఎంతో ఉందన్నారు. అందుకు ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు అయ్యే ఖర్చుపై అంచనా కోరినట్లు తెలిపారు. ఉద్యాన ఉత్పత్తుల నిల్వకు అవసరమైన మౌలిక సదుపాయాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల పరిశ్రమలు తక్కువగా ఉండటం వల్ల పండించిన ఉత్పత్తిలో 30 శాతం నష్టం జరుగుతోందని పార్థసారథి చెప్పారు. దళారుల వల్ల, రైతుకు మార్కెట్‌పై అవగాహన లేకపోవడం వల్ల ఉత్పత్తికి గిట్టుబాటు ధర పొందలేకపోతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో సీఎఫ్‌టీఆర్‌ఐ డైరెక్టర్ రామ్ రాజశేఖర్‌తో ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఈ నెలాఖరులో సమగ్ర నివేదిక తయారు చేసి ఇస్తామని తమకు హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఈనెల 27 నుంచి 31 మధ్య రాష్ట్రంలో నిర్వహించే ఉద్యాన మహోత్సవంలో సీఎఫ్‌టీఆర్‌ఐ అభివృద్ధి పరిచిన సాంకేతిక పద్ధతులను ప్రదర్శిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ కమిషనర్ వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఏ-ఐపీసీసీలో మాస్టర్‌మైండ్స్ ప్రభంజనం

గుంటూరు: సీఏ-ఐపీసీసీ పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించి తమ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని మాస్టర్‌మైండ్స్ డైరెక్టర్ ఎం.మోహన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆలిండియా స్థాయిలో మొదటి 50 ర్యాంకుల్లో తమ విద్యార్థులు 9 ర్యాంకులు సాధించి సత్తా చాటారని చెప్పారు. ఆలిండియా 16, 23, 27, 32, 34, 35, 39, 40,42 వంటి ర్యాంకులు తమ విద్యార్థులు సాధించారన్నారు.

కొత్త జిల్లాల్లో చైల్డ్ కేర్ సెంటర్లు

- ముఖ్యమంత్రి వద్దకు ప్రతిపాదనలు: తుమ్మల
- శిశు దత్తతలో అక్రమాలకు కళ్లెం
- అంతటా ఆన్‌లైన్ విధానం అమలయ్యేలా చర్యలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన జిల్లాలోనూ చైల్డ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం సచివాలయంలో సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ (కారా) సలహా కమిటీ చైర్మన్ రాంచందర్‌రెడ్డి, సంబంధిత అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రైవేటు చైల్డ్ కేర్ సెంటర్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని అధికారులు పేర్కొనగా మంత్రి పైవిధంగా స్పందించారు. కొత్త జిల్లాల్లో చైల్డ్ కేర్ సెంటర్ల ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు సీఎం కేసీఆర్‌కు సమర్పించినట్లు వివరించారు. ఒకట్రెండు రోజుల్లో వీటికి ఆమోదం లభిస్తుందన్నారు. నవజాత శిశువుల దత్తత విషయంలో ప్రైవేటు చైల్డ్ కేర్ సెంటర్లు అక్రమాలకు పాల్పడుతున్నాయని, దత్తత ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ పద్ధతిలోనే నిర్వహించాలని కారా చైర్మన్ రాంచందర్ రెడ్డి సూచించగా మంత్రి స్పందిస్తూ పూర్తిస్థాయి విచారణ చేపడతామన్నారు. కొత్త రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులు తీసుకుని అర్హులకు మాత్రమే దత్తత ఇస్తున్నామని అన్నారు. ప్రస్తుతం 20 వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, దత్తత విషయంలో నల్లగొండ జిల్లా మొదటిస్థానంలో ఉందని తెలిపారు. సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ సలహా కమిటీ తరహాలోనే స్టేట్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీని (సారా) ఏర్పాటు చేస్తామని, ఇందులో టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని కూడా నియమిస్తామని మంత్రి తెలిపారు.

Published and Printed by K. Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., Editor: V. Murali, Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ
గురువారం ॥ 3-8-2017



నొప్పి ఒక అరుపు... శరీరం పెడుతున్న కేక.
జాగ్రత్త.. జాగ్రత్త అని చేస్తున్న హెచ్చరిక.
'లిమిట్ క్రాస్ అవొద్దు.. ప్రాబ్లం పెద్దదౌతుంది..
చెప్పిన మాట విను... అది నీ మంచి కోసమే' అని
మైండ్.. బాడీకి ఇస్తున్న సిగ్నల్.
నడుము నొప్పి ప్రాణం తీసేది కాదు... కానీ ప్రాణం తీసేంత నొప్పి.
కొన్ని సూచనలు, కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే..
అక్కచెల్లెళ్లూ... మీరెంతో చురుగ్గా, చలాకీగా ఉంటారు.

నడుము అరుస్తోందా?!

మహిళల్లో నడుమునొప్పి...

నడుమునొప్పి చాలా సాధారణంగా కనిపించే సమస్య. కానీ మహిళల్లో ఇది మరింత ఎక్కువ. రోజంతా నిలబడి వంట చేసే సమయంలో నడుము ఒంచి ఉండటం నడుమునొప్పి ముప్పును పెంచుతుంది. ప్రపంచవ్యాప్తంగా నడుమునొప్పి తీవ్రత విషయంలో పురుషులు, మహిళలల్లో తేడాలు ఉంటాయి. భారత్‌లో పురుషుల్లో 18 శాతం మంది నడుమునొప్పితో బాధపడుతుంటే మహిళల్లో అది 25 శాతం. పైగా మహిళల్లోని రుతుస్రావం నొప్పి వారి నడుమునొప్పిని మరింత ప్రభావితం చేస్తుంది. అంతేకాదు... వారిలో ప్రత్యేకంగా స్రవించే హార్మోన్లు సైతం నొప్పిని మరింత తీవ్రతరం చేస్తుంటాయి. పురుషుల్లో కంటే మహిళల్లో ఇన్‌ఫ్లమేషన్ (నొప్పి, వాపు, మంట)కు స్పందించడం కాస్తంత తీవ్రంగా ఉంటుంది. ఒకేలాంటి నొప్పి అయినా మగవారితో పోలిస్తే మహిళల్లో ఆ నొప్పి తీవ్రత ఎక్కువగా ఉంటుంది. హార్మోన్లు, జన్యువులు, మనస్తత్వం, నొప్పి తెలిసే వ్యవస్థ వంటివి పరిగణనలోకి తీసుకున్నప్పుడు మహిళల్లో నడుము నొప్పి తీవ్రత ఎక్కువే. అందుకే మహిళల్లో వివిధ కారణాల వల్ల కనిపించే నడుము నొప్పులు, వాటి పరిష్కారాలను చూద్దాం.

నడుమునొప్పుల్లో కొన్ని...

టెయిల్‌బోన్ పెయిన్ : సరిగ్గా మనం కూర్చొనే చోటికి కాస్త పైనా, నడుమునకు కాస్త కింద నొప్పి రావడాన్ని టెయిల్‌బోన్ పెయిన్‌గా చెప్పవచ్చు. అంటే సరిగ్గా వెన్ను చివరి ఎముక దగ్గర నొప్పి రావడం. దీన్ని 'కాక్సిడైనియా' అంటారు. ఇది పురుషుల్లో కంటే మహిళల్లో ఐదు రెట్లు ఎక్కువ. ఇక మహిళల్లో గర్భధారణ అనే అంశం కాక్సిడైనియా ముప్పును పెంచుతుంది.

కంప్రెషర్ ఫ్రాక్చర్ : వెన్నెముకల్లో ఎముక విరిగినప్పుడు వచ్చే నొప్పి. వెన్నెముక అనేది వెన్నుపూసలు అనే చిన్న చిన్న ఎముకల సమాహారం. ఇందులో ఆస్టియోపోరోసిస్ ఎముక విరిగినప్పుడు తీవ్రమైన నడుమునొప్పి వస్తుంది. ఈ తరహా కంప్రెషన్ ఫ్రాక్చర్స్ అయ్యేందుకు అవకాశం ఇరువురిలోనూ ఉన్నా... పురుషుల్లో కంటే మహిళల్లో రెండు రెట్లు ఎక్కువ.

ఫైబ్రోమయాల్జియా : ఈ తరహా నొప్పి వెన్నులో కింది భాగంతో పాటు పైన కూడా కనిపించవచ్చు. మహిళల్లో యాంగ్జైటీనే ఇందుకు దోహదం చేస్తుంది.

ఆస్టియో ఆర్థ్‌రైటిస్ : కీళ్ల అరుగుదలతో వచ్చే నొప్పి ఇది. రెండు ఎముకలు కలిసే చోట ఎముక అరిగినప్పుడు వచ్చే నొప్పి ఇది. అయితే మోకాలు, తుంటి భాగంలో లాగే నడుము ప్రాంతంలోని వెన్నులో ఎముకల అరుగుదలతో ఈ నొప్పి వస్తుంది.

శాక్రో ఇలియాక్ జాయింట్ సమస్యలు : ఈ ఎముకలు వెన్నెముక చివరి భాగంలో ఉంటాయి. శాక్రమ్ అనే వెన్నెముక చిట్టచివరి ఎముక (టెయిల్‌బోన్)ను తుంటితో కలిపేలా ఈ ఎముకలు పిరుదులకు ఇరువైపులా కాస్త విస్తరించి ఉంటాయి. ఈ భాగంలో ఇన్‌ఫ్లమేషన్ వచ్చినప్పుడు నడుము కింద భాగంతో పాటు కాళ్లలోకి సైతం నొప్పి పాకుతుంది. గర్భధారణ అనే అంశం ఈ నొప్పిని మరింత ప్రభావితం చేస్తుంది.

పక్కతేడా : మహిళలు తమ రోజువారీ పనుల్లో భాగంగా బిందెల మోయడం, పిల్లలను చంకలో మోసేటప్పుడు నడుము ఒంపు భాగంలో ఒత్తిడి పడుతుంటుంది. చాలాసేపు అవసవ్య భంగిమలో ఉండటం కూడా నడుము నొప్పికి కారణం. ఇక నడుము వంచి ఇల్లు తుడిచే వాళ్లు నిటారుగా ఉండే లాంగ్ హ్యాండిల్ మాప్‌లను వాడటం మంచిది.

అకస్మాత్తుగా అసహజ భంగిమల్లోకి వంగడం, పక్కకు తిరగడం, బరువులు ఎత్తే సమయంలో ముందుకు ఒంగడమూ నడుము నొప్పికి కారణం కావచ్చు. బరువును ఎత్తేటప్పుడు కూర్చొని నెమ్మదిగా ఎత్తడం మేలు. ఇక పనిచేసే చోట్ల మహిళల్లో కంప్యూటర్‌లోకి వంగి చూస్తుండటం వల్ల కూడా నడుము నొప్పి రావచ్చు. అందుకే కంప్యూటర్ వంటివి చూస్తున్నప్పుడు నడుమును వీలైనంత నిటారుగా ఉంచాలి.

చాలాసేపు నిలబడి ఉండే వాళ్లలో నడుము నొప్పి




కొన్ని వృత్తుల్లో ఐదారు గంటల పాటు నిలబడాల్సి ఉంటుంది. ఇలాంటి వాళ్లలో నడుమునొప్పి రావడంతో పాటు కాళ్లలోని ఎముకలు, కండరాలు దెబ్బతిని 'మస్క్యులో స్కెలెటల్ డిజార్డర్స్' రావచ్చు. స్వల్పకాలిక సమస్యలైన కాళ్లలో తిమ్మిర్లు (క్రాంప్స్) వంటివి నడుమునొప్పితో పాటు వచ్చినప్పుడు పరిస్థితి దుర్భరమవుతుంది. అందుకే చాలాసేపు నిలబడే ఉండే వృత్తుల్లో ఉండేవారు తరచూ కాస్తంత బ్రేక్ తీసుకోవాలి. నిలబడి ఉన్నప్పుడు కూడా అదేపనిగా నిటారుగా ఉండకుండా తరచూ పోష్చర్‌లో కాస్తంత మార్పులు చేస్తూ ఉండాలి. వంట చేసేటప్పుడు మహిళలు వంట ప్లాట్‌ఫారమ్ దగ్గర చాలాసేపు నిలబడి ఉండాల్సి వస్తోంది. ఇలాంటి వారు తమ ఎత్తునకు అనుగుణంగా ప్లాట్‌ఫారమ్ అమర్చుకోవడం, తరచూ కూర్చోడానికి ఎత్తైన లాంగ్ స్టూల్‌ను వేసుకోవడం మంచిది. దాని కాళ్ల దగ్గర ఫుట్‌రెస్ట్ చేసుకోవడానికి అనుగుణంగా అడ్డుపట్టీలు ఉండటం నడుమునొప్పి నివారించడానికి దోహదపడుతుంది.

డ్రైవింగ్ సీట్... నడుము నొప్పి



వాహనాన్ని నడపడానికీ, నడుమునొప్పికీ చాలా దగ్గరి సంబంధం ఉంటుంది. వాహనాన్ని నడిపే కొందరిలో నడుము నొప్పి కనిపిస్తుంటుంది. ఆ నొప్పి నివారణకు సూచనలు :
- తొడలకు సీట్ సపోర్ట్ వీలైనంత ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. అంటే వాటి నిడివిలో అవి ఎక్కువ భాగం సీట్‌పై ఉండాలన్న మాట.
- బ్రేక్, క్లచ్ వంటి మీ కాళ్లు ఆనే భాగాలకు మరీ దూరంగా కూర్చోవద్దు.
- కాళ్ల పొడవుకు అనుగుణంగా సీట్‌ను సౌకర్యంగా ఉండేలా చూసుకోవాలి
- ఎత్తునకు అనుగుణంగా సీట్ ఎత్తును అడ్జెస్ట్ చేసుకోవాలి
- సీట్‌ను నిటారుగా ఉంచేలా చూసుకోవాలి లేదా అది మీకు మరీ ఇబ్బందిగా ఉంటే కొద్దిగా మాత్రమే వెనక్కు వాలేలా సీట్ ఒంచాలి. ఆ సీట్ ఒంపు ఎంత అవసరం అని తెలియాలంటే ఒకటే కొండగుర్తు... ఆ ఒంపు నడుము మీదగానీ మోకాళ్ల మీద గానీ ఒత్తిడి పడనివ్వని విధంగా ఉండాలి.
- నడుము దగ్గర ఉండే ఒంపు (లంబార్) భాగంలో ఒక కుషన్ ఉంచుకోవాలి. ఆ లంబార్ సపోర్ట్ వల్ల నడుమునొప్పి చాలావరకు తగ్గుతుంది.
- మెడ మీద ఒత్తిడి పడని విధంగా మీ హెడ్‌రెస్ట్ ఉండాలి.
- సీట్‌లో చాలాసేపు ఒకే భంగిమలో కూర్చొని ఉండకూడదు. అప్పుడప్పుడూ పొజిషన్ కాస్త మారుస్తూ ఉండాలి.
- అదేపనిగా డ్రైవ్ చేయకుండా మధ్య మధ్య కాస్త బ్రేక్ తీసుకోవాలి.
- ఇక డ్రైవ్ చేస్తున్నప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవడం మేలు.

పడక కారణంగా వచ్చే నడుమునొప్పి...



మీ పడక కారణంగా నడుమునొప్పి వస్తుందేమో కూడా చూసుకోవాలి. నిద్రలేవగానే అకస్మాత్తుగా నడుమునొప్పి వస్తే అది పక్కసరిగా లేని కారణంగా కావచ్చు. కనీసం 15 –30 నిమిషాల పాటు మెల్లగా స్ట్రెచ్ అవుతూ చేసే వ్యాయామాల తర్వాత కూడా నొప్పి తగ్గలేదంటే అది పక్క సరిగా లేకపోవడం వల్ల వచ్చిన నొప్పిగా అనుకోవచ్చు.

ఏది మంచి పడక : మంచి పడక అనేది అందరికీ ఒకేలా ఉండదు. వారి వారి వ్యక్తిగత సౌకర్యాలకు అనుగుణంగా తమ పడకను ఏర్పాటు చేసుకుంటుంటారు. అయితే నడుము నొప్పి రాకుండా ఉండేందుకు పడక విషయంలో తీసుకోవాల్సిన కొన్ని సూచనలు ఇవి... ● పడుకునే చోటు సమతలంగా ఉండాలి. అయితే కొందరు కఠినమైన తలం (సర్ఫేస్) మీద పడుకోవడం వల్ల నడుమునొప్పి తగ్గుతుందని అపోహ పడుతుంటారు. అది సరికాదు. పడక కూరుకుపోయేంత మెత్తగానూ ఉండకూడదు, పూర్తిగా చెక్కలాగా కఠినంగానూ ఉండకూడదు. మీ మ్యాట్రెస్ తగినంత మెత్తగా ఉంటూనే... సమతలంగానూ ఉండాలి. మీ మ్యాట్రెస్ చాలా కఠినంగా ఉంటే వెన్నులోని కొన్ని మృదువైన లిగమెంట్లు, కండరాలను మరీ గట్టిగా నొక్కేస్తుంది. అలాగే మరీ మృదువుగానూ, మీరు లోనికి కుంగిపోయేంత మెత్తగా ఉంటే మీ వెన్నెముకను అర్ధచంద్రాకారంలో ఒంగిపోయేలా చేసి నొప్పికి కారణమవుతుంది. వెన్నెముక ఆకృతి ఎలా ఉంటుందో దానికి అనుగుణంగా మారి సపోర్ట్ ఇచ్చేలా మీ పరుపు ఉండాలి.

చికిత్స

నడుమునొప్పితో బాధపడుతున్న మహిళలు ముందుగా అది ఏ నిర్దిష్టమైన కారణంతో వస్తున్నదో తెలుసుకోవాలి. ఇందుకోసం అనేక మార్గాలు ఉన్నాయి. వీటిల్లో అన్నింటికంటే ప్రధానమైనది... ఫిజియోథెరపిస్ట్ సహాయంతో అవసరమైన వ్యాయామాలు లేదా (ఇంటర్‌ఫెరెన్షియల్ థెరపీ) ఐఎఫ్‌టీ వంటి ప్రక్రియలతో చేసే చికిత్సలూ ఉపశమనాన్ని కలిగిస్తాయి. టెన్స్ అనే చికిత్స కూడా ఇలాంటిదే. ట్రాన్స్‌క్యుటేనియస్ ఎలక్ట్రికల్ నర్వ్ స్టిమ్యులేషన్ అనే మాటలకు సంక్షిప్త రూపమే ఈ 'టెన్స్'. ఈ చికిత్స ప్రక్రియలో ఎలక్ట్రోడ్‌ల సహాయంతో చిన్న చిన్న విద్యుత్ ప్రకంపనలను చర్మం కిందికి పంపుతారు. ఫలితంగా ఉపశమనం కలుగుతుంది. అయితే గర్భవతులు, మూర్ఛతో బాధపడే రోగులు, గుండెజబ్బులు ఉన్నవారు లేదా గుండె సమస్యను చక్కదిద్దడానికి పేస్‌మేకర్ అమర్చిన వాళ్లకు టెన్స్ చికిత్స సరికాదు. అందుకే ఇలాంటి చికిత్సలు పూర్తిగా వైద్యనిపుణుల పర్యవేక్షణలోనే సాగాలి. ఇక పై మార్గాలన్నీ విఫలం అయినప్పుడు సమస్యను శాశ్వతంగా చక్కదిద్దడానికి ఎముకల వైద్య నిపుణులు లేదా న్యూరోసర్జన్లు లేదా స్పైన్ సర్జన్లు అవసరమైనే శస్త్రచికిత్సను నిర్వహించి పరిస్థితిని చక్కబరుస్తారు.

తక్షణ నొప్పి నివారణ కోసం : నొప్పిని తాత్కాలికంగా తగ్గించడం కోసం నొప్పి నివారణ మందులు (పెయిన్ కిల్లర్స్) అందుబాటులో ఉన్నాయి. కానీ ఇవి కేవలం తక్షణ నొప్పి నివారణ కోసమే పనికి వస్తాయి. శాశ్వత నివారణ కోసం నొప్పి నివారణ మందులను వాడకూడదు. నొప్పి నివారణ మందులను దీర్ఘకాలం వాడటం వల్ల జీర్ణవ్యవస్థతో పాటు మూత్రపిండాల వంటి కీలకమైన అవయవాలు దెబ్బతినవచ్చు. అందుకే రెండు వారాలకు మించి నొప్పి నివారణ మందులు తీసుకోవడం సరికాదు. దీనికి బదులు ఉపశమనం కోసం పైపూత మందులు (టాపికల్ మెడిసిన్స్) వాడటం మంచిది. అయితే ఇందుకోసం కొన్ని ఆయిల్స్‌తో మసాజ్ చేస్తుంటారు. తొలుత నొప్పిని ఉపశమింపజేసే నూనెలతో మసాజ్‌లు చేయడం మంచిదే. మసాజ్‌లో భాగంగా నిపుణులు రుద్దడం, నొక్కడం, కొన్ని నిర్దిష్టమైన చోట్ల ఒత్తిడి కల్పించడం... అంటే రోలింగ్, నీడింగ్, అప్లయింగ్ ప్రెషర్ వంటివి చేస్తారు. దాంతో నొప్పి ఉన్న భాగాల్లో రక్తప్రసరణ బాగా అయ్యేలా చేస్తారు. ఫలితంగా కండరాల్లో ఒత్తిడి తగ్గడం లేదా పట్టివేసిన కండరం వదులు కావడం వల్ల నొప్పి ఉపశమిస్తుంది. అయితే... ఇలా ఆరు వారాల కంటే ఎక్కువగా చేసినప్పటికీ నొప్పి కొనసాగుతూ ఉంటే పూర్తిస్థాయి చికిత్స కోసం డాక్టర్‌ను సంప్రదించాలి. అలాగే 20 ఏళ్ల లోపు వాళ్లలో నడుము నొప్పి కనిపిస్తే మాత్రం ఆలస్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించాలి.



(నడుము నొప్పి నుంచి ఉపశమనాన్నిచ్చే యోగాసనాలు లోపలి పేజీలో...)



డాక్టర్ సుధీంద్ర ఊటూరి, లైఫ్‌స్టైల్ నిపుణులు, కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్

ఆత్మీయం

పెళ్లికి జాతకం మాత్రమే ముఖ్యం కాదు..!



వివాహానికి తల్లిదండ్రులు తమ పిల్లల జాతకాలను చూపించుకుని, వాటికి సరిపోయే జాతకం ఉండే వధువును లేదా వరుడిని వెతుక్కోవడం సంప్రదాయంగా వస్తోంది. ఈ ఆచారం ఒకప్పుడు కొన్ని వర్ణాలకు మాత్రమే ఉండేది. ఇప్పుడది అన్ని వర్ణాలవారిలోనూ విస్తరిస్తూ వస్తోంది. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు ఎంత వయసు వచ్చినా, అవతలి వారి జాతకం బాగాలేదని వంకలు పెడుతూ వచ్చిన సంబంధాలన్నింటినీ తిరగ గొట్టడం, తీరా పెళ్లి వయసు దాటిపోతుండగా అప్పుడు ఏదో ఒక సంబంధాన్ని ఖాయం చేసుకోవడం... ఆ తర్వాత ఇద్దరికీ మనసులు కలవక ఇబ్బందులు పడటం... సర్వసాధారణమై పోతోంది. పెళ్లికి జాతకాలు చూపించడంలో తప్పులేదు కాని ఇతర అంశాలు అంటే వధువు లేదా వరుని ప్రవర్తన, ఉద్యోగం, కుటుంబ సంప్రదాయం, శీలం, నడత, రంగు, రూపు, విద్యార్హతలు అన్నింటికీ మించి ఆ సంబంధం తమ పిల్లలకు ఇష్టమా, కాదా అనేది విచారించకపోవడం... వీటితోపాటు ఇతర అంశాలు ఏవి నప్పకపోయినా సరే, జాతకాలు బాగున్నాయి కాబట్టి అన్నీ అవే సర్దుకుంటాయిలే అనే గుడ్డినమ్మకంతో వారిద్దరికీ ముడిపెట్టెయ్యడం సబబు కాదు. అదేవిధంగా పైన చెప్పిన అన్ని అంశాలు బాగుండి, వధూవరులిద్దరికీ ఒకరి పట్ల మరొకరికి సదభిప్రాయం, ఇష్టం ఉన్నప్పటికీ కూడా కేవలం జాతకాలు కుదరలేదని వంకపెట్టి పెళ్లి ఆపేయటం కూడా సమంజసం కాదు. ఈ వాస్తవాన్ని తల్లిదండ్రులందరూ తెలుసుకున్నప్పుడే పెళ్లిళ్లు సకాలంలో అవుతాయి. కాపురాలు చల్లగా సాగుతాయి.

గుడ్‌ఫుడ్

నడుమునొప్పిని నివారించే ఆహారం...

వెన్ను ఆరోగ్యానికి తగినంత వ్యాయామంతో పాటు పోషకాహారం కూడా అవసరమే. ఆ ఆహారం ఎన్నో గాయాలను త్వరగా మాన్పి... వెన్నునొప్పులను నివారిస్తుంది. ఆ పోషకాలివి.

కాల్షియమ్: ఆహారంలో కాల్షియమ్ పుష్కలంగా తీసుకోవడం వల్ల ఎముకల ఆరోగ్యం బాగుంటుంది. పాలు, పెరుగు, వెన్నతో పాటు ముదురు ఆకుపచ్చగా ఉండే ఆకుకూరలు, చేపలలో క్యాల్షియమ్ ఎక్కువ.



విటమిన్ డి3 : మన ఒంట్లోకి వచ్చే క్యాల్షియమ్ ఎముకల్లోకి ఇంకేలా చేసి, వాటి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో విటమిన్–డి అద్భుతమైన భూమిక పోషిస్తుంది. స్వాభావికమైన ఎండతో పాటు చేపలు, కాలేయం, గుడ్డు వంటి ఆహారాల్లో విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది.

విటమిన్-సి : చిగురు ఎముకలో ఉండే కొలెజెన్ వంటివి ఏర్పరచడంలోనూ, ఎముకలు, కండరాలు, చర్మం, టెండన్ల ఆరోగ్యాన్ని కాపాడటంలో విటమిన్–సిది ప్రధాన పాత్ర. నిమ్మజాతి పండ్లతో పాటు జామ, టొమాటో, కాప్సికమ్‌లలో ఇది ఎక్కువ.

ఇక గాయాలను మాన్పడం: దెబ్బతిన్న భాగాల రిపేర్ కోసం మాంసం, పప్పు వంటి ప్రోటీన్లు తీసుకోవాలి.


విటమిన్-బి12 : అన్ని రకాల చేపలు, మాంసంతో పాటు తాజా పండ్లు, ఆకుకూరలు, పౌల్ట్రీ ఉత్పాదనల్లో బిటమిన్–బి 12 పాళ్లు ఎక్కువ.

స్ట్రాంగ్ బ్యాక్

బ్యాక్ పెయిన్... ఒకప్పుడు ఉండేది అంటూ నడుము ఇప్పుడు హాయిగా చెప్పగలగాలి. వెన్ను నొప్పిని 'గతం'లోని సమస్యగా మాత్రమే గుర్తు చేసుకోవాలనుకుంటే యోగాను మించిన మార్గం లేదు. ప్రస్తుత జీవనశైలి పుణ్యమాని ఆధునికులలో అత్యధికులను వేధిస్తున్న బ్యాక్ పెయిన్‌ని స్ట్రాంగ్‌బ్యాక్‌కి చేయడానికి... ఉపకరించే కొన్ని యోగాసనాలివి.

ధనురాసనం

నేలపై బోర్లాపడుకుని మోకాళ్ళని వంచి చేతుల్ని వెనక్కి తీసుకెళ్ళి కాలి చీలమండలాన్ని పట్టుకోవాలి. నెమ్మదిగా శ్వాస తీసుకొని వదిలేస్తూ మోకాళ్ళని పైకెత్తుతూ రెండు కాళ్ళని, ఛాతీని పైకెత్తాలి. పొట్ట మాత్రమే నేలను తాకుతూ ఉంటుంది. శరీరం బరువు మొత్తం పొట్ట మీద ఉంటుంది. శరీరం ధనుస్సు మాదిరిగా ఉంటుంది. ముందు కాళ్ళను పైకెత్తుతూ, ఛాతీని పైకెత్తితే నడుము మీద ఒత్తిడి పడదు. కాళ్ళను పైకెత్తే క్రమంలో మోకాళ్ళను ఎడంగా ఉంచాలి. అప్పుడు ఆసనంలోకి వెళ్ళటం తేలిక అవుతుంది. సాధ్యమైనంత సేపు ఆసనంలో ఉండి నెమ్మదిగా ఛాతీ నేలకు ఆనించి తర్వాత కాళ్ళను నేలకు ఆనించి నిదానంగా బయటకు రావాలి.





ప్రసారిత మార్జాలాసన

వజ్రాసనంలో కూర్చున్న తరువాత (రెండు కాళ్ళు మడిచి కాలి మడమల మీద కూర్చోవాలి) అర చేతులు రెండూ ముందు వైపు నేల మీద ఉంచి మోకాళ్లు కింద ఉంచి నడుమును పూర్తిగా రిలాక్స్ చేయాలి. దీనిని మార్జాలాసనమని అంటారు. మార్జాలం అంటే పిల్లి. జంతుజాలములన్నింటిలో పిల్లికి చాలా ఫ్లెక్సిబుల్‌గా ఉండే వెన్నెముక ఉంది. ఈ ఆసనం చేయడం వల్ల వెన్నెముకకు మంచి రిలాక్సేషన్ వస్తుంది కనుక దీనిని మార్జాలాసనమని అన్నారు. ఈ స్థితిలో ఉండి శ్వాస తీసుకుంటూ ఎడమచేతిని ముందుకు, కుడికాలును వెనుకకు ఒకే సరళ రేఖలో ఉండేటట్లుగా సాగదీస్తూ ఉండి 3 లేదా 5 శ్వాసల తరువాత శ్వాస వదులుతూ కుడిమోకాలు క్రిందకు, ఎడమ చేయి క్రిందకు తీసుకురావాలి. మళ్ళీ సీటు నడుము భాగాలను రిలాక్స్ చేస్తూ కొంచెం విశ్రాంతి తీసుకున్న తరువాత ఇదే ఆసనం రెండవవైపు కూడా చేయాలి. ఆపోజిట్ చేతిని, కాలుని స్ట్రెచ్ చేయడం వల్ల బ్యాలన్స్ చేయడంతో ఎక్కువ ఇబ్బంది ఉండదు.

గమనిక: ఎవరికైనా మోకాలు సమస్య ఉన్నట్లయితే టర్కీ టవల్‌ని కానీ పలచ్చని దిండును కాని మోకాళ్ల కింద పెట్టుకోవచ్చు.

నడుము, సీటు, వెన్నెముక భాగాలు ముఖ్యంగా లోయర్ బ్యాక్ L1 నుంచి L5 వరకు ఎటువంటి సమస్య ఉన్నా చక్కటి ఉపశమనం కలుగుతుంది. వెన్నెముక ఫ్లెక్సిబుల్‌గా అవుతుంది. వీపు భాగంలో కండరాలలో చోటుచేసుకున్న బిగుత్వంపోతుంది. కండరాలను సడలించినప్పుడు ఆక్సిజన్ కంజప్షన్ కెపాసిటీ పెరుగుతుంది.

అర్ధ అధోముఖ శ్వాసాసన

మార్జాలాసనములోలాగానే మోకాళ్ళ మీద ఉండి మోకాలు నుండి సీటు వరకూ (నడుము వరకూ) 90 డిగ్రీల కోణంలో ఉంచి వీపును ముందుకు బాగా స్ట్రెచ్ చేస్తూ, నుదురు లేదా గడ్డమును నేల మీద ఉంచి చేతులు రెండూ ముందుకు బాగా స్ట్రెచ్ చేస్తూ శ్వాసను సాధారణ స్థితిలో ఉంచి కనీసం 5 లేదా 10 శ్వాసల వరకూ అదే ఆసనంలో ఉండేటట్లయితే, డోర్సల్ స్పైన్‌కి, డెల్టాయిడ్ ట్రెపీజియస్ కండరాలకు తగినంత టోనింగ్ జరిగి అప్పర్ బ్యాక్‌కి పూర్తిగా రిలీఫ్ దొరుకుతుంది. వీపు నుంచి నడుం వరకూ ఉన్న భాగం మొత్తం రిలాక్స్ అవుతుంది.

ఫొటోలు: **ఎస్.ఎస్.ఠాకూర్**



భుజంగాసన (కోబ్రా పోజ్)



బోర్లా పడుకుని మకరాసనంలో చేతులు రెండు మడచి కుడిచేయిని ఎడమ చేతిమీద ఉంచాలి. చేతుల మీద గడ్డం ఆనించి తలకొంచెం లిఫ్ట్ చేసేటట్లుగా ఉంచాలి. పాదాల మధ్య రెండు లేదా మూడు అడుగుల దూరం, కాలి బొటన వేళ్ళు భూమికి దగ్గరగా ఉంచినట్లయితే పొత్తి కడుపు భాగం, తొడలు పూర్తిగా భూమికి ఆని విశ్రాంతి కలుగుతుంది. పొట్ట ఆధారంగా చేసే ఆసనాలకు మధ్య మధ్యలో ఇలా మకరాసనంలో విశ్రాంతి తీసుకోవడం చాలా అవసరం. ఇప్పుడు పాదాలు రెండు కలిపి (వెన్నెముక లేదా సయాటికా సమస్య ఉన్నట్లయితే కాళ్ళు కొంచెం ఎడంగా ఉంచవచ్చు) అరచేతులు ఛాతీకిరువైపులా ఉంచి శ్వాసతీసుకుంటూ గడ్డాన్ని తలను పైకి లేపాలి. తరువాత చేతులు బలంగా నేలకు నొక్కుతూ మోచేతులు ఓపెన్ చేస్తూ ఛాతీని వీలైనంత పైకి లేపాలి. బొడ్డు నుంచి కిందకు నేలమీద పూర్తిగా ఆనేటట్లుగాను బొడ్డు నుంచి పై భాగాన్ని వీలైనంత పైకి లేపే ప్రయత్నం చేయాలి. (ఇది పూర్తి భుజంగాసన స్థితి). ఇలా కష్టం అన్పిస్తే మోచేతుల నుండి ముందు భాగం వరకూ పూర్తిగా రెండు చేతులను నేల మీద శరీరం ఇరువైపులా ముందుకు ఉంచి తలను ఛాతీని పైకి లిఫ్ట్ చేసే అర్ధ భుజంగాసనను ఎంచుకోవాలి.

1ఎ) భుజంగాసన: పూర్తి భుజంగాసన స్థితిలో ఉన్నప్పుడు తలను కుడివైపుకు తిప్పి కుడి భుజం మీదుగా వెనుక పాదాలను మళ్ళీ తలను ఎడమవైపుకు తిప్పి ఎడమ భుజం మీదుగా వెనుక పాదాలను చూసే ప్రయత్నం చేయాలి. శ్వాస వదులుతూ నెమ్మదిగా పొట్ట ఛాతీభాగాలను తరువాత గడ్డంను నేలమీదకు తీసుకు రావాలి. శ్వాస తీసుకుంటూ తల ఛాతీ పైకి లేపడం, శ్వాస వదులుతూ తిరిగి నేల మీదకు మకరాసనంలో విశ్రాంత స్థితికి రావాలి. నడుము కింది భాగంలో నొప్పి (లోయర్ బ్యాక్‌యేక్)కి ఇదొక ఉత్తమమైన ఆసనం. అంతే కాకుండా కిడ్నీ, ఎడ్రినల్ గ్రంథులు సమర్థవంతంగా పనిచేయడానికి, కార్టిసోన్ హార్మోను ఉత్పత్తిని నియంత్రణకి వీలు కలగిస్తుంది. కీళ్లనొప్పులు, రెనిమాటిజమ్‌కు పరిష్కారం.అయితే గర్భిణీస్త్రీలు, పెప్టిక్ అల్సర్స్, హెర్నియా, ఇంటెస్టియల్ ట్యూబరోక్లోసిస్ ఉన్నవారు సాధన చేయరాదు.



ఎ.ఎల్.వి కుమార్
ట్రెడిషనల్ యోగా ఫౌండేషన్

సమన్వయం
ఎస్. సత్యబాబు
సాక్షి ప్రతినిధి

శశాంకాసన

ఈ స్థితిలో శ్వాస చాలా వేగంగా ఉంటుంది. శ్వాసలు చిన్నవిగా ఉంటాయి. అందువలనే దీనికి శశాంకాసన అనే పేరు వచ్చింది.

చేసే విధానం: అర్ధ అధోముఖశ్వాసాసనంలో నుండి నెమ్మదిగా సీటు భాగాన్ని క్రిందకు క్రమక్రమంగా దించి మడమల మీద కూర్చొనే విధంగా ప్రయత్నించాలి. పొట్ట ఛాతీ భాగాలు తొడలపైన ఉంచి శ్వాస వదులుతూ నుదురుని నేలకు వీలైనంత దగ్గరలోకి తీసుకువెళ్ళే ప్రయత్నం చేయాలి. నుదురు నేలకు దగ్గరగా తీసుకువెళ్ళకపోయినా ఫరవాలేదు. కానీ వెనుక మడమల మీద సీటును ఉంచే ప్రయత్నం చేస్తూ మోకాళ్లు రెండూ కలిసి ఉంచే ప్రయత్నం చేయవలెను. చేతులను ముందుకు బాగా స్ట్రెచ్ చేస్తూ ఉంచాలి.

ఈ ఆసనాలు అన్నీ వెన్నెముకతో పాటు నడుము భాగాలకు పూర్తిగా ఉపశమనం అందించేందుకు, మనసుకు ఆందోళన తగ్గించి ప్రశాంతతను చేకూర్చడానికి ఉపకరించేవే! తరచుగా వీటితో పాటు మరికొన్ని యోగాసనాలు సాధన చేస్తుండడం ద్వారా ఇప్పుడున్న బ్యాక్ పెయిన్ నుంచి కోలుకోవడంతో పాటు భవిష్యత్తులోనూ ఆ సమస్య రాకుండా చేసుకోవడం సాధ్యపడుతుంది.



లవ్ డాక్టర్ నన్నడగొద్దు ప్లీజ్

హాయ్ సర్!! చాలా రోజుల నుంచి నన్ను ఒక అమ్మాయి చూస్తోంది. చూస్తే లవ్ అంటారా? లేక అమ్మాయిలు క్యాజువల్‌గా చూస్తుంటారా?
- రవి



ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

క్యాజువల్‌గానే చూస్తోంది.

'సార్! మీరు శాడిస్ట్... సార్!!'

అడిగిన దానికి సమాధానం చెప్పడం శాడిజం ఎలా అవుతుంది?

'రవి మీరంటే ఎంతో గౌరవంతో రాస్తే...'

'ఆం!... గౌరవం లేదు.. జీబ్రా ఈకలు లేవు...'

'హ... హ... హ... హా... హా..'

ఏమైంది నీలాంబరీ?

'జీబ్రాకి ఈకలేంటి సార్?'

గాడిదకు గుడ్డేంటి అని అడగని మీకు జీబ్రాకు ఈకలేంటని అడిగే అర్హత ఎక్కడిది?

'ఓ... హో.. గౌరవం లేదు, గాడిద గుడ్డు లేదు అని అనకుండా జీబ్రా ఈకలు అన్నారా?'

నువ్వు చూశావా గాడిద గుడ్డును కానీ ఆర్ జీబ్రా ఈకలను కానీ..?

'హ.. హ.. హ. హా.. చూడలేదు సార్, ఇంతగా నవ్వించకండి కడుపు నొప్పి వస్తుంది.'

రవి చూశాడు!

'వాట్!?!!?!!'

అమ్మాయి నవ్వడం!!

'అదా...'

ఆ నవ్వు సిల్లీగా లేదు, క్యాజువల్‌గా ఉంది అని చెప్పా!

'అంటే నవ్వు వెనక పరమార్థం లేదా సార్?'

పరమార్థం ఉంది... ప్రేమార్థం లేదు!!

ప్రేమ, ఆకర్షణ, టీనేజ్ అనుబంధాల్లోని అయోమయం మిమ్మల్ని గందరగోళపరుస్తుంటే ప్లీజ్ ఈ అడ్రస్‌కు మాత్రం అస్సలు రాయకండి. లవ్ డాక్టర్, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నంబరు 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34.
lovedoctorram@sakshi.com

ఫ్యామిలీ డాక్టర్ — హోమియో కౌన్సెలింగ్స్

రోల్డ్‌గోల్డ్ నగలతో ర్యాష్ వస్తుంటే...

నేను అప్పుడప్పుడూ రోల్డ్‌గోల్డ్ నగలు వేసుకుంటుంటాను. ఈ మధ్య వాటిని వేసుకున్న తర్వాత మెడ భాగంలో, చేతులకు దురద, పొక్కులు వస్తున్నాయి. అదే గోల్డ్ నగలు వేసుకుంటే ఏమీ కాదు. దీనికి కారణం ఏమిటి? హోమియోలో పరిష్కారం చెప్పండి.
– సునీత, హైదరాబాద్

మీరు చెప్పిన కారణాలతో చర్మ శోథ రావడం వల్ల కలిగే ఈ పరిణామాన్ని డర్మటైటిస్‌గా చెప్పవచ్చు. ఇలా జరిగినప్పుడు చర్మం ఎర్రబారి దురద, మంట వస్తాయి. ఇది శారీరకంగా సమస్యగా పరిణమించడంతో పాటు మానసికంగానూ కుంగదీస్తుంది. డర్మటైటిస్‌ను వివిధ రకాలుగా విభజించవచ్చు. అవి...

కాంటాక్ట్ డర్మటైటిస్ : దీన్ని స్పర్శ చర్మశోథగా చెప్పవచ్చు. ఇందులో చర్మంపై సాధారణంగా గులాబి లేదా ఎరుపు దద్దుర్లు వస్తాయి. దురద కూడా ఉంటుంది. ఇది చికాకు, అలర్జీని కలిగిస్తుంది. మీరు చెప్పినట్లుగా ఆభరణాలు, రబ్బరు తొడుగులు దీనికి కారణమవుతాయి. అలాగే కొన్ని రకాల పరిమళ ద్రవ్యాలు, జుట్టు రంగులు(హెయిర్‌డై), చర్మ సంబంధిత ఉత్పత్తుల వల్ల కూడా ఇది సంభవించవచ్చు.

న్యుమ్యులార్ డర్మటైటిస్ : ఇందులో మచ్చలు నాణెం ఆకృతిలో ఎరుపు ఫలకాల్లా ఉంటాయి. ఇది సాధారణంగా కాళ్లు, చేతులు, భుజాలు, నడుముపై కనిపిస్తుంది. ఇది స్త్రీలతో పోలిస్తే పురుషుల్లోనే ఎక్కువగా కనిపిస్తుంది. ఇది 55 నుంచి 65 ఏళ్ల మధ్య వారిలో ఎక్కువ.

ఎగ్జిమా : ఇది కూడా ఒక రకమైన డర్మటైటిస్. క్రానిక్ స్కిన్ ఇన్‌ఫ్లమేషన్‌ని ఎగ్జిమా అంటారు. ఎగ్జిమాలో చర్మం ఎరుపుదనంతో కమిలినట్లుగా కనిపించడం, కొద్దిగా పొరలుగా తయారవ్వడం, వాపు, దురద దీనిలో ప్రధాన లక్షణాలు. ఎగ్జిమా బయటపడేప్పుడు మొదట చర్మం కమిలినట్లగా ఎరుపురంగుకి మారుతుంది. తర్వాత పొక్కుల్లా వచ్చి, అవి క్రమంగా నీటిపొక్కుల ఆకృతిని సంతరించుకుంటాయి.

సెబోరిక్ డర్మటైటిస్ : ఇది పిల్లల్లో కనిపిస్తుంది. ముఖ్యంగా ముఖం, తల మీది చర్మంపై ఎరుపు లేదా పసుపు రంగులో చర్మం కమిలినట్లుగా కనిపిస్తుంది. ఇంకా కనుబొమల సమీపంలో, ముక్కుకు ఇరుపక్కలా వ్యాపిస్తుంది. ఇది అధిక ఒత్తిడి వల్ల రావచ్చు.

కారణాలు : ● రోల్డ్‌గోల్డ్ నగలు ● కొన్ని రకాల మందులు వాడటం వల్ల ● జుట్టు కోసం వాడే రంగులతో ● ఇక బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో కూడా డర్మటైటిస్ రావచ్చు.

చికిత్స : డర్మటైటిస్‌కు హోమియోలో మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. యాంటిమోనియమ్ క్రూడమ్, అపిస్ మెల్లిఫికా, రస్టాక్సికోడెండ్రాన్, సల్ఫర్ వంటి మందులను అనుభవజ్ఞులైన డాక్టర్ల పర్యవేక్షణలో వాడాలి.



డాక్టర్ మురళి కె. అంకిరెడ్డి, ఎండీ (హోమియో)
స్టార్ హోమియోపతి, హైదరాబాద్

ముక్కులు బిగదీసుకుపోయి వాసనలు తెలియడం లేదు

నా వయసు 28 ఏళ్లు. నాకు గత ఆర్నెల్లుగా తుమ్ములు, ముక్కుకారవడంతోపాటు ముక్కులు బిగదీసుకుపోతున్నాయి. వాసనలు తెలియడం లేదు. చాలా మంది డాక్టర్లను కలిశాను. సమస్య తగ్గినట్టే తగ్గి, మళ్లీ వస్తోంది. హోమియోలో దీనికి పరిష్కారం చెప్పండి.
– రవికిరణ్, కోదాడ

మీరు 'అలర్జిక్ రైనైటిస్' అనే సమస్యతో బాధపడుతున్నారు. మీకు సరిపడనివి తగిలినప్పుడు (దుమ్ము, ధూళి, పుప్పొడి, ఘాటు వాసనలు) మీకు అలర్జీ మొదలవుతుంది. దాంతో ముక్కులోని రక్తనాళాలు ఉబ్బినట్లుగా అయి, ఆగకుండా తుమ్ములు రావడం, ముక్కు బిగదీసుకుపోవడం వంటివి కనిపిస్తాయి.

లక్షణాలు : ఆగకుండా తుమ్ములు రావడం, ముక్కుకారడం వంటి లక్షణాలే గాక... వాటిని నిర్లక్ష్యం చేస్తే సైనస్‌లకు ఇన్ఫెక్షన్ సోకి తలబరువు, తలనొప్పి వంటివి కనిపించవచ్చు. ముక్కుపొరలు ఉబ్బడం వల్ల గాలి లోపలికి వెళ్లక వాసనలు కూడా తగ్గిపోతాయి. ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే ముున్ముందు సైనసైటిస్, నేసల్ పాలిప్స్, వంటి పెద్ద పెద్ద సమస్యలూ వచ్చేందుకు అవకాశం ఉంది. వ్యాధి నిర్ధారణ కోసం ఎక్స్-రే, సీటీ స్కాన్ వంటి పరీక్షలు చేయించాల్సి ఉంటుంది.

నివారణ : ● అలర్జీ కారకాలకు సాధ్యమైనంత దూరంగా ఉండటం ● సరైన పోషకాహారం తీసుకోవడం ● ముక్కుకు సంబంధించిన వ్యాయామాలు చేయడం ● చల్లని వాతావరణానికి దూరంగా ఉండటం, ● పొగతాగే అలవాటుకు దూరంగా ఉండటం.

చికిత్స : హోమియోలో వ్యక్తిగత లక్షణాలనూ, మానసిక స్వభావాన్ని బట్టి కాన్‌స్టిట్యూషన్ చికిత్స ఇవ్వవచ్చు. దీనివల్ల వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుంది. క్రమక్రమంగా వ్యాధి తీవ్రతను తగ్గిస్తూ పోయి, అలా సమస్యను పూర్తిగా తగ్గించవచ్చు. అనుభవజ్ఞులైన హోమియో నిపుణుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటూ ఉంటే అలర్జిక్ రైనైటిస్ పూర్తిగా తగ్గుతుంది. హోమియోలో ప్రక్రియ ద్వారా దీన్ని పూర్తిగా నయం చేయవచ్చు.



డాక్టర్ ఎ.ఎం. రెడ్డి, సీనియర్ డాక్టర్,
పాజిటివ్ హోమియోపతి, హైదరాబాద్

రుమటాయిడ్ ఆర్థరైటిస్ తగ్గుతుంది

నా వయసు 58 ఏళ్లు. నాకు రెండు చేతుల్లోని కీళ్లు నొప్పిగా ఉండటం, కీళ్లవద్ద ఎర్రగా మారడం జరిగింది. నాకు తగిన సలహా ఇవ్వండి.
– ఫణీంద్ర, కాకినాడ



మీరు చెబుతున్న లక్షణాలను బట్టి మీరు రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఇది ఒక ఆటో ఇమ్యూన్ డిసీజ్. అంటే తన వ్యాధి నిరోధక శక్తి తన పట్ల ప్రతికూలంగా పనిచేయడం. సాధారణంగా యాభైఏళ్లు పైబడిన వాళ్లలో ఈ నొప్పులు మొదలవుతాయి.

ఈ వ్యాధి ఉన్న వారిలో లక్షణాల తీవ్రతలో చాలా రకాల మార్పులు కన్పిస్తుంటాయి. వ్యాధి యాక్టివ్ స్టేజ్‌లో ఉన్నప్పుడు అలసట, ఆకలి లేకపోవడం, లోగ్రేడ్ జ్వరం, కీళ్ళలో, కండరాల్లో నొప్పులు, కీళ్లను సరిగ్గా కదపలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. సాధారణంగా కీళ్లనొప్పులు ఉదయాన్నే లేవగానే అత్యధికంగా ఉండి కొద్దిగా శరీరం కదిలించిన తర్వాత అదుపులో ఉంటాయి. సాధారణంగా చేతుల్లో కాళ్లలో రెండు వైపులా ఒకే కీళ్ళు ప్రభావితమవుతాయి. కీళ్లు ఎర్రగా, వేడిగా మారి విపరీతమైన నొప్పితో బాధిస్తాయి. వ్యాధి దీర్ఘకాలంగా మారినప్పుడు కీళ్లలోని మృదులాస్తి, ఎముకలు దెబ్బతినడం వలన వేళ్ళు వంకర్లు పోవడం పూర్తిగా కదలికలు ఆగిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. వీటినే 'డిఫార్మిటీస్' అంటారు.

రుమటాయిడ్ ఆర్థరైటిస్‌ని నిర్ధారించడానికి ఏ ఒక్క పరీక్ష సరిపోదు. రక్తపరీక్షలతో పాటు ఇతర వైద్య పరీక్షలూ చేయించాల్సి ఉంటుంది. ఆటో ఇమ్యూన్ సమస్యలలో చికిత్స చెయ్యడానికి హోమియోపతిలో మయాజ్మాటిక్ ప్రిస్క్రిప్షన్ ఇస్తారు. సాధారణంగా వాడే పెయిన్ కిల్లర్స్, స్టెరాయిడ్స్ వల్ల నొప్పి నుండి తాత్కాలికంగా ఉపశమనం లభించడం లేదా కొన్నిసార్లు అస్సలు ప్రభావమే లేకపోవడం జరుగుతుంది. పైగా ఈ మందుల వలన డిఫార్మిటీస్‌ని నివారించలేం. హోమియోపతి మందుల ద్వారా ఈ వ్యాధిని పూర్తిగా నియంత్రించి నొప్పులను పూర్తిగా తగ్గించడం మాత్రమే కాకుండా డిఫార్మిటీలు రాకుండా నివారించవచ్చు.



డాక్టర్ టి. కిరణ్ కుమార్, డైరెక్టర్,
పాజిటివ్ హోమియోపతి, విజయవాడ, వైజాగ్

సాక్షి ఫ్యామిలీ
సినిమా
నల్లగొండ
గురువారం
3-8-2017

దర్శకుడికి తొలి ప్రేక్షకుడు చిరంజీవే!



● అశోక్, సుకుమార్, చిరంజీవి, హరిప్రసాద్

''నాకిది చాలా కొత్తగానూ, ఆశ్చర్యంగానూ ఉంది. ఫస్ట్ టికెట్‌ను నాకు అందించి, 'దర్శకుడు' సినిమాకు నన్ను తొలి ప్రేక్షకుణ్ణి చేసిన ఈ యూనిట్ సభ్యులకు, ముఖ్యంగా సుకుమార్‌కు ధన్యవాదాలు'' అన్నారు చిరంజీవి. అశోక్, ఈషా జంటగా హరిప్రసాద్ జక్కా దర్శకత్వంలో బీఎన్‌సీఎస్‌పీ విజయకుమార్, థామస్‌రెడ్డి ఆదూరి, రవిచంద్ర సత్తితో కలిసి సుకుమార్ నిర్మించిన 'దర్శకుడు' ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ఫస్ట్ టికెట్‌ను చిత్రబృందం చిరంజీవికి అందించగా, ఆయన కొనుక్కున్నారు. అనంతరం చిరంజీవి మాట్లాడుతూ– ''దర్శకుడిగా ఉన్నత స్థాయిలో ఉన్న సుకుమార్ తనకున్న టైమ్‌లో మంచి కథలు రాసుకుని డబ్బు, పేరు సంపాదించుకోవచ్చు. కానీ, అతను అలా ఆలోచించకుండా సుకుమార్ రైటింగ్స్ సంస్థను స్థాపించి... ప్రతిభ గల రచయితలు, దర్శకులు, ఆర్టిస్టులను ప్రోత్సహించడం అభినందనీయం. దీన్ని చిత్రపరిశ్రమకు తను చేస్తున్న కాంట్రిబ్యూషన్‌గా ఫీలవుతున్నా. 'కుమారి 21ఎఫ్' కంటే ఈ 'దర్శకుడు' పెద్ద హిట్టవ్వాలని కోరుకుంటున్నా'' అన్నారు.

వేసవిలో సూర్యుడొస్తాడు!


● అల్లు అర్జున్

... ఆ మాటకొస్తే ప్రతి ఉదయం సూర్యుడొస్తాడు. కానీ, వేసవిలో ఎక్కువసేపు మన తోడుగా, నీడగా వస్తుంటాడు. వచ్చే ఏడాది అదే టైమ్‌లో ప్రతిరోజూ ఉదయించే సూర్యుడితో పాటు మరో సూర్యుడు 'వేసొస్తున్నా' అంటున్నారు. ఆ సూర్యుడే అల్లు అర్జున్. ఎప్పుడూ మనదేశ ప్రజలకు తోడు–నీడగా ఉండే ఆర్మీ అధికారి సూర్యగా ఆయన నటిస్తున్న సినిమా 'నా పేరు సూర్య–నా ఇల్లు ఇండియా'. వక్కంతం వంశీ దర్శకత్వంలో రామలక్ష్మీ సినీ క్రియేషన్స్ పతాకంపై లగడపాటి శిరీషా శ్రీధర్ నిర్మిస్తున్న ఈ సినిమా చిత్రీకరణ నిన్న హైదరాబాద్‌లో మొదలైంది. నిన్ననే సినిమా విడుదల తేదీని ప్రకటించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 27న సినిమాను విడుదల చేయాలనుకుంటున్నట్లు నిర్మాత లగడపాటి శ్రీధర్ తెలిపారు. ఇంకా ఆయన మాట్లాడుతూ– ''బన్నీ ఎనర్జీకి తగ్గట్టుగా రెడీ చేసిన ఈ కథలో కమర్షియల్ అంశాలన్నీ ఉన్నాయి. నాగబాబు–'బన్నీ' వాసుగార్ల ఆధ్వర్యంలో సినిమా ముందుకెళ్లనుండటం వెరీ హ్యాపీ'' అన్నారు. కథానాయికగా అనూ ఇమ్మాన్యుయేల్, ముఖ్య తారలుగా అర్జున్, శరత్‌కుమార్‌లు నటిస్తున్న ఈ సినిమాకు కూర్పు: కోటగిరి వెంకటేశ్వరరావు (చంటి), ఫైట్స్: రామ్–లక్ష్మణ్, సాహిత్యం: రామజోగయ్య శాస్త్రి, కెమెరా: రాజీవ్ రవి, సంగీతం: విశాల్–శేఖర్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: బాబు, సమర్పణ: కె. నాగబాబు, సహనిర్మాత: 'బన్నీ' వాసు.

నేను ప్రేమించినప్పుడు మాట్లాడతా!

"బహుశా.. సినిమాల్లో నటించే పాత్రలు నటీనటులపై ప్రభావం చూపుతాయేమో! అందువల్లే, 'మాకంటూ ఓ సొంత లైఫ్ లేదు, డిప్రెషన్‌లోకి వెళ్లాం' అని చాలామంది చెబుతున్నారనుకుంటున్నా. నేను సాయంత్రం ప్యాకప్ చెప్పగానే... నటించే పాత్ర నుంచి బయటికొచ్చేస్తా" అన్నారు రకుల్‌ప్రీత్‌సింగ్. బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌కు జోడీగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఆమె నటించిన సినిమా 'జయ జానకి నాయక'. మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మించిన ఈ సినిమా ఈ నెల 11న విడుదలవుతోంది. రకుల్ చెప్పిన విశేషాలు...


● రకుల్ ప్రీత్‌సింగ్

● జానకి... బబ్లీ అండ్ హ్యాపీ కాలేజ్ గాళ్. కుటుంబమంటే ప్రేమ. ఏ పని చేయాలన్నా తానే ముందడుగు వేస్తుంది. ఓ ఘటన వల్ల అటువంటి అమ్మాయి లైఫ్ మొత్తం మారుతుంది. ఆ ఘటన ఏంటి? ఆమె లైఫ్ ఎలా మారింది? అనేది చిత్రకథ. ఈ రెండు వేరియేషన్స్ ఉన్న పాత్రలో జానకిగా నేను నటించాను. ● కొన్ని పోస్టర్స్ చూస్తే నేను స్యాడ్‌గా, డల్‌గా కనిపిస్తా. ఇటువంటి ఎమోషనల్ పాత్రను నేనిప్పటి వరకు చేయలేదు. అందువల్ల సెట్‌లో ఉన్నంతసేపూ నా ప్రపంచానికి దూరంగా, డల్‌గా ఉండేదాన్ని. లేదంటే రోజంతా క్యారెక్టర్‌కు కావలసిన మూడ్‌లో ఉండలేం. ఓ రోజు షూటింగులో ఉన్నప్పుడు 'నాతో రెండు నిమిషాలు మాట్లాడలేవా?' అని మా అమ్మ ఫోన్ చేస్తే... 'నో మమ్మీ' అని పెట్టేశా. బోయపాటిగారయితే అప్పుడప్పుడూ 'షాట్ అయ్యిందమ్మా... కొంచెం నవ్వొచ్చు' అనేవారు. (నవ్వులు) ఓ నాలుగు రోజులు షూటింగ్ చేసిన తర్వాత డల్‌గా నటించడం కొంచెం కష్టమనిపించింది. ● ఏడుపు సీన్స్ కోసం గ్లిజరిన్ వాడారా? అనడిగితే... అవును! నా లైఫ్‌లో గ్లిజరిన్ లేకుండా ఇప్పటివరకు ఎప్పుడూ ఏడవలేదు. అలా ఏడ్చే సందర్భం రాదనుకుంటున్నా. ఈ సినిమా కోసం గ్లిజరిన్ వాడి వాడి సాయంత్రానికి నా కళ్లు వాచిపోయేవి. సరదాగా బోయపాటిగారితో 'సార్... ఈ షెడ్యూల్ పూర్తయ్యేసరికి నేను ఓల్డ్ అవుతా. ఏడ్చి ఏడ్చి రెండు చెంపలపై చారలు వచ్చేస్తాయి' అన్నాను.
● బోయపాటిగారు చాలా స్మార్ట్. ఎందుకంటే... ఆయన ఎలాంటి సినిమా తీస్తున్నారో? ఏం తీస్తున్నారో? కథలో బలం ఏంటో? ఆయనకు బాగా తెలుసు. గొప్ప ప్రేమకథ, కుటుంబ విలువలు ఉన్న సినిమా ఇది. జానకి చుట్టూ కథంతా తిరుగుతుంది కాబట్టి... 'జయ జానకి నాయక' టైటిల్ పెట్టారు. బోయపాటిగారి నుంచి డిఫరెంట్ ట్రీట్మెంట్‌లో వస్తున్న సినిమా. ఆయన సిగ్నేచర్ ఆఫ్ యాక్షన్ కూడా ఉంటుంది. ● బోయపాటిగారితో 'సరైనోడు' చేశాను. ఆ సినిమా రిలీజ్ కాకముందే ఈ ఆఫర్ వచ్చింది. ఆయనేంటి? సినిమా ఎలా తీస్తారనేది తెలుసు. అందుకని సాయి శ్రీనివాస్ కొత్త హీరో కదా? అని ఆలోచించకుండా, వెంటనే ఒప్పేసుకున్నా. సాయి అద్భుతంగా నటించాడు. అతని బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ సూపర్బ్. మా నిర్మాత రవీందర్‌రెడ్డిగారు చాలా మంచి వ్యక్తి. మంచి సినిమా తీయాలని ఖర్చుకు వెనుకాడకుండా తీశారు. ● 'లైఫ్‌లో కష్టం వచ్చిన ప్రతిసారి లైఫ్‌ను వదులుకోం. కానీ, ప్రేమను మాత్రం వదిలేస్తాం. నేను వదలను. ఎందుకంటే... నేను ప్రేమించా' అని ట్రైలర్‌లో డైలాగ్ ఉంది. అటువంటి పరిస్థితి మీకొస్తే? అని రకుల్‌ను ప్రశ్నించగా... ''ఫస్ట్ నా లైఫ్‌లో లవ్ రావాలి. అది వచ్చినప్పుడు... నేను ప్రేమించినప్పుడు మాట్లాడతా'' అన్నారు. ● ప్రస్తుతం హిందీలో 'అయ్యారే', తమిళంలో సూర్య సరసన ఓ సినిమా చేస్తున్నా. మహేశ్‌బాబు హీరోగా ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో నటించిన 'స్పైడర్' వచ్చే నెల్లో విడుదలవుతుంది.

ఇది మా అందరికీ ఓ కుదుపు... అలసత్వంతో ఉండకూడదని హెచ్చరిక!

● డ్రగ్స్ అంశంపై తెలంగాణ సీయం కేసీఆర్‌కు తెలుగు చలన చిత్రపరిశ్రమ లేఖ

''మేం ఏ వర్గం మీద, కులం మీద, మతం మీద, ప్రభుత్వం మీద ఒక్క చెడ్డ మాట లేకుండా సినిమా తీసే ప్రయత్నం చేస్తాం. కానీ, ప్రతివాళ్లూ సినిమా వాళ్ల మీద ఇంత తీవ్రంగా స్పందించడం మాకు చాలా బాధ కలిగించింది. ఎవరికో కష్టమొస్తే జోలె పట్టుకుని విరాళాలు సేకరించిన హీరోలున్న పరిశ్రమ మాది. మాకు కష్టమొచ్చినప్పుడు సమాజం–మీడియా నుంచి కొంచెం సానుభూతి కోరుకుంటున్నాం. ఇది మా అందరికీ ఓ కుదుపు... అలసత్వంతో ఉండకూడదని ఒక హెచ్చరిక'' అని తెలుగు చిత్రపరిశ్రమ ముక్త కంఠంతో తన స్పందన వ్యక్తం చేసింది. కొన్ని రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో, దేశవ్యాప్తంగా సంచలనమైన డ్రగ్స్ కేసుపై తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పి. కిరణ్, శివాజీరాజా, బూరుగుపల్లి శివరామకృష్ణ, కె. మురళీమోహన్‌రావులు తెలంగాణ సీయం కేసీఆర్‌కి ఓ లేఖ రాశారు. అందులో సారాంశం ఏంటంటే... ''డ్రగ్స్ తీసుకునేవాళ్లు ఎప్పటికీ హీరోలు కాదు. అతికొద్ది మంది చేసిన పొరపాట్లకు తెలుగు చిత్రపరిశ్రమ తల వంచుకోవాల్సిన పరిస్థితి రావడం బాధాకరం. మాకు సమాజం పట్ల గౌరవం ఉండబట్టే తగ్గిపోతున్న మానవీయ విలువల్ని ఇంకా పట్టుకుని ముందుకెళ్తున్నాం. చెడుపై మంచి గెలవడం అనే కథనే 60 ఏళ్లుగా చెప్తూ, కుటుంబ విలువలు బయట సమాజంలో ఎలా ఉన్నా... కనీసం సినిమాల్లోనైనా బలంగా ఉండాలని సినిమాలు తీస్తాం. ఎందుకంటే... అవి కాలాతీతం! క్రమశిక్షణ లేనోళ్లను పరిశ్రమ భరించినట్లు ఒక్క మచ్చు తునక కూడా లేదు. ఇలాంటి అలవాట్లు ఉన్నోళ్లు వాళ్లంతట వాళ్లే తెరమరుగైపోతారు. కానీ, మా వంతుగా వారి మీద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వానికి, పోలీసులకు పూర్తిగా సహకరిస్తాం. ఈ కేసును వెలుగులోకి తెచ్చిన ప్రభుత్వ వ్యవస్థకు కృతజ్ఞతలు తెలుపుతూ, చిత్రపరిశ్రమ ప్రయోజనాల్ని దృష్టిలో పెట్టుకుని, మీ పరిశోధనను కొంచెం హుందాగా ముందుకు తీసుకెళ్లమని మాత్రమే కోరుతున్నాం. సినీ పరిశ్రమకు ఈ పది రోజులూ చీకటి రోజులు. అయినా గ్రహణం గంట సేపే ఉంటుంది. కానీ, ప్రయాణం నిరంతరం సాగుతూనే ఉంటుంది''.

విడుదలకు ముందే విజయం!


● శ్రీకాంత్ చల్లా

ఓ పెళ్లి చూపులు, ఓ ఉయ్యాలా జంపాలా... కొత్తవాళ్లతో తీసినా సినిమా బాగుంటే ప్రేక్షకాదరణ ఉంటుందనీ, 'కంటెంట్ ఈజ్ కింగ్' అని నిరూపించాయి. ఈ నమ్మకంతోనే ఐఐటి గ్రాడ్యుయేట్ చల్లా శ్రీకాంత్ 'వశం' తీశారు. ఓ రకంగా విడుదలకు ముందే ఈ సినిమా విజయం సాధించిందని చెప్పాలి. ఎందుకంటే... విడుదలకు ముందే సగం స్క్రిప్టును ఆన్‌లైన్‌లో పెడితే బోలెడు ప్రశంసలు. ఇంకొకటి... ఈ సినిమాకు సుమారు 120 మంది నిర్మాతలు. అంటే... క్రౌడ్ ఫండెడ్ ఫిల్మ్ అన్నమాట. 'అంతమందికి కథ నచ్చి, తమ డబ్బులు ఇన్వెస్ట్ చేశారంటే... ప్రేక్షకులకూ సినిమా నచ్చుతుంది కదా!' అంటున్నారు చల్లా శ్రీకాంత్. రేపు రిలీజవుతోన్న ఈ సినిమా గురించి ఆయన చెప్పిన సంగతులు....

● ఐఐటి చదువు నా ఆలోచనా విధానాన్ని మార్చింది. ఐఐటిలో ఉన్నప్పుడు 'కర్తవ్య' అనే డాక్యుమెంటరీ చేశా. తర్వాత రెండు షార్ట్ ఫిల్మ్బ్ చేశా. ఐఐటిలో గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత ఐబీయమ్‌లో జాబ్ చేశా. సినిమాలపై ఆసక్తితో జాబ్ మానేసి హిందీ–ఇంగ్లీష్ ఫిల్మ్ 'సాంగ్ ఆఫ్ లైఫ్' తీశా. తెలుగులో 'మిణుగురులు' సినిమాకు ప్రీ–ప్రొడక్షన్ వర్క్ చేశా. సురేశ్ ప్రొడక్షన్స్‌లో కొన్నాళ్లు, ప్రవీణ్ సత్తారు 'చందమామ కథలు'కు కో–రైటర్‌గా వర్క్ చేశా. 'వశం'తో తెలుగు తెరకు దర్శకుడిగా పరిచయమవుతున్నా. ● భయం లేదు.. భక్తి లేదు... ఓ వ్యక్తిని కంట్రోల్ చేసే పవర్ మనుషులకు వస్తే ఏం జరుగుతుంది? ఎదుటివ్యక్తిని మనం వశపరుచుకోగలిగితే ఏం చేయొచ్చు? అనే కథతో రూపొందిన చిత్రమిది. రెండొందల ఏళ్ల క్రితం విమానాల్లో ప్రయాణించొచ్చని, కరెంట్‌తో బల్బ్ వెలిగించొచ్చని చెబితే మేజిక్ అనేవారు. ఇప్పుడలాగే పర్టిక్యులర్ యోగా, విభిన్నమైన సంగీతం, కొన్ని కెమికల్స్‌తో ఎదుటివ్యక్తి మైండ్‌ను కంట్రోల్ చేయొచ్చని చెబితే మేజిక్ అంటారు. కరెంట్‌ను కనిపెట్టినప్పుడు... నేను చెప్పేది కూడా సాధ్యం కావొచ్చు కదా. అది సాధ్యమైతే ఎలా ఉంటుందనేది ఈ చిత్రకథ. ● ఈ కథ చదివిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కొంత అమౌంట్ ఇన్వెస్ట్ చేశారు. అంతే కాదు... రెండు నెలలు సెలవు పెట్టి మాకోసం వర్క్ చేయడానికొచ్చినప్పుడు హ్యాపీగా అనిపించింది. ఫిల్మ్ మేకింగ్ అంటే... సరైన టీమ్‌ను ఏర్పాటు చేసుకోవడమే. ఆ విషయంలో నేను లక్కీ. ప్యాషన్ ఉన్న ఆర్టిస్టులు, నిర్మాతలు దొరికారు. ● హిందీ హిట్ 'యే దిల్ హై ముష్కిల్'కు అనిల్ మెహతా (సినిమాటోగ్రాఫర్) బృందంలో చేసిన దుర్గా కిశోర్ మా సిన్మాకు సినిమాటోగ్రాఫర్. ఆయన్ను 'వశం'కు తీసుకోవడం ఓ మిరాకిలే. ఆయనోసారి నాకు మెసేజ్ చేశారు. మళ్లీ ఇంకోసారి మెసేజ్ చేసినప్పుడు కలిశా. దుర్గాకిశోర్ షో రీల్స్ చూపించినప్పుడు 'ఆయన గురించి ఎవరికీ ఎందుకు తెలియలేదు' అని ఆశ్చర్యపోయా. అప్పుడే ఆయన అనిల్ మెహతా దగ్గర వర్క్ చేశారని తెలుసుకున్నా. నలభై రోజుల్లో మా సినిమాను కంప్లీట్ చేశాం. మాది ఓ చిన్న సిన్మా, లో బడ్జెట్ మూవీ అనే ఫీల్ ఎక్కడా రాకుండా చాలా రిచ్ లుక్‌తో తీశారాయన. 'వశం' పూర్తయిన తర్వాత ఇరానియన్ ఫిల్మ్ మేకర్ మాజిద్ మాజిది 'బియాండ్ ద క్లౌడ్స్'కు దుర్గాకిశోర్ వర్క్ చేస్తున్నారు. ● సిన్మాకు కీలకమైన పాత్రలో 'చందమామ కథలు'లో బిచ్చగాడిగా నటించిన కృష్ణేశ్వరరావు, వాసుదేవ్ రావు, శ్వేతా వర్మ, నందకిశోర్... ప్రతి ఒక్కరూ అద్భుతంగా నటించారు. సినిమాలో ఒక్కటే పాట ఉంది. చక్రవర్తుల కిరణ్ రాసిన ఆ పాటను జోస్యభట్ల శర్మగారు స్వరపరిచారు. ఆయన చేసిన రీ–రికార్డింగ్ ప్రతి ఒక్కర్నీ ఆకట్టుకుంటుంది. సరికొత్త కథతో తీసిన ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుందని నమ్ముతున్నా.



డిఫరెంట్ దెయ్యం కథ!


● సాక్షి, శ్రీనాథ్

మాగంటి శ్రీనాథ్‌ను హీరోగా పరిచయం చేస్తూ, వి. రవివర్మ దర్శకత్వంలో ఎస్. సరిత నిర్మించిన 'ఇదేం దెయ్యం' శుక్రవారం రిలీజ్ కానుంది. ''సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు కూడా 'ఇదేం దెయ్యంరా బాబు' అనేంత డిఫరెంట్ కథతో తీశాం. హారర్ సీన్లు థ్రిల్‌కి గురి చేస్తాయి'' అన్నారు దర్శక– నిర్మాతలు. సాక్షి కక్కర్, రచనా స్మిత్, రుచీ పాండే నాయికలుగా నటించిన ఈ సినిమాకు సహ–నిర్మాతలు: ఎమ్. రత్నశేఖర్‌రావు, ఎమ్. మధుసూధన్‌రెడ్డి, వి. రామ్‌కిశోర్‌రెడ్డి, ఎమ్. సౌజన్య.

గిల్లీ–దండా ఆట


● నటరాజ్, రోణిక

నటరాజ్, రోణిక సింగ్ జంటగా తెరకెక్కుతోన్న సినిమా 'గిల్లీ– దండా'. 'అరుంధతి' శ్రీను దర్శకత్వంలో జె.వీరేష్ నిర్మిస్తున్న ఈ చిత్రం హైదరాబాద్‌లో మొదలైంది. ''గ్రామీణ నేపథ్యంలో 'గిల్లీ–దండా' ఆట బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఫుల్ కమర్షియల్ ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రమిది. హృదయానికి హత్తుకునే ప్రేమకథ ఉంటుంది'' అన్నారు దర్శకుడు. ''మంత్రాలయం రాఘవేంద్రస్వామి వారి ఆలయంలో, అనంతపురం, గుత్తి, బెంగళూరు, హైదరాబాద్‌లలో చిత్రీకరణ జరపనున్నాం'' అన్నారు నిర్మాత జె. వీరేష్. ఈ చిత్రానికి కెమెరా: జి.జె. కృష్ణ, సంగీతం: రఘు కుంచె, నిర్వహణ: రాంబాబు.

ప్రొడ్యూసర్స్ సెక్టార్ అధ్యక్షుడిగా రమేశ్

తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి నిర్మాతల విభాగానికి (ప్రొడ్యూసర్స్ సెక్టార్) అధ్యక్షునిగా అశోక్, ఔను.. వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు, కబడ్డీ కబడ్డీ, గోపి గోపిక గోదావరి తదితర చిత్రాలు నిర్మించిన వల్లూరిపల్లి రమేశ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పద్మిని–బాబ్జీ, కార్యదర్శులుగా బోడపాటి మురళి–రాజేశ్వరి ఎన్నికయ్యారు.


● వల్లూరిపల్లి రమేశ్

సౌత్‌కి సై!

... అంటే ప్రియాంకా చోప్రా సౌత్ సినిమాలో కథానాయికగా నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారనుకుంటున్నారా? అది కాదు. అసలు విషయం వేరే ఉంది. కథానాయికగా సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతోన్న ప్రియాంకా చోప్రా భోజ్‌పురి, మరాఠీ, పంజాబీ భాషల్లో సినిమాలు నిర్మిస్తున్నారు. మరాఠీలో ఆమె నిర్మించిన 'వెంటిలేటర్' కథ సౌత్‌కి తగ్గట్టుగా ఉంటుందని, మలయాళంలో రీమేక్ చేస్తే బాగుంటుందనీ ఫ్రెండ్స్ సలహా ఇస్తే, ప్రియాంక 'సై' అన్నారట. ''మలయాళంలో కంటెంట్ బేస్డ్ మూవీస్ వస్తుంటాయి. 'వెంటిలేటర్' రీమేక్ పనులన్నీ నిర్మాతగా నేను దగ్గరుండి చూసుకోబోతున్నా. ఇంకా దర్శకుడు, నటీ నటులను ఖరారు చేయలేదు'' అని ప్రియాంక తల్లి మధు చోప్రా పేర్కొన్నారు.


● ప్రియాంకా చోప్రా



కర్ణాటక మంత్రి ఆస్తులపై ఐటీ దాడులు

రూ. 10 కోట్ల నగదు, భారీగా ఆభరణాలు స్వాధీనం

- ఢిల్లీ, బెంగళూరులోని పలుచోట్ల సోదాలు.. ఈగల్‌టన్ రిసార్ట్‌లోని మంత్రి గదిలోనూ..
- అధికారులకు దొరికిన కీలక పత్రాలు, చించేసిన కాగితాలు
- ఇదే రిసార్ట్‌లో గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేల బస.. రాజకీయ కుట్రేనన్న కాంగ్రెస్..


బెంగళూరులో తన నివాసంలో శివకుమార్

సాక్షి, బెంగళూరు: రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో రాజకీయం వేడెక్కింది. బెంగళూరు క్యాంపులో ఉన్న 44 మంది గుజరాత్ ఎమ్మెల్యేల పర్యవేక్షణ బాధ్యత చూస్తున్న కర్ణాటక విద్యుత్ మంత్రి డీకే శివకుమార్ ఆస్తులపై బుధవారం ఐటీ శాఖ దాడులు నిర్వహించింది. శివకుమార్‌కు సంబంధించిన 64 వేర్వేరు ఆస్తులపై బుధవారం ఉదయం నుంచి జరిగిన సోదాల్లో రూ.10 కోట్లకు పైగా (ఇందులో మంత్రి ఢిల్లీ నివాసం నుంచి రూ.7.9 కోట్లు, కర్ణాటకలోని వివిధ ప్రాంతాల నుంచి రూ. 2.23 కోట్లు) నగదు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ దాడులపై కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది. ఇవి రాజకీయ కక్షసాధింపు చర్యలేనని ఆగ్రహం వ్యక్తం చేసింది. అటు, శివ కుమార్ బంధువైన ఓ ఉపాధ్యాయుడి కాలేజీ లాకర్ నుంచి కూడా భారీ మొత్తంలో ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పన్ను ఎగవేతకు సంబంధించిన కేసులోనే ఈ దాడులు జరిగినట్లు స్పష్టం చేశారు. ఢిల్లీలోని సఫ్దర్‌గంజ్ ఎన్‌క్లేవ్, కర్ణాటకలోని హసన్, మైసూరుల్లో దొరికిన నగదును లెక్కించేందుకు ఆరు లెక్కింపు యంత్రాలను వినియోగిస్తున్నారు. రూ.కోట్ల నగదు, వందల కోట్ల విలువ చేసే స్థిర, చరాస్తుల పత్రాలు, పదుల కిలోల బంగారు, వెండి ఆభరణాలు వెలుగుచూసినట్లు సమాచారం.

ఉదయం 6:30 గంటలకు మొదలై..

బుధవారం ఉదయం దాదాపు 6:30 గంటలకు ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ రోడ్‌లో ఉన్న డీకే శివకుమార్ ఇంటితో పాటు బెంగళూరులోని సదాశివనగర్, రామనగర జిల్లా కనకపురతో పాటు మైసూరు తదితర ప్రాంతాల్లో ఉన్న ఇళ్లు, కార్యాలయాలకు ఐటీ అధికారులు సీఆర్‌పీఎఫ్ బలగాల రక్షణతో చేరుకుని కార్యాచరణ ప్రారంభించారు. ఢిల్లీలోని ఇంట్లో బ్యాగుల్లో దాదాపు రూ.7.9 కోట్ల నగదును ఐటీ శాఖ అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఇందులో రద్దయిన రూ.1,000 నోట్లుతో పాటు కొత్త రూ.2,000., రూ.500 నోట్లుపెద్ద మొత్తంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ సోదాలు మరో 2 రోజుల పాటు కొనసాగే అవకాశం ఉండగా రంగంలోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా దిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.

లెక్కచూపని ఆస్తులపై దర్యాప్తు

పన్ను ఎగవేతతో పాటు రియల్ ఎస్టేట్, పలురంగాల్లో లెక్కచూపని భారీ మొత్తాన్ని పెట్టుబడులుగా పెట్టారనే అంశాలపై.. సింగపూర్‌తోపాటు పలుదేశాల్లో శివకుమార్ పెట్టిన పెట్టుబడులపై కూడా దర్యాప్తు జరుపుతున్నట్లు ఐటీ అధికారులు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించిన కొన్ని షెల్ కంపెనీలు, వాటి నిర్వహణపైనా దృష్టిపెట్టామన్నారు. ఈగల్‌టన్ రిసార్టులో మంత్రిని ఐటీ అధికారులు ప్రశ్నించారు. అనంతరం పటిష్టమైన భద్రతతో బెంగళూరులోని నివాసానికీ మంత్రిని తీసుకొచ్చి విచారించారు. అధికారులు రిసార్టుకు వస్తున్నారన్న విషయం తెలుసుకుని కొన్ని కాగితాలను మంత్రి చించేశారని.. ఈ కాగితం ముక్కలను స్వాధీనం చేసుకున్న అధికారులు వాటిని పరిశీలిస్తున్నారు. ఈగల్‌టన్ రిసార్టులో ఉంచిన గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కావాల్సిన సదుపాయాలను శివకుమార్ చూసుకుంటున్నారు. అయితే, ఈ రిసార్టులోని గుజరాత్ ఎమ్మెల్యేల గదుల్లోకి అధికారులు వెళ్లలేదని ఐటీ శాఖ స్పష్టం చేసింది. రిసార్టులోని శివకుమార్ గదిలో మాత్రమే సోదాలు నిర్వహించామంది. శివకుమార్, అతని కుటుంబసభ్యులకు సంబంధించిన 39 ప్రాంతాల్లో 120 మంది ఐటీ అధికారులు ఈ దాడులు నిర్వహించారు. ఇందుకోసం పారామిలటరీ బలగాల సాయం తీసుకున్నారు. దాడులు నిర్వహించాలని కొంతకాలం క్రితమే నిర్ణయించినట్లు ఐటీ శాఖ పేర్కొంది. అయితే.. ఇతర రాష్ట్రాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలను రిసార్టులో ఉంచుతారని, దీని వల్ల వివాదం పెద్దదవుతుందని ఊహించలేదని చెప్పింది. శివకుమార్‌తో పాటు ఆయన తమ్ముడు, ఎంపీ డీకే సురేష్, మంత్రికి సన్నిహితుడైన ఎమ్మెల్సీ రవి ఇళ్లు, కార్యాలయాల్లోనూ ఐటీ సోదాలు జరిగాయి.

మండిపడ్డ కాంగ్రెస్

ఐటీ శాఖ దాడులపై కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది. కాంగ్రెస్ సీనియర్ నేత, గుజరాత్ నుంచి రాజ్యసభకు పోటీచేస్తున్న అహ్మద్ పటేల్ ఈ దాడులను ఖండించారు. ఒక్క రాజ్యసభ సీటును గెలుచుకునేందుకు ఇన్ని కుట్రలు పన్నుతున్నారని బీజేపీపై విమర్శలు చేశారు. 'కేంద్ర విచారణ సంస్థలను సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారు. ఐటీ దాడులు బీజేపీ అసహనానికి నిదర్శనం' అని పటేల్ విమర్శించారు. కాగా, రాజకీయ అనిశ్చితి సృష్టించేందుకు బీజేపీ ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకుంటోందని కర్ణాటక సీఎం సిద్దరామయ్య ఆరోపించారు. ఈ దాడుల వెనక కేంద్రం హస్తం ఉందన్నారు. ఐటీ అధికారులను, సీఆర్పీఎఫ్ బలగాలను రాజకీయ కుట్రలో భాగం చేసే హక్కు కేంద్రానికి లేదని.. ఇలాంటి ఒత్తిళ్లకు తమ పార్టీ భయపడదన్నారు. కర్ణాటకలో బలమైన ఒక్కలిగ కులానికి చెందిన శివకుమార్‌కు బెంగళూరు రూరల్‌తోపాటుగా రామనగర జిల్లాపై రాజకీయంగా మంచి పట్టుంది. 2018లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచార కమిటీకి ఈయన చీఫ్‌గా ఉన్నారు. ఐటీ దాడులు జరుగుతున్న విషయాన్ని తెలుసుకున్న కార్యకర్తలు రాష్ట్రంలో పలుచోట్ల నిరసనలకు దిగారు.


ఢిల్లీలో స్వాధీనం చేసుకున్న నగదు..

రిసార్టులో ఆ ఎమ్మెల్యేలకు క్లాసులు

రిసార్టులోని ఎమ్మెల్యేలకు 60 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలు, బీజేపీ చేస్తున్న అసత్యాలపై క్లాసులు తీసుకుంటున్నారు. ఈ ఎమ్మెల్యేలను పలు ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాంతాలకు తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు జరిగాయి. అయితే.. గుజరాత్‌లోని పలు ప్రాంతాల్లో వరదల కారణంగా భారీ నష్టం వాటిల్లుతుండటం, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తుండటంపై కొందరు ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో రిసార్టులోనే వీరికి ఈ క్లాసులను నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిసింది.


ఢిల్లీలో మంత్రి నివాసం వద్ద ఐటీ అధికారులు

పార్లమెంట్‌లో ఐటీ దాడుల రగడ

- కర్ణాటక మంత్రిపై ఐటీ దాడులతో కాంగ్రెస్ ఆందోళన
- ఐటీ దాడులకు, గుజరాత్ ఎన్నికలకు సంబంధం లేదు: జైట్లీ



న్యూఢిల్లీ: కర్ణాటక మంత్రి శివకుమార్‌పై ఆదాయపన్ను శాఖ చేసిన దాడులు పార్లమెంట్‌ను కుదిపేశాయి. కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఉభయ సభల్లోనూ కార్యకలాపాలను అడ్డుకున్నారు. గుజరాత్‌లో రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో తమ ఎమ్మెల్యేలను హైజాక్ చేసేందుకు ఈ దాడులు చేశారని ఆరోపించారు. అయితే రాజ్యసభ ఎన్నికలకు, ఐటీ దాడులకు సంబంధం లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ ప్రకటించినా.. ప్రతిపక్ష సభ్యులు శాంతించలేదు. కాంగ్రెస్ సభ్యుల నిరసనతో రాజ్యసభ నాలుగుసార్లు వాయిదా పడింది. రాజ్యసభ ప్రారంభమైన వెంటనే కాంగ్రెస్ నాయకుడు ఆనంద్ శర్మ ఈ అంశాన్ని లేవనెత్తారు. గుజరాత్‌లో రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో తమ పార్టీ ఎమ్మెల్యేలను హైజాక్ చేసేందుకే ఐటీ దాడులకు దిగారని ఆరోపించారు. దాడులు చేసిన ప్రదేశం, సమయం సరైనది కాదని, ఇవే దాడులను నెల ముందో నెల తర్వాతో ఎందుకు చేయలేదని రాజ్యసభలో ప్రతిపక్ష నేత గులామ్‌నబీ ఆజాద్ ప్రశ్నించారు. అటు లోక్‌సభలోనూ నిరసనకు దిగిన కాంగ్రెస్ సభ్యులు ప్రభుత్వ వైఖరికి నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశారు. ఇక లోక్‌సభలో ఈ అంశాన్ని లేవనెత్తిన మల్లిఖార్జున ఖర్గే.. రాజకీయ వేధింపులతోనే ఈ దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఉభయ సభల్లోనూ ఈ అంశంపై మాట్లాడిన జైట్లీ.. గుజరాత్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బస చేసిన కర్ణాటకలోని రిసార్ట్‌లో ఎటువంటి తనిఖీలు చేయలేదని వెల్లడించారు. రిసార్ట్‌లో ఉన్న మంత్రిని మాత్రం ప్రశ్నించేందుకు తీసుకెళ్లినట్టు చెప్పారు. మొత్తం 39 ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించినట్టు చెప్పిన ఆయన.. రిసార్ట్‌లో మాత్రం సోదాలు చేయలేదని అన్నారు. అయితే తమ పార్టీ నేతలను లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలను వినియోగిస్తోందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. కాంగ్రెస్ విమర్శలను కర్ణాటక బీజేపీ నేత, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అనంత్ కుమార్ తిరస్కరించారు. ఎమ్మెల్యేలకు బస కల్పించిన రిసార్టుపై రూ. 942 కోట్ల జరిమానా విధించాలని సిద్దరామయ్య సర్కారు నిర్ణయించిందని.. ఇదే సమయంలో గుజరాత్ ఎమ్మెల్యేలను అక్కడకు తీసుకొచ్చారని తెలిపారు.

సైబర్ దాడులపై అప్రమత్తంగా ఉన్నాం: భారత్‌పై సైబర్ దాడుల ప్రభావం తక్కువగానే ఉందని, అయినా ప్రభుత్వం వాటికి సంబంధించి అప్రమత్తంగా ఉందని కేంద్ర ఐటీ శాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ చెప్పారు. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ వద్ద సమాచారం ప్రకారం.. 2014–17 మధ్య దేశంలో ర్యాన్‌సమ్‌వేర్‌కు సంబంధించి 65 ఘటనలు నమోదయ్యాయని తెలిపారు.

అన్ని రంగాల్లోనూ అవినీతి జాఢ్యం: సుప్రీం

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా అన్ని కీలక రంగాల్లోనూ అవినీతి వేళ్లూనుకుందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. దేశాభివృద్ధికి, పెట్టుబడుల రాకకు ఇది తీవ్ర అవరోధంగా మారిందని జస్టిస్ కురియన్ జోసెఫ్, జస్టిస్ ఆర్.భానుమతిల ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. విధులను సక్రమంగా నిర్వహిస్తూ, ప్రజా హక్కుల పరిరక్షణ కోసమే తాము పనిచేస్తున్నామన్న స్పృహ అధికారుల్లో ఉన్నప్పుడే అవినీతిని అరికట్టగలమని కోర్టు అభిప్రాయపడింది. 20 ఏళ్ల క్రితం నిబంధనలకు విరుద్ధంగా భూమిని కేటాయించిన కేసులోఉత్తరప్రదేశ్ మాజీ సీఎస్ నీరా యాదవ్, ఐఏఎస్ అధికారి రాజీవ్ కుమార్‌లకు విధించిన శిక్షను సమర్థించిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. ప్రజలు లంచగొండితనం, అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించనంతవరకు ఈ జాఢ్యం నుంచి సమాజం విముక్తి పొందలేదని అభిప్రాయపడింది. అంతే కాకుండా బంధుప్రీతితో అనర్హులకు లబ్ధి చేకూర్చడంపైనా ఆగ్రహం వ్యక్తం చేసింది.

గోప్యత పరిరక్షణ విఫల యుద్ధం

సాంకేతికతతో ప్రాధాన్యత కోల్పోతున్న ప్రైవసీ.. • విచారణ ముగిస్తూ సుప్రీంకోర్టు వ్యాఖ్యలు



న్యూఢిల్లీ: వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం అవుతుండటం పట్ల సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. నేటి సాంకేతిక యుగంలో గోప్యత అనే భావనను పరిరక్షించడం కష్టసాధ్యమవుతోందని పేర్కొంది. గోప్యత పరిరక్షణ ఒక విఫల యుద్ధమని అభివర్ణించింది. గోప్యత హక్కును ప్రాథమిక హక్కుల జాబితాలో చేర్చాలా? లేదా? అన్న అంశంపై మూడు వారాలు విచారణ జరిపిన సర్వోన్నత ధర్మాసనం బుధవారం తన తీర్పును రిజర్వులో ఉంచింది. ఈ బెంచ్‌కు నేతృత్వం వహించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ పదవీ విరమణ చేయనున్న ఆగస్టు 27న లేదా అంతకు ముందు తీర్పును ప్రకటించొచ్చు. మన జీవితం ప్రతి అంగుళంలోకి చొచ్చుకొచ్చిన సాంకేతికత కారణంగా గోప్యత అనే భావన ప్రాభవం కోల్పోతోందని, గోప్యత మౌలిక లక్షణాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని బెంచ్ అభిప్రాయపడింది. ' ప్రైవసీ అనే విఫల యుద్ధాన్ని చేస్తున్నాం. వ్యక్తిగత సమాచారాన్ని వేటి కోసం వాడుతున్నారో తెలియడం లేదు. ఇది ఆందోళన కలిగించే విషయం' అని వ్యాఖ్యానించింది. భారత్‌లో ప్రైవసీ పదాన్ని నిర్వచించాల్సిన అవసరం ఉందని, సుమారు 140 కోట్ల మంది సమాచారం ప్రజాక్షేత్రంలో ఉందని బెంచ్ పేర్కొంది. గోప్యత హక్కును ప్రాథమిక హక్కుగా గుర్తించినట్లయితే , దాని కిందికి ఏమేం వస్తాయో కూడా తామే చెప్పాల్సి ఉందని వెల్లడించింది.

'గోప్యత హక్కు' కింద వద్దు: కనీస వ్యక్తిగత విషయాలు వెల్లడించడాన్ని గోప్యత హక్కు కింద పరిగణించరాదని గుజరాత్ ప్రభుత్వం సుప్రీంకు నివేదించింది. నేటి సాంకేతిక యుగంలో పారదర్శకత కీలకమని పేర్కొంది. గోప్యతకు చెందిన పలు అంశాలు ప్రాథమిక హక్కులతో ముడిపడి ఉన్నాయని గుజరాత్ తరపు లాయర్ రాకేశ్ ద్వివేది అన్నారు. వ్యక్తిగత సమాచారం వాణిజ్య పరంగా దుర్వినియోగం కాకుండా టెలికాం నియంత్రణ సంస్థ(ట్రాయ్) చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఏదైనా పిల్ దాఖలు చేసే సమయంలో లాయర్లు కూడా తమ పేరు, చిరునామా, ఫోన్ నెంబర్, ఐడీ కార్డు తదితర వివరాలు ఇవ్వాలన్న సుప్రీంకోర్టు నిబంధనలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. అత్యున్నత న్యాయస్థానాలు సాంకేతికతతో ముందుకు సాగుతూ నిబంధనల పేరిట వ్యక్తిగత సమాచారాన్ని కోరుతున్నాయని అన్నారు. గోప్యత హక్కును ఇతర ప్రాథమిక హక్కుల్లో చేర్చితే అభ్యంతరమేమీ లేదని, దాన్ని ప్రత్యేక ప్రాథమిక హక్కుగా ప్రకటించొద్దని విజ్ఞప్తి చేశారు. హరియాణా ప్రభుత్వ లాయర్లు కూడా గోప్యత హక్కును ప్రాథమిక హక్కుగా ప్రకటించరాదని కోర్టుకు విన్నవించారు.


'హెచ్1బీ దుర్వినియోగాన్ని అడ్డుకోండి'



వాషింగ్టన్: అమెరికాలోని ఔట్‌సోర్సింగ్ కంపెనీలు హెచ్1బీ, ఎల్1 వీసాలను దుర్వినియోగం చేయకుండా అడ్డుకోవాలని ఆ దేశ చట్టసభల ప్రతినిధుల బృందం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కోరింది. ఈ మేరకు కాంగ్రెస్ సభ్యుల బృందం ట్రంప్‌కు లేఖ రాసింది. ఔట్‌సోర్సింగ్ సంస్థలు స్థానికులకు బదులుగా విదేశీ ఉద్యోగులను చౌకగా అమెరికాకు తరలిస్తున్నాయని ఆరోపించింది. అమెరికన్ల ప్రయోజనాలను రక్షించేందుకు తర్వలోనే ఓ బిల్లు తీసుకురానున్నట్లు పేర్కొంది. ఉద్యోగాల భర్తీ సమయంలో స్థానికులకే ప్రాధాన్యమివ్వడంతో పాటు అమెరికన్లను ఉద్యోగాల నుంచి తొలగించి మరొకరికి కట్టబెట్టడాన్ని ఈ బిల్లు నిషేధిస్తుందని తెలిపింది. 50 మంది కంటే ఎక్కువ ఉద్యోగులున్న అమెరికన్ ఔట్‌సోర్సింగ్ సంస్థల్లో 50% కంటే ఎక్కువ మంది హెచ్1బీ, ఎల్1 ఉద్యోగులుంటే కొత్తగా విదేశీయులను నియమించుకోవడాన్ని ఈ బిల్లు నిషేధిస్తుందని వెల్లడించింది.

రత్లే, క్రిష్ణగంగలకు అనుమతి

ప్రాజెక్టు నిర్మాణాలు చేపట్టవచ్చన్న ప్రపంచబ్యాంకు



వాషింగ్టన్: జమ్మూ కశ్మీర్‌లో భారత్ నిర్మిస్తున్న క్రిష్ణగంగ, రత్లే జల విద్యుదుత్పత్తి ప్రాజెక్టులను కొనసాగించుకోవచ్చని ప్రపంచ బ్యాంకు స్పష్టం చేసింది. అయితే 1960నాటి సింధు జలాల ఒప్పందాన్ని అనుసరించి కొన్ని పరిమితులకు లోబడి ఆనకట్టల నిర్మాణాలు ఉండాలంది. పాకిస్తాన్, భారత్ నుంచి కార్యదర్శి స్థాయి అధికారులు తన వద్ద చర్చలు జరిపిన అనంతరం ఓ ప్రకటనను ప్రపంచబ్యాంకు మంగళవారం విడుదల చేసింది. సింధు జలాల ఒప్పందం ప్రకారం భారత్ నుంచి పాక్‌కు ప్రవహిస్తున్న పశ్చిమ నదులపై ప్రాజెక్టుల నిర్మాణం కోసం భారత్... ఈ వ్యవహారంతో సబంధంలేని ఇతర వ్యక్తి/సంస్థ నుంచి అనుమతి తీసుకోవాల్సిన అవసరమే లేదు. సింధునది ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై భారత్ 330 మెగావాట్ల సామర్థ్యంగల క్రిష్ణగంగ, 850 మెగావాట్ల సామర్థ్యం కలిగిన రత్లే జల విద్యుదుత్పత్తి ప్రాజెక్టు నిర్మాణాలను ఇప్పటికే ప్రారంభించగా, వీటిపై పాకిస్తాన్ అభ్యంతరాలు తెలుపుతూ వస్తోంది. ఈ ప్రాజెక్టుల ఆకృతులు సాంకేతికంగా సింధు జలాల ఒప్పందాన్ని ఉల్లంఘిస్తున్నాయని పాక్ వాదిస్తోంది. వివాదాన్ని పరిష్కరించాలంటూ పాక్ ప్రపంచ బ్యాంకును ఆశ్రయించింది. తాజాగా పాక్, భారత్ కార్యదర్శి స్థాయి అధికారులు ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంలో ఈ వారంలో భేటీ అయ్యారు. తదుపరి దఫా చర్చలు సెప్టెంబరులో జరగనున్నాయి.

శరద్ కొత్త పార్టీ?



పట్నా: జేడీయూ మాజీ అధ్యక్షుడు శరద్ యాదవ్ మరో కొత్త పార్టీని స్థాపించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఆయనకు అత్యంత సన్నిహితుడు వెల్లడించిన అంశాల మేరకు ఆయన కొత్త పార్టీవైపే మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. 'బిహార్ రాజకీయ పరిణామాలను శరద్ యాదవ్ నిశితంగా గమనిస్తున్నారు. ఆయన స్నేహితులతో చర్చలు జరుపుతున్నారు. దీంతోపాటు కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు అవకాశాలను కూడా ఆయన పరిశీలిస్తున్నా'రని శరద్‌కు అత్యంత సన్నిహితుడైన సీనియర్ నేత విజయ్ వర్మ తెలిపారు. ఇతర లౌకిక పార్టీలను కూడా కలుపుకుని ఇదే కూటమిని కొనసాగించే అవకాశాలను ఆజాద్ (కాంగ్రెస్), ఏచూరి (సీపీఎం)లతో చర్చించినట్లు తెలుస్తోంది.

ఈసీల ఎంపికకు 'కొలీజియం' యోచన లేదు

న్యూఢిల్లీ: ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం 'కొలీజియం'ను ఏర్పాటు చేయాలనే యోచన ఏదీ లేదని కేంద్ర ప్రభుత్వం బుధవారం పేర్కొంది. ఎన్నికల సంస్కరణల్లో భాగంగా లా కమిషన్ ఈ ప్రతిపాదనకు సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్ల నియామక ముసాయిదా చట్టంలో మార్పులు చేసే అవకాశమూ ప్రస్తుతం లేదని స్పష్టం చేసింది. ఈ మేరకు లోక్‌సభలో అడిగిన ఓ ప్రశ్నకు న్యాయ శాఖ సహాయ మంత్రి చౌదరీ బదులిచ్చారు.

రైళ్లలో సినిమాలు, టీవీ షోలు: రైళ్లలో ప్రయాణించే వారు ఇకపై వారికి నచ్చిన సినిమాలు, టీవీ షోలను సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లో చూడొచ్చు. ఈ సేవలు అందించే నిమిత్తం పలు సంస్థల నుంచి ప్రతిపాదనలు కోరినట్లు రైల్వే సహాయ మంత్రి రాజెన్ గోహెన్ బుధవారం లోక్‌సభలో ఓ ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. వీలైనంత త్వరలో శతాబ్ది, రాజధాని ఎక్స్‌ప్రెస్‌తోపాటు 1,300 రైళ్లలో దీన్ని అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు.

బలగాలను కుదించలేదు


దోక్లాంపై చైనా నివేదికను కొట్టిపారేసిన భారత్
- ఇరు దేశాలు 400 మంది చొప్పున మోహరించాయని స్పష్టీకరణ

బీజింగ్: సిక్కింలోని డోక్లాంలో తమ సైనికులను 270 నుంచి 40కి తగ్గించారని చైనా పేర్కొనడాన్ని భారత్ తోసిపుచ్చింది. అక్కడి నుంచి భారత బలగాలను కుదించలేదని, ఇరు దేశాలు ఇంకా 400 మంది సైనికుల చొప్పున మోహరించాయని విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. డోక్లాం నుంచి నుంచి భారత సైనికులు బేషరతుగా వైదొలగితేనే సమస్య పరిష్కారమవుతుందని చైనా స్పష్టం చేసింది. జూన్ 16న ఇరు దేశాల మధ్య డోక్లాంలో ఉద్రిక్తతలు ప్రారంభమైనప్పటి నుంచి మ్యాపులు, ఇతర వివరాలతో చైనా బుధవారం 15 పేజీల సమగ్ర నివేదికను విడుదల చేసింది. ' చైనా చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను అడ్డుకునేందుకు జూన్ 18న సుమారు 270 మంది భారత సైనికులు మా భూభాగంలో 100 మీటర్ల లోనికి చొచ్చుకొచ్చారు. ఆ తరువాత 400 మందికి పైగా సైనికులు అక్రమంగా మూడు గుడారాలు ఏర్పాటుచేసుకుని సుమారు 180 మీటర్లలోనికి చొరబడ్డారు. జూలై చివరి నాటికి 40 మంది భారత సైనికులు, ఒక బుల్‌డోజర్ అక్రమంగా చైనా భూభాగంలో ఉన్నాయి' అని నివేదిక పేర్కొంది. చైనా రోడ్డు నిర్మాణం వల్ల తన వ్యూహాత్మక ప్రయోజనాలు దెబ్బతింటాయని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. రెండు దేశాల సరిహద్దులపై స్పష్టత ఉన్న ప్రాంతంలోనే ప్రతిష్టంభన నెలకొందని చైనా నివేదిక తెలిపింది. సరిహద్దులను నిర్ధారించిన తరువాత కూడా తమ భూభాగంలోకి భారత సైనికులు చొరబడటం తమ సార్వభౌమాధికారాన్ని ఉల్లంఘించడమే అవుతుందని ఆరోపించింది. సిక్కిం సెక్టార్‌లో చైనా–ఇండియా సరిహద్దు మౌలిక రూపాన్ని మార్చాలని భారత్ ప్రయత్నించడం చైనా భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని ఆందోళన వ్యక్తం చేసింది. ' ప్రస్తుత వివాదం చైనా–భూటాన్‌లది. ఇందులో భారత్ చేయగలిగేదేం లేదు. చైనా–భూటాన్ సరిహద్దు చర్చలకు అడ్డుపడే హక్కు భారత్‌కు లేదు. తన చట్టబద్ధమైన హక్కులు, ప్రయోజనాలను కాపాడుకునేందుకు చైనా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుంది. భారత్‌తో స్నేహ సంబంధాలు పెంచుకోవడానికి అధిక ప్రాధాన్యమిస్తుంది. ఇరు దేశాల సరిహద్దు ప్రాంతాల్లో ప్రశాంతత, శాంతి నెలకొల్పడానికి కట్టుబడి ఉంటుంది' అని నివేదిక స్పష్టం చేసింది. తాము డోక్లాంలో చేపట్టబోయే రోడ్డు నిర్మాణం గురించి అంతకు ముందే భారత్‌కు సమాచారమిచ్చినట్లు చైనా పేర్కొంది.

బేషరతుగా వెనుదిరిగితేనే...

డోక్లాం నుంచి భారత్ తన బలగాలను బేషరతుగా విరమించుకోవడానికి చర్యలు తీసుకుంటేనే ప్రస్తుత వివాదం సద్దుమణుగుతుందని చైనా స్పష్టం చేసింది. జూలై 28న భారత భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చైనా భద్రతా సలహాదారు యాంగ్ జియేచి మధ్య జరిగిన చర్చల వివరాలను చైనా విదేశాంగ శాఖ బుధవారం వెల్లడించింది.

మీరు కన్యనో కాదో చెప్పండి!



పట్నా: ఏదైనా ఉద్యోగంలో చేరేముందు అభ్యర్థి వివాహ స్థితి గురించిన సమాచారాన్ని సంస్థ అడగడం మామూలే. బిహార్‌లోని ఓ ప్రభుత్వ ఆసుపత్రి మాత్రం ఉద్యోగంలో చేరేవారు కన్యనా కాదా అనే సమాచారాన్ని అడగడం పలువురి ఆగ్రహానికి కారణమవుతోంది. పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఉద్యోగంలో చేరేవారు నింపాల్సిన దరఖాస్తులోని వివాహ స్థితి పత్రంలోని ఓ సెక్షన్‌లో 'నేను బ్రహ్మచారి/వితంతువు/కన్య' అని ఉంది. అలాగే 'నాకు ప్రస్తుతం జీవించి ఉన్న ఒకే భార్య ఉంది', 'నాకు పెళ్లైంది, ఒకరి కన్నా ఎక్కువ మంది భార్యలు ఉన్నారు', 'నేను పెళ్లి చేసుకున్న అతనికి జీవించి ఉన్న మరో భార్య లేదు', 'నేను పెళ్లి చేసుకున్న అతనికి జీవించి ఉన్న మరో భార్య కూడా ఉంది' లాంటి వింత ఆప్షన్లు కూడా ఆ పత్రంలో ఉన్నాయి. అభ్యర్థి వీటిలో తనకు ఏది సరిపోలుతుందో దానిని టిక్ చేయాలి. వీటిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ, ఉద్యోగులపై అత్యాచారాలు జరిగినప్పుడు కన్యనా, కాదా అనే సమాచారం ఉపయోగపడొచ్చని చెప్పడం మరింత వివాదానికి దారి తీసింది. అయితే ఆ సమాచారం కోరడంలో అసాధారణం ఏమీ లేదనీ, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నమూనానే తాము వాడుతున్నామని ఆయన వ్యాఖ్యానించారు.



స్విట్జర్లాండ్‌లోని 'వాల్డాస్ ఆమ్' హోటల్‌లో చైనా కస్టమర్‌కు సర్వ్ చేసిన 1878నాటి ఒక గ్లాస్ స్కాచ్ విస్కీ ఇది. గ్లాస్ విస్కీకి రూ.6.60లక్షలు వసూలుచేశారు.

యుద్ధం వస్తే... చైనాకే నష్టం!

భారత్–చైనా సరిహద్దులో వివాదం నేపథ్యంలో రెండు దేశాల మధ్య యుద్ధమే వస్తే చైనాకే ఎక్కువ నష్టమనే అభిప్రాయం వ్యక్తమౌతోంది. ప్రపంచ జనాభాలో 35 శాతం(260 కోట్లు) నివసించే ఈ రెండు భారీ దేశాలూ ఓ చిన్నపాటి సరిహద్దు గొడవతో అసలు పోరుకు దిగుతాయా? అన్నదే ప్రస్తుత ప్రశ్న. ఈశాన్య సరిహద్దులో భారత, చైనా సేనలు కేవలం 150 మీటర్ల ఎడంలో నిలబడి ఉన్నాయి. ఒకవేళ యుద్ధమే మొదలైతే పోరు ఒక్క సిక్కిం సెక్టర్‌కే పరిమితం కాదనీ, అరుణాచల్ నుంచి జమ్మూకశ్మీర్ వరకూ విస్తరిస్తుందని నిపుణుల అంచనా. 1962లో మాదిరిగా సరిహద్దు మొత్తం సమరాంగణమైతే చైనాకే అనుకూల పరిస్థితులు ఎక్కువ. చైనాకు 80 శాతానికి పైగా ముడి చమురు సరఫరా జరిగే మలాకా జలసంధి (మలేసియా, ఇండొనేషియా మధ్య) అండమాన్–నికోబార్ దీవులకు సమీపంలో ఉంటుంది. ఆ ప్రాంతం గుండా జరిగే ముడిచమురు రవాణాపై యుద్ధ ప్రభావం పడుతుంది. దీవుల్లో భారత్‌కు భారీ నౌకాదళ కేంద్రం ఉంది. నౌకాదళం రంగంలోకి దిగితే, చైనా ఓడలు అండమాన్ పక్క నుంచి పోవడం కష్టమే. 1999లో కార్గిల్ యుద్ధసమయంలోనూ ఈ కారణం వల్లనే పాకిస్తాన్‌కు చైనా సాయం చేయలేదు.

భారత్‌కు లక్ష్యాలు కాగల చైనా స్థావరాలు

చైనా–పాకిస్తాన్ ఆర్థిక కారిడార్ ప్రాజెక్టులో భాగంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో చైనా 4,500 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టి మౌలిక సౌకర్యాల ప్రాజెక్టులు చేపట్టింది. ఉత్తర భారత సరిహద్దు యావత్తూ సమరాంగణమైతే భారత సేనలకు ఇవి లక్ష్యంగా మారతాయి. అప్పుడు చైనా భారీగా నష్టపోతుంది. ఇటీవల శ్రీలంకలోని హంబంతోతట్ రేవు, పాక్‌లోని గ్వాదర్ పోర్టులో కొన్ని సౌకర్యాలు పొందడానికి చైనా ఒప్పందాలు చేసుకుంది. ఆఫ్రికా దేశం జిబూటీలో చైనా సైనిక స్థావరం శరవేగంతో పూర్తవుతోంది. యుద్ధం ఆరంభమైతే ఈ ప్రాంతాలన్నీ భారత నౌకాదళ దాడుల పరిధిలోకి వస్తాయి.

– సాక్షి నాలెడ్జ్ సెంటర్

చైనా నిపుణులు ఏమంటున్నారంటే..

ఇండియాతో తగవు ముదిరితే చైనా రోడ్– బెల్ట్ ప్రాజెక్టు, ముడి చమురు సరఫరా మార్గం ఇబ్బందుల్లో పడతాయని మకావ్‌కు చెందిన చైనా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రెండు దిగ్గజాల మధ్య పోరు జరిగితే రోడ్–బెల్ట్ ప్రాజెక్టుకు ఎనలేని నష్టంవాటిల్లుతుందని చైనా సైనికరంగ నిపుణుడొకరు హెచ్చరించారు. డోక్లాం పేరుతో చైనా యుద్ధవాతావరణం సృష్టించి, ఇండియాను నొప్పిస్తే దాన్ని శత్రుశిబిరంలోకి నెట్టినట్టవుతుందని ఆయన అన్నారు. ఏకకాలంలో బుజ్జగించి, బెదిరించే వ్యూహాలతో చైనా ఇతర ఆగ్నేయాసియా దేశాలను లొంగదీసినట్టు ఇండియాను తన దారిలోకి తెచ్చుకోవడం కుదిరే పని కాదనేది ఆయన నిశ్చితాభిప్రాయం. రోడ్–బెల్ట్ ప్రాజెక్టులో భాగస్వామి కావడానికి మొదట్నించీ వెనుకాడుతున్న ఇండియా ప్రస్తుత ఉద్రిక్తత వల్ల అసలు అందులో చేరకపోయే ప్రమాదముందని మరొక నిపుణుడు చైనా సర్కారును హెచ్చరిస్తున్నారు.

